RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 360 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, ఏప్రిల్, 7, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## తమిళనాడుకు మూడు రెట్లు ఎక్కువ

# నిధులు ఇస్తున్నాం

కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు...
సీఎం స్టాలిన్ పై మోదీ విమర్శలు
తమిళనాడుకు నిధులపై స్టాలిన్‌కు మోదీ కౌంటర్
నిధుల కేటాయింపుపై స్పష్టీకరణ
గతంతో పోలిస్తే తమిళనాడుకు మూడు రెట్లు
ఎక్కువ నిధులు ఇస్తున్నామని వెల్లడి
పాంబన్ వంతెనను ప్రారంభించిన మోదీ..



## పాంబన్ వంతెనను ప్రారంభించిన మోదీ..

**రామనాథపురంన్యూఢిల్లీ,ఏప్రిల్,6:** దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సముద్ర వంతెన'పాంబన్ బ్రిడ్జి'ని ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ప్రారంభించారు. భారత భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ నిర్మించిన ఈ వంతెనను మోదీ జాతికి అంకితం చేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, రూ. 535 కోట్లు వెచ్చించి తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో ఈ వంతెనను నిర్మించారు. 2020లో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీఎన్‌ఎల్) పనులు చేపట్టి, నాలుగేళ్లలో పూర్తిచేసింది. సముద్రంలో 2.08 కి.మీ. పొడవున్న ఈవంతెనపై రైళ్ల రాకపోకలు సాగించేలా, కింది నుంచి ఓడలు వెళ్లేందుకు వీలుగా వర్టికల్ లిఫ్ట్ ఉంటుంది. 2019 మార్చి 1నఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోదీ... ఆదివారం ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. మోదీ పచ్చజెండా ఊపగానే ఈ బ్రిడ్జి పైనుంచి రామేశ్వరం-తాంబరం స్పెషల్ ట్రైన్ పరుగులు తీసింది. తమిళనాడులోని రామేశ్వరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోందని, గత ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని మోదీ స్పష్టం చేశారు. "కొందరు కారణం లేకుండానే ఎప్పుడూ ఏడుస్తూ ఉంటారు" అంటూ స్టాలిన్ సహా ఇతర పార్టీల నేతలపై మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.
కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని, తమిళనాడును విస్మరిస్తోందని స్టాలిన్ చేసినఆరోపణలను ఆయన పరోక్షంగా తిప్పికొట్టారు. గత దశాబ్దంలో తమిళనాడు అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించిందని, రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచామని మోదీ వివరించారు. తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. కేంద్రం తమకు నిధులు ఇవ్వడం లేదని స్టాలిన్ చేస్తున్న ఆరోపణలను మోదీ ఖండించారు. అభివృద్ధి చెందిన భారతదేశంలో తమిళనాడు పాత్ర చాలా గొప్పదనిఅన్నారు. తమిళనా డు ఎంత బలంగా ఉంటే భారతదేశం అంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.
గత ప్రభుత్వ ంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయిం చినట్లు తెలిపారు. దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం తమిళనాడు అభివృద్ధికి గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువ నిధులు కేటాయించిందని మోదీ పేర్కొన్నారు. 2014కు ముందు రైల్వే ప్రాజెక్టుకు ఏటా రూ.900కోట్లుమాత్రమే వచ్చేవని, ఈఏడాది తమిళనా డురైల్వే బడ్జెట్ రూ.6,000కోట్లకు పైగా ఉందని అన్నా రు. భారత ప్రభుత్వం ఇక్కడ 77రైల్వే స్టేషన్లను ఆధునీక రిస్తోందని, ఇందులో రామేశ్వరంలోని రైల్వే స్టేషన్ కూడా ఉందని ఆయన తెలిపారు.



## భద్రాచలంలో కమనీయంగా

# సీతారాముల కల్యాణం...

పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి
సతీసమేతంగా భద్రాద్రికి తరలివచ్చిన సీఎం రేవంత్ రెడ్డి
రామ నామ స్మరణతో మార్మోగిన భద్రాద్రి
వైభవంగా సీతారాముల కల్యాణం
తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు

*భద్రాచలం,ఏప్రిల్,6, తెలంగాణ పత్రిక : శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. వేలాది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరై సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది. కాగా, భద్రాచలంలోని మిథిలా మైదానంలో సీతారాముల కల్యాణ వేడుకకు వేదికగా నిలిచింది. అభిజిత్ లగ్నంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ మెడలో మాంగల్యధారణ చేశారు. ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.*




ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.
ఉదయం 9 గంటలకు కల్యాణ క్రతువు ప్రారంభం కాగా, 10 గంటల సమయంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా మిథిలా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. కల్యాణానికి మూడు నెలల ముందే గోటితో ఒలిచిన తలంబ్రాలను దేవాలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. సీతమ్మకు ధరింపజేసే మంగళసూత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మూడు పోగులు కలిగిన ఈ మంగళ సూత్రంలో ఒకటి సీతమ్మ పుట్టింటి వారిది కాగా, మరొకటి అత్తగారింటి వారిది. మూడవ పోగును భక్త రామదాసు తయారు చేయించారు.

## ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్...

# ఆ ముగ్గురికి దిమ్మదిరిగింది..!

వివిధ దేశాలపై భారీగా ప్రతీకార సుంకాలు విధించిన ట్రంప్
కుప్పకూలిన ప్రపంచ మార్కెట్లు - జుకర్ బర్గ్, బెజోస్, మస్క్ లకు తీవ్ర నష్టాలు

భద్రాచలం,ఏప్రిల్,6, తెలంగాణ పత్రిక: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త పన్నుల విధానాన్ని ప్రకటించడంతో ప్రపంచ మార్కెట్లు కుప్పకూలాయి. అపర కుబేరులు మార్క్ జుకర్‌బర్గ్, జెఫ్ బెజోస్, ఎలాన్ మస్క్ ఒక్కరోజులోనే భారీగా నష్టపోయారు. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ సంపద ఒక్కరోజులో 17.9 బిలియన్ డాలర్లు (రూ.1.5 లక్షల కోట్లు) తగ్గింది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 16 బిలియన్ డాలర్లు (రూ.1.3 లక్షల కోట్లు), టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ 8.7 బిలియన్ డాలర్ల (రూ.74 వేల కోట్లు) నష్టాన్ని చవిచూశారు. ట్రంప్ ప్రభుత్వం వివిధ దేశాలపై ప్రతీకార సుంకాలు విధించడంతో స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు గురయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందారు.
ఈ ప్రకటన వెలువడిన వెంటనే మొదట అమెరికా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. కోవిడ్-19 మహమ్మారి తర్వాత ఇదే అతిపెద్ద ఆర్థిక




పతనం అని నిపుణులు చెబుతున్నారు. పన్నుల ప్రభావం వల్ల వ్యాపార వ్యయాలు పెరగడం, ప్రపంచ వాణిజ్యం మందగించడం, సాంకేతిక రంగం పనితీరు దిగజారడం వంటి కారణాల వల్ల ఇన్వెస్టర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు.

## సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో

# భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
సారపాకలో ఓ సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటికి విచ్చేసిన ముఖ్యమంత్రి
ఆ గ్రామస్తుడి ఇంట సహపంక్తి భోజనం
పేదవాడి కళ్లల్లో ఆనందం చూశానంటూ ట్వీట్



**భద్రాచలం,ఏప్రిల్,6, తెలంగాణ పత్రిక:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో ఉన్న సారపాకలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఆయన సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందిన ఒక వ్యక్తి ఇంటికి విచ్చేశారు. సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. వారి జీవన పరిస్థితులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ అనుభవంపై సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు.

## నీటి వాటాలపై ఏపీతో గట్టిగా

# తేల్చుకునేందుకు సిద్ధమైన తెలంగాణ

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ భేటీ




హైదరాబాద్,ఏప్రిల్,6,తెలంగాణ పత్రిక : కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో నెలకొన్న వివాదంపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఏపీ తన వాటాకు మించి నీటిని వాడుకుంటుందనే ఆరోపణల నేపథ్యంలో, కృష్ణా ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదనలు వినిపించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా చర్చలు జరిపారు. హైదరాబాద్ లోని జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.



## రాజన్న ఆలయంలో సీతారాముల వారి కళ్యాణం

- అర్ధనారీశ్వరుడిని మనువాడిన జోగినిలు
- పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు, హిజ్రాలు, జోగినులు



12లో..

## ధర్మాపురంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ధర్మసాగర్ ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక):హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు బిజెపి జెండాకు వందన కార్యక్రమం బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ ఎంపిటిసి ఓరుగంటి యాదగిరి 101వ బూత్ అధ్యక్షుడు గర్దాసు వినయ్ 102వ బూత్ అధ్యక్షుడు చిర్ర సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి యాదగిరి భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించి జెండాకు వందన కార్యక్రమం నిర్వహించారు. ధర్మపురం గ్రామ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు మోడీ అభిమానులకు భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు కార్యకర్తలకు మోడీ అభిమానులకు మిఠాయిలు పంచి భారత్ మాతాకీ జై జైశ్రీరామ్ జై మోడీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మోడీ వీరాభిమాని గర్దాసు సంపత్ బిజెపి సీనియర్ నాయకులు ఘంటా నరేందర్ రెడ్డి రొండ్ల కొండల్ రెడ్డి బత్తిని శ్రీనివాస్ రొండ్ల అమరేందర్ రెడ్డి బొమ్మినేని సమ్మిరెడ్డి రొండ్ల వేమన రెడ్డి మేకల ఎల్లయ్య బత్తిని బిక్షపతి



బిజెపి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గొట్టం రమేష్ ప్రధాన కార్యదర్శి గర్దాస్ కృష్ణ కోశాధికారి నేరెళ్ల రఘు సహాయ కార్యదర్శి ఉప్పోజు రాజేష్ బిజెపి కార్యకర్తలు నేరెళ్ల అశోక్ బత్తిని దిలీప్ కార్తీక్ అజయ్ మణికంఠ బత్తిని రాజు గరుదాసు రాజు యాకన్న నవీన్ కాయిత రాజు కృష్ణ మోడీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ పరిరక్షకులు, ఏకపత్నీవ్రతుడు, అద్వితీయ పరిపాలకుడు, ఆదర్శమూర్తి శ్రీరామచంద్రుడు

**-గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు బత్తిని రమేష్ గౌడ్ -మొగుళ్ళపల్లిలోని సాంబశివ దేవాలయంలో కనుల విందుగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం -కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి పూజలు చేసిన బత్తిని రమేష్ గౌడ్ దంపతులు - స్వామివారి కల్యాణోత్సవానికి పోటెత్తిన భక్తజనం**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,6(తెలంగాణ పత్రిక,): ధర్మ పరిరక్షకుడు, ఏకపత్నీవ్రతుడు, అద్వితీయ పరిపాలకుడు, ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రమూర్తి అని మొగుళ్ళపల్లి గౌడ సంఘం సొసైటీ అధ్యక్షుడు బత్తిని రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని సాంబశివ దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకించి, పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. శ్రీరామచంద్రమూర్తి తనకు ఎన్ని కష్టాలు వచ్చిన తన ధర్మాన్ని మాత్రం తప్పలేదని, ఆయన పాలన ఆదర్శంగా నిలిచిందన్నారు. హిందూ ధర్మంలో శ్రీరాముడి స్థానం మన హిందూ లోకానికి మొత్తం తెలుసని, ఆయన ఏకపత్నివ్రతుడిగా పేరుందని, ఆదర్శమూర్తిగా వెలుగొందారన్నారు. రాజకుమారుడు అయినప్పటికీ 14 సంవత్సరాల పాటు అరణ్యవాసం చేస్తూ..తపస్సు చేశారని, తనకంటే తక్కువ స్థానంలో ఉన్న సామాన్య ప్రజలను సైతం తనతో సమానంగా చూసేవారని, ఆయన వ్యవహరించిన తీరు మానవ ధర్మానికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఆయన జీవన విధానం మన హిందూ ధర్మానికి ఎన్నో బోధనలు చేసిందని, ఆయన పనితీరు జన్మజన్మలకు ఆదర్శనీయమని



అభిప్రాయపడ్డారు. ప్రతి యేటా శ్రీ సాంబశివ దేవాలయంలో అంగరంగ వైభవంగా, కనుల విందుగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించడం సంతోషకరమని, మన హిందూ ధర్మానికి తలమానికమని కొనియాడారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిసిపోయి, జైశ్రీరామ్ నినాదాలతో మారుమోగింది. ఈ కల్యాణోత్సవంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## మారం రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



పాలకుర్తి,ఏప్రిల్ 06(తెలంగాణ పత్రిక):భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాలను ఎగరవేసి ఘనంగా నిర్వహించటం జరిగింది మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ పార్టీ జెండాను ఎగరవేయగా ,వావిలాల గ్రామంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ పార్టీ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు జరుపుకు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తొలినాళ్లలో పార్లమెంటులో కేవలం రెండు సీట్లు ఉన్నటువంటి సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ఇందిరాగాంధీ భాజపాను హేళన చేస్తూ ఈ రెండు సీట్లతో మీరు ఏం సాధిస్తారు అని మాట్లాడిన సందర్భంలో అప్పటి భాజపా నేత అటల్ బిహారీ వాజపేయి మాట్లాడుతూ... ఆదివారం రోజు మేము కేవలం రెండు సీట్లు ఉన్నాం కావచ్చు కానీ ఏదో ఒక రోజు మా శిష్యులు వస్తారు మేము మీ స్థానం లకు, మీరు మా స్థానంలకు వచ్చేందుకు పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేస్తారని చెప్పడం జరిగిందని వారి మాటకు తగ్గట్టుగానే రోజురోజుకు కాంగ్రెస్ పరిస్థితి దిగజారుతూ, భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించడం గా కాకుండానే అత్యధిక స్థానాలతో పార్లమెంటులో అతిపెద్ద పార్టీగా ఉంటూ అధికారాన్ని చేపట్టిందని రాబోయే కాలంలో కూడా భారతీయ జనతా పార్టీ మాత్రమే అధికారంలో కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ కుటుంబ పార్టీ కాదని, ప్రజాస్వామ్య యుతంగా పార్టీ రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముందుకు పోయే పార్టీ అని రోజురోజుకు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెరుగుతున్నారు తప్ప తగ్గలేదని అన్ని వర్గాల ప్రజలు భాజపాను ఆదరించాలని రానున్న రోజుల్లో దేశంలోనే కాకుండా రాష్ట్రంలో కూడా అధికారంలోకి భారతీయ జనతా పార్టీ వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కదురు నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు దుంపల సంపత్, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ ,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిళ్ల వెంకన్న, కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు మహేందర్, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్ ,యువ మోర్చా జిల్లా కార్యదర్శి రాజా ప్రతాప్,తండా వినయ్,పూజారి రమాకాంత్,పిట్టల సైదులు, శ్రీనివాస్, మండల నాయకులు వావిలాల గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్తినేని శ్రీనివాస్, బూతు అధ్యక్షులు పెంతల మహేందర్ పెండ్లి మహేందర్ సూడిద యాకన్న, పిట్టల సైదులు, గ్రామ నాయకులు పెళ్లి బిక్షం, ఎస్సీ మోర్చా నాయకులు ఇలవెల్లి యాకయ్య, రవి ,కర్రే యాకయ్య మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో ని 164 వ బూత్ అధ్యక్షులు బిలువేరు అన్వేష్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణంలోని 164వ బూత్ లో బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బీజేపి జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి . అనంతరం వారు మాట్లాడుతూ.. చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి – సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతియొక్క కార్యకర్తకి, నాయకులకు మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో..... పార్లమెంట్ కో కన్వీనర్%e% (ఆవిర్భావ దినోత్సవ నియోజకవర్గ కన్వీనర్ ) కట్ల రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహారాములు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట ఆవిర్భావ దినోత్సవ కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్, కో– కన్వీనర్లు సామల ప్రవీణ్ కుమార్,ధొంతం నిశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల రామ్ చందర్, గంగిడి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, శీలం సత్యనారాయణ, మహిళా మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి, కందగట్ల నాగరాజు పొనుగోటి రవీంద్ర చారి, వల్లాల నరేందర్, ఠాకూర్ శివాజ్లల్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, తప్పెట్ల సతీష్, చేను నరేష్, సాయి, చిలుక కుమార్, ఎస్సీ మోర్చా నాయకులు రాజేందర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9వ షెడ్యూల్లో చేరిస్తేనే..

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధ్యం

**-వేముల మహేందర్ గౌడ్**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,6 (తెలంగాణ పత్రిక): తమిళనాడు తరహాలో తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేరిస్తేనే సాధ్యం అవుతుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు జీవోల ద్వారా నిలువవన్నారు. బీహార్ రాష్ట్రంలో చట్టం చేసి 50 నుంచి 65 శాతానికి రిజర్వేషన్లు పెంచితే ఆ రాష్ట్ర హైకోర్టు కొట్టి వేసిందన్నారు. 1962 నుంచి ఇప్పటివరకు రిజర్వేషన్ల పెంపుపై ఎన్ని జీవోలు, చట్టాలు వచ్చిన అమలు కాలేదన్నారు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో పొందుపరిస్తేనే రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత వస్తుందన్నారు. ఆర్టికల్ 31సీ ప్రకారం ప్రాథమిక హక్కుల్లో రిజర్వేషన్లు వస్తాయన్నారు. రోడెనికి వెళ్లే సామర్థ్యం..అంతరిక్షంలో ప్రయోగాలు చేసే సామర్థ్యం ఉన్న దేశ పాలకులకు ఒక పేదవాడికి తిండి ఎలా పెట్టాలి? వాడిని ఎలా పైకి తీసుకురావాలనే విజ్ఞత లేదన్నారు. దేశంలో మేధావులంతా అగ్రకులాలు, ఆధిపత్య కులాల వారు ఉండటంతో బీసీ వర్గాలను పీడుస్తున్నారన్నారు. బీసీ సమాజంలో రిజర్వేషన్ల అమలుపై గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. కొందరు జీవో ఇస్తే సరిపోతుందని, మరికొందరు 9వ షెడ్యూల్లో పెట్టాలని వాదిస్తున్నారన్నారు. గతంలో జీవోలను ఆయా రాష్ట్రాలలో రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నాయని సుప్రీంకోర్టు కొట్టివేసింది దన్నారు. తమిళనాడులో 50 శాతం బీసీలకు, ఎస్సీలకు 18 శాతం,1శాతం ఎస్టీలకు రిజర్వేషన్లు ఇస్తున్నారన్నారు. ఆ ఒక్క రాష్ట్రం ఎలా 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పటి వరకు 9వ షెడ్యూల్ లో పెట్టిన యాక్టులను సుప్రీంకోర్టు కొట్టి వేయలేదన్నారు. దేశంలో అత్యంత వెనుకబడిన కులాలు ఉన్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 56 శాతం బీసీలు ఉన్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలన్నారు.

# మరో భద్రాద్రికి పోటెత్తిన భక్తజనం

**-కమనీయం వల్మీడి రాములోరి కళ్యాణం -పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి -హాజరైన నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీరెడ్డి -మహా అన్నదానం చేసిన హనుమాండ్ల చారిటబుల్ ట్రస్టు**





పాలకుర్తి ఏప్రిల్ 06(తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో వాల్మీకి నడియాడిన నేల వల్మీడి(వాల్మీకి పురం) గుట్టపై కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది. స్వామి వారి కళ్యాణానికి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో కలిసి హాజరు పట్టు వస్త్రాలు సమర్పించారు. మరో భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన వల్మీడికి భక్తులు పోటెత్తారు. దేవాలయ క్యూలైన్లలో వేలది మంది భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు 10 వేల మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.... కళ్యాణానికి వచ్చిన భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. మరో భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన వల్మీడిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇదే విషయమై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా పాడి పంటలు బాగా పండి, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరింత అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోతన నడయాడిన గడ్డపై

# సీతా రాముల కల్యాణ మహోత్సవం

పాలకుర్తి,ఏప్రిల్ 06(తెలంగాణ పత్రిక):మహాకవి పోతన నడయాడిన గ్రామం బమ్మెరలో పోతన మహత్యులు రచించిన శ్రీమద్ మహాభాగవతం శ్రీరామునికి అంకితమిచ్చారు. అందుకు శ్రీరాముడు ప్రత్యక్షమై బమ్మెరలో శ్రీ కోదండ రామాలయంలో వెలసిల్లి కోరిన కోరికలు తీరుస్తూ నిత్య పూజలను అందుకుంటున్నారు. ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకొని బట్టర్ రామాచారి ఆధ్వర్యంలో పాలాది ఆదిత్య, తాడూరు రమేష్ సారథ్యంలో శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడమైనది. శ్రీ సీతారాముల కళ్యాణానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు తీసుకొని శ్రీరాముని కృపకు పాత్రులైనారు ఈ కార్యక్రమంలో పెండెల వెంకటాచారి, బత్తిని సురేష్, రాపాక లక్ష్మీ నరసయ్య, శివరాత్రి కొమురయ్య, మాదరాజు యాదయ్య, జలగం నాగభూషణం, రాపాక రవి, సుదిగల సోమయ్య, బత్తిని అశోక్ తదితరులు పాల్గొని శ్రీరామచంద్రుని రథోత్సవాన్ని వాడవాడల ఊరేగిస్తూ సందడి చేశారు.



## సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- రూపిరెడ్డిపల్లి, రావులపల్లిలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే జీఎస్సార్..**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,6: (తెలంగాణ పత్రిక): సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం, రావులపల్లి గ్రామంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. కాగా, స్వామి వారి కల్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్ఛరణల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయం మండలంలో ఏర్పాటు చేసిన సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలు కోర్చిన సీతారాముల ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. రూపిరెడ్డిపల్లి, రావులపల్లి గ్రామాల ఆలయాల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా చెప్పారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లూరు లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



కల్లూరు, ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక)కల్లూరు మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బిజెపి కార్యకర్తలు, అభిమానులు, సామాన్య ప్రజ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర నాయకులు ఇవి రమేష్, కుసంపూడి రవీంద్ర మాట్లాడుతూ పార్టీ చేసిన కార్యక్రమాలు పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ ఈ స్థాయిలో దేశంలోని అతిపెద్ద పార్టీగా ఎదిగిన ఎన్నో మంచి కార్యక్రమాలు ఎంతో అభివృద్ధిని సాధిస్తూ ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు మండల ప్రధాన కార్యదర్శులు గుండపునేని అనిల్ , మండవ వెంకట్రామి రెడ్డి , కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జాలా అప్పారావు జిల్లా ఈసీ మెంబర్ పెద్ద పుల్లారావు, బీసీ మోర్చా మండల అధ్యక్షులు పొనుగంటి కృష్ణ, యువ మోర్చా అధ్యక్షులు భీమరాజు, బానోత్ రామకృష్ణ బానోతు రాజ్ కుమార్, పొట్రూ వీరభద్రం, శీలం వెంకటప్పు, మల్లాది బసవయ్య, కామిశెట్టి రంగారావు, గుమ్మ గంగరాజు, వాసిని కిషోర్, మాడిశెట్టి విజయ్, పెండ్రా నరసింహారావు, పెద్ద వీర వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అఘాయిత్యాల పరంపర...!

రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హత్యాచారాలు, దాడులు, లైంగిక వేధింపులు మిక్కిలి గగుర్పాటుకు గురి చేస్తున్నాయి. ఒక ఘాతుకం మర్చిపోకముందే మరొకటి చోటు చేసుకొని స్త్రీలను బెంబేలెత్తిస్తున్నాయి. ఒక్కో ఘటన చూస్తుంటే వింటుంటే మనం ఉన్నది నాగరిక సమాజంలోనా మధ్య యుగాల్లోనా అనేంత పాశవికంగా జరుగుతున్నాయి. వారం రోజుల్లోనే రాష్ట్రంలో ఇద్దరిపై గ్యాంగ్ రేప్, మరో ఇద్దరిపై ఘోర దాడులు ముంచుకొచ్చాయి. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. కడప జిల్లా బద్వేలులో ఇంటర్ విద్యార్థినిపై ఆమె స్నేహితుడే పెట్రోలు పోసి తగలబెట్టగా, 90 శాతం గాయాలతో ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి చివరికి ప్రాణాలు విడవడం అత్యంత బాధాకరం. తెనాలిలో నర్సు దాడికి గురై బ్రెయిన్ డెడ్ స్టేజిలో గుంటూరు జనరల్ ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతోంది. ఇటీవలే నంద్యాల జిల్లాలో ఎనిమిదేళ్ల బాలిక అత్యాచారానికి, హత్యకు గురైంది. జూన్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వారానికే బాపట్ల జిల్లా చీరాల వద్ద పంట పొలాల్లో మహిళ మృతదేహాన్ని గుర్తించగా ఆమె సామూహిక అత్యాచారం, హత్యకు గురైందని ప్రాథమికంగా పోలీస్ దర్యాప్తు చేపట్టారు. ఇవి లోకానికి తెలిసొచ్చిన అఘాయిత్యాల్లో కొన్ని మాత్రమే. బయటికి రానివి ఇంకా ఎన్ని ఉన్నాయో తెలీదు. మహిళలపై నేరాలు ఇంతగా పెచ్చుమీరడానికి ఉన్మాదులు యథేచ్ఛగా చెలరేగి పోవడానికి ప్రధాన కారణం నేరం చేయకూడదన్న భయం లేకపోవడమే. సత్వర దర్యాప్తు, నిందితులకు చట్ట ప్రకారం శిక్షలు పడితేనే నేరాలు అదుపులోకి వస్తాయి. ఉదాహరణకు జూన్‌లో బాపట్ల జిల్లాలో మహిళ హత్యాచారానికి గురైతే ఇప్పటికీ కేసు అతీగతీ లేదు. అలాంటిదే ఇంకో ఘటన జరిగాక తీరిగ్గా ఇప్పుడు ప్రత్యేక కోర్టులని, హైకోర్టుకు లేఖ రాస్తామంటున్నారు ముఖ్యమంత్రి, హోం మంత్రి. ఆడపిల్లపై చేయి వేసిన వాడికి అదే చివరి రోజవతుందని సి.ఎం, హోం మంత్రి నాలుగు మాసాల్లో ఎన్నో సార్లు హూంకరించినా ఘోరాలు ఆగింది లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలపై, చిన్న పిల్లలపై నేరాలు 74 జరిగాయన్నది ఒక లెక్క. ఆరుగురు హత్యకు గురికాగా, మరో ఐదుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అలాగని ఈ ప్రభుత్వం వచ్చాకనే మృగాళ్లు పుట్టుకొచ్చారని కాదు. గత ప్రభుత్వంలోనూ మహిళలపై కిరాతకాలు జరిగాయి. దిశ పోలీస్‌స్టేషన్లు, యాప్ అన్నా ఘోరాలు నిరాటంకంగా జరిగాయి. ప్రస్తుత ప్రభుత్వం వల్లిస్తున్న ఫాస్ట్ ట్రాక్, స్పెషల్ కోర్టులు, నేరస్తులపై ఉక్కుపాదం వంటివి కూడా ఆ కోవలోనివే. అప్పుడూ ఇప్పుడూ మహిళలే సమిధలవుతున్నారు. కేంద్రంలో మోడీ పాలన వచ్చాక దేశ వ్యాప్తంగా, ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అఘాయిత్యాలు ఒక ధోరణిగా మారిపోయాయి. నయా–ఉదారవాదం, మతోన్మాదాలే మహిళలపై హింసను ప్రేరేపిస్తున్నాయన్నది వాస్తవం. మణిపూర్‌లో కొన్ని నెలలపాటు కీచకపర్వం నడిచింది. ఇంకా నడుస్తోంది. అందుకు బాధ్యుడైన తమ సి.ఎం ను మార్చకుండా బిజెపి, మోడీ వెనకేసుకొచ్చారు. గుజరాత్‌లో ఆరేళ్ల బాలికపై స్కూలు హెడ్ మాస్టర్ లైంగికంగా హింసించి హత్య చేశాడు. మహారాష్ట్రలో ఇద్దరు విద్యార్థినులపై లైంగిక దాడి జరిగింది. 'బేటీ పఢావ్ బేటీ బచావ్' అంటే ఇదేనా? స్త్రీలకు ఎటువంటి విలువ లేదని చెప్పే సనాతన, మనువాదుల ఏలుబడిలో మహిళలకు రక్షణ ఉంటుందా? వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు, పిల్లలు అదృశ్యమయ్యారని బాధపడ్డ జనసేనాని, తాను పాలనలోకొచ్చాక ఆ విషయాన్ని మర్చిపోవడానికి, ప్రస్తుతం రాష్ట్రంలో స్త్రీలపై జరుగుతున్న దుర్మార్గాలపై మౌనం బిజెపి సనాతన ధర్మాన్ని భుజానేసుకున్నందుకేనేమో! ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు చరిస్తారన్నది ఒక శ్లోకం. పూజించటం మాటేమోగాని స్త్రీలను బతకనివ్వని చెరబట్టే విపత్కర రోజులు దాపురించాయి. మహిళలకు రక్షణ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రభుత్వాలకు ఆ బాధ్యత తెలియజెప్పేందుకు ఉద్యమాలే శరణ్యం. 'బేటీ బచావో' అనే నినాదాన్ని అపహాస్యం చేసేలా దేశంలో మహిళలు, బాలికల మీద అత్యాచారాలు, హత్యలు వేగంగా పెరిగి పోతున్నాయి. చాలా సందర్భాల్లో బాధితులు ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారినే వేధించడం, బలాత్కరించటం, హత్య చేయడం కూడా జరుగుతున్నది. భారత దేశంలో ఇప్పుడు రోజుకు 86 అత్యాచారాలు, గంటకు 49కి పైగా నేరాలు జరుగుతున్నాయి. ఇవి ప్రధానంగా బిజెపి పాలనలోని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నాయి. టి.ఎం.సి పాలనలోని బెంగాల్‌లో కూడా మహిళల పైన, పిల్లలపైన భయంకరమైన అత్యాచారాలు సంభవించాయి. కర్ణాటకలో బిజెపి కూటమికి చెందిన బలమైన ఒక రాజకీయ పార్టీ ఎంపీ (తర్వాత లోక్‌సభ ఎన్నికలలో ఓడిపోయాడు) వందలాది మంది మహిళల పైన అత్యాచారాలు చేయడమే కాక వాటిని చిత్రీకరించి వేధిస్తున్నట్లు బయటపడింది. బలైన వారిలో అనేకమంది ఆయన పార్టీకి చెందిన వారే. ఇలాంటి ఘటనలపైన అక్కడక్కడ నిరసనలు కొనసాగుతున్నాయి కానీ వాటి ప్రభావం పెద్దగా వుండటం లేదు. పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్‌పై అమానుష అత్యాచారం, హత్యకు వ్యతిరేకంగా ప్రజ్వరిల్లిన నిరసన ఉద్యమం ఒక్కటే ఇందుకు మినహాయింపుగా ఉంది. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు ప్రారంభించిన నిరసనకు పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలలో వేలాది మంది స్త్రీ,పురుషుల మద్దతు లభించింది. దారుణాన్ని అడ్డుకోవడంలోనూ విఫలమవటమే కాక తర్వాత నేరస్తులను కాపాడడానికి కూడా సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వ పాత్రను ఈ నిరసన ఉద్యమం ఎండగట్టింది. పశ్చిమ బెంగాల్‌లో ప్రజ్వరిల్లిన ఈ మహా నిరసన నుంచి మన కామ్రేడ్లు నేర్చుకోదగిన అనేక పాఠాలు ఉన్నాయి. అన్ని చోట్లా కూడా కొన్ని ఉమ్మడి అంశాలు కనిపిస్తాయి. అత్యధిక చోట్ల ఇలాంటి ఘటనలలో పోలీసులు చేయవలసింది చేయకపోగా బాధితురాలు, కుటుంబ సభ్యుల ఫిర్యాదులను పూర్తిగా పెడచెవిన పెడుతున్నారు. దాంతో దుండగులు మరింత చెలరేగిపోయి వేధింపులకు దిగడం అత్యాచారాలకు తెగబడడం కూడా జరుగుతున్నది. ఇలాంటి సందర్భాల్లో మరో ఉమ్మడి లక్షణం ఏమంటే నేరస్థులు పాలక పార్టీకి చెందిన వారైతే రక్షణ కల్పించడం, చర్య తీసుకోకుండా వదిలివేయటం జరుగుతుంది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇది సర్వసాధారణ వ్యవహారంగా ఉంది. ఉత్తరప్రదేశ్‌లో ఒక మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన బిజెపి ఎమ్మెల్యేని అరెస్ట్ చేయడానికి హైకోర్టు, సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. పదేపదే బెయిల్ ఇప్పించడమే కాక శిక్ష నుండి మినహాయింపు కల్పించి విడుదల చేయటం చూశాం. అనేకమంది అమ్మాయిలపై అత్యాచారానికి, హత్యలకు పాల్పడిన బాబా రామ్ రహీంను హర్యానా ప్రభుత్వం పదేపదే బెయిల్‌పై విడుదల చేస్తూ హిందీ రాష్ట్రాల ఎన్నికలలో బిజెపికి ప్రచారం చేసేందుకు ఉపయోగించు కుంటున్నది. చాలా సందర్భాల్లో ఇలాంటి ఘటనలను బయటకి తీసుకు రావడంలో ముఖ్య పాత్ర వహించే మీడియా కూడా తప్పు చేస్తుంటుంది.

## శ్రీరామ నవమి వేడుకల్లో హరీష్ రావు





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక): రామ నామం... రామ నామ స్మరణ తో... ఆధ్యాత్మిక ఆత్మీయ పలకరింపుతో సిద్దిపేటలో శ్రీరామ నవమి వేడుకల్లో ఆదివారం మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఒక వైపు కల్యాణ కార్యక్రమం... మరో వైపు ప్రజలతో మమేకం అవుతునే... ఆత్మీయ పలకరింపు.. ఆధ్యాత్మిక పరవశంతో శ్రీ రామున్ని దర్శించుకున్నారు. సిద్దిపేట పట్టణంలో ఉదయం 8 గంటల నుండి 30 దేవాలయాలు దర్శించి సీతారాముల కళ్యాణోత్సవాల్లో పాల్గొన్నారు. శ్రీ రామాలయం - పారుపల్లి విధి,శ్రీ రామ రాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయం పారుపల్లి విధి,శ్రీ దాసంజ నేయ స్వామి దేవాలయం - పాత గంజి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం- రేణుక నగర్,అభయ ఆంజనేయ స్వామి దేవాలయం - లింగారెడ్డి పల్లి హనుమాన్ దేవాలయం నాసర్ పురా, శ్రీ గురు దత్త హెల్పింగ్ సోసైటీ ఖాదర్ పూర 29వ వార్డు, హనుమాన్ దేవాలయం గాంధీ నగర్,హనుమాన్ దేవాలయం – సంతోష్ నగర్ కాలనీ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సుభాష్ నగర్ 10వ వార్డు, హనుమాన్ దేవాలయం రూరల్ పోలీస్ స్టేషన్., శ్రీ బాలంజనేయ స్వామి దేవస్థానం ప్రశాంత్ నగర్ 13వ వార్డు,శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం లెక్చరర్ కాలనీ 14వ వార్డు, శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం, శ్రీ ప్రసన్నంజనేయ స్వామి దేవాలయం హనుమాన్ నగర్ 6వ వార్డు శ్రీ ప్రసన్నంజనేయ స్వామి దేవాలయం గణేష్ నగర్, దక్షణ ముఖి ఆంజనేయ స్వామి దేవాలయం – శ్రీ నగర్ కాలనీ 5వ వార్డు శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం – హరిప్రియ నగర్, శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం - శివాజి నగర్,శ్రీ మహా అంజనేయ స్వామి దేవస్థానం – రాజేంద్రనగర్ 3 వ వార్డు, హనుమాన్ దేవలయ హౌసింగ్ బోర్డ్ కాలనీ, మహా శక్తి నగర్ దేవాలయాల్లో దర్శించుకున్నారు.

## డాక్టరేట్ పొందిన రాధాకృష్ణ మూర్తి, శ్రీనివాస్‌ను సన్మానించిన లక్కినేని





కల్లూరు, ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక) పట్టణ పరిధిలో ప్రముఖ వ్యాపారవేత్త లక్కినేని రమేష్ స్వగృహం నందు ఇటీవల పాండిచ్చేరిలో ఇంటర్నేషనల్ పీస్ ఆఫ్ కౌన్సిల్ యూనివర్సిటీ నుంచి వారు చేసిన సేవలకు గాను సోషల్ ఆఫ్ డాక్టర్ అవార్డును ప్రధానం చేయుట జరిగినది అందున డాక్టర్ కావేటి రాధాకృష్ణమూర్తి, డాక్టర్ ఏసన్నపల్లి శ్రీనివాస్ లను సన్మానించడం జరిగినది. సత్య నాగ స్వచ్ఛంద సేవా సొసైటీ, మారత్తమ్మ సేవా సొసైటీ. అనే సేవా సంస్థలు వారి తల్లిదండ్రులు పేరుమీద స్థాపించి తద్వారా అనేకమందికి అనేక విధాలుగా వారికి తోసినంత గా అనాధలకు, అభాగ్యులకు, నిరుపేదలకు, గుట్ట కోయిలకు చేతనైనంత సాయం చేస్తూ మరి కొంతమందికి వారి గురించి తెలియజేస్తూ వారి ద్వారా కూడా వారికి అనేక విధాలుగా అనేక సహాయం చేస్తున్న వారి సేవలు హర్షనీయమని కల్లూరు గ్రామ ప్రజలు వారిని అభినందించడం జరిగింది. అదే సందర్భంగా వాల్ అఫ్ కైండ్( దయగల గోడ) ఫౌండేషన్ నిర్వాహకులు దంతాల సుధాకర్ అమర్లపూడి చక్రవర్తి ఒడిచేన విజయ్ కుమార్ మాట్లాడుతూ మా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా కరోనాలో ఎంతోమందికి సహాయం చేసి ఉన్నాము అదేవిధంగా కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దయగల గోడ అనే టైటిల్ తో పాత వస్తువుల స్టోర్ చేసే ఒక షెల్టర్ ఏర్పాటు చేసి ఎంతోమందికి బట్టలు అందించడంలో మా వంతు సహాయం మేము చేస్తున్నాము అదేవిధంగా మా తోటి మిత్రులైన రాధాకృష్ణమూర్తి, శ్రీనివాస్ వారు చేసే సేవలు మాకు చాలా ఆనందంగా ఉన్నది ఇంకా చాలా చేయాలని కోరుకుంటూ వారిని శాలువాతో సత్కారం చేశామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘ ప్రెసిడెంట్ బయ్యారపు నరేంద్ర, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు చెవుల నరేష్,అబి లు,మాజీ ఎంపీటీసీ దామాల రాజు బొబ్బన ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిద్దాం ప్రజలను ఐక్యం చేస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలు

**- మతవిద్వేషాలు రెచ్చగొట్టే శక్తులపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి- కొత్తగూడెం శాసనసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు- నవమి ఉత్సవాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 06( తెలంగాణ పత్రిక) అన్ని పండుగలు కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటడంతోపాటు భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సూచించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్లో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని భక్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన పానకం పంపిణి, మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని, ఈర్ష్యాద్వేశాలకు దూరంగా ఉండాలని కోరారు. నవమి ఉత్సవాలు ధనిక, పేద, కుల వర్ణ తారతమ్యంలేకుండా ప్రజలనందరని ఏకం చేశాయని ఈ సంప్రదాయాన్ని కొనసాగించి శాంతియుత సమాజాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. కులాలు



మతాల పేరుతో, ప్రాంతాల పేరుతో బిజెపి, ఆర్ఆర్ఎస్, బజరంగ్ దళ్ లాంటి శక్తులు ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని, ఈ శక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు వాసిరెడ్డి మురళి, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి ఎఫ్‌సీ చిట్‌ఫండ్స్ వేధింపుల వల్లే నా భార్య మరణించింది

**- నమ్మి చిట్టి వేస్తే నట్టేట ముంచారు.-ఒక చిట్టి పాడితే, మరొక చిట్టీ కోసం దొంగ సంతకాలు పెట్టించుకున్నారు - ఇదేమిటని అడిగితే అధికార బలంతో బెదిరింపులు.-ఇలాంటి మోసపూరిత చిట్ఫండ్ కంపెనీలను మూసివేయాలి ప్రెస్మీట్లో నంబూరు వెంకటనారాయణ కన్నీటి పర్యంతం-నమ్మి ఎస్ సి ఎఫ్ సి చిట్ఫండ్ కంపెనీలో చిట్టి వేసినందుకు తనను తన కుటుంబాన్ని నట్టేట ముంచారని ల్వంచ కి చెందిన నంబూరి వెంకటనారాయణ**

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 56 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. శనివారం ఒక ప్రైవేట్ హోటల్లో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెంలోని బస్టాండ్ ఎదురుగా గల ఎస్. సి. ఎఫ్. సి చిట్ ఫండ్లో తాను ఒక కోటి రూపాయలు చీటీ , 50 లక్షల రూపాయల చీటీ, 25 లక్షల రూపాయల చీటీ వేయగా, 50 లక్షల రూపాయల చీటీని పాడుకున్నాను అన్నారు. ఆ సమయంలో తనతో అగ్రిమెంట్ పైన ఎస్ సి ఎఫ్ సి చిట్ఫండ్ యాజమాన్యం సంతకాలు చేయించుకున్నారన్నారు. తాను పెద్దగా చదువుకోకపోవడంతో వారు ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెట్టానని, తనను నమ్మించి మోసం చేసి తను పాడుకోకుండానే 25 లక్షల రూపాయలు చీటీ పాడుకున్నట్లు దొంగతనంగా, మోసపూరితంగా సంతకాలు పెట్టించుకున్నారని వాపోయాడు. అంతేకాకుండా తాజుద్దీన్ అనే ఒక ప్రభుత్వ ఉద్యోగికి 25 లక్షల రూపాయల చీటీ పాడుకున్నప్పుడు తనతో పాటు మరో ఐదుగురు షూరిటీగా ఉండగా, తాజుద్దీన్ చిట్టి కట్టకపోతే మిగతా వారి దగ్గర డబ్బులు రికవరీ చేయకుండా కేవలం నా వద్దనే 10 లక్షల 75000 రికవరీ చేశారని తెలిపారు, తాజుద్దీన్ ప్రభుత్వ ఉద్యోగి అయినప్పటికీ, తన తోపాటు షూరిటీ పెట్టిన ఐదుగురిలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు అయినప్పటికీ ప్రైవేట్ పనులు చేసుకునే నా వద్ద చీటీ డబ్బులు నుంచి మొత్తం రికవరీ చేసి నన్ను, నా కుటుంబాన్నిరోడ్డు పాలు చేశారని వాపోయాడు.మోసపోయానని గ్రహించి గత ఏడాది అక్టోబర్ నెలలో తన భార్య నంబూరి నాగమల్లేశ్వరి తో కలిసి ఎస్ సి ఎఫ్ సి చిట్ఫండ్ కి వెళ్లి తమను మోసం చేయవద్దని , తమ మధ్యతరగతి వాళ్ళమని, తమకు తెలియకుండా సంతకాలు పెట్టించుకోవడం మంచి పద్ధతి కాదని,కాళ్ళ వేళ్ళ పడి బ్రతిమిలాడిన కనికరించలేదని అన్నారు, తమకు దిక్కున చోట చెప్పుకోమని అన్నట్లు తెలిపాడు.,



ఒక సామాన్యుడైన తాను ఇటువంటి రాజకీయ,ధన బలం ఉన్న వ్యక్తిని ఎదుర్కోలేక తన భార్యని పోగొట్టుకున్నానని అన్నాడు . ఎస్ సి ఎఫ్ సి చిట్ఫండ్ వేధింపుల వల్లనే మనస్తాపంతో తన భార్య నాగమల్లేశ్వరి అక్టోబర్ నెల 27వ తేదీన ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు నంబూరి వెంకటనారాయణ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ అంశంపై ఎస్పీ రోహిత్ రాజుకు ఫిర్యాదు చేసామని తెలిపారు. ఈ చిట్ ఫండ్ యజమాని వెనక ఒక రాజకీయ పార్టీ కి చెందిన నేతలు ఉండడంతో, వారి బలాన్ని చూసుకొని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని తెలిపారు. తన భార్య నాగమల్లేశ్వరి చనిపోయిన రోజు ఎస్సీ ఎఫ్ సీ చిట్ఫండ్ యజమాని తమ ఇంటికి వచ్చి మీకు అన్యాయం చేయనని మీకు రావాల్సిన డబ్బు గురించి తర్వాత మాట్లాడుకుందాం అనిసర్ది చెప్పి వెళ్లిపోయాడని, మరలఐదు నెలల తర్వాతడబ్బులు ఇవ్వాలని తనకి నోటీసులు పంపుతున్నాడని వాపోయాడు. దయవుంచి తమకు న్యాయం జరిగేలా చూడాలని, ఇలాంటి అన్యాయం మరొకరికి జరగకుండా అధికారులు ఎస్ సీ ఎఫ్ సీ చిట్ఫండ్ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని ప్రెస్మీట్లో తెలిపారు.

## ప్రాణాపాయ స్థితిలో వున్నా స్నేహితురాలి కుమారుడికి, పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,6 (తెలంగాణ పత్రిక) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని పెద్ద వాగు బ్రిడ్జి పైన ప్రమాదనికి గురైన, మోత్కురి మౌనిక కుమారుడు మానుదిప్ వయసు 6 సం", తీవ్ర గయాలపాలు కాగా హైదరాబాద్ లోని రేయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్లో వైద్యం చేపిస్తున్నారు. తల్లి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న 2007-2008 టెన్త్ పూర్వ విద్యార్థులు తిప్పరపు , సురేందర్. తిప్పారపు.కిరణ్ చాట్ల నరేష్, రంపిసా రాజేందర్ బత్తిని రాజు,శ్రీను, రాజు, ప్రశాంత్, లలిత, రోజా, నాగారాణి, అరుణ,హారిక "37,000రూ " ఆర్థిక సహాయం అందచేసి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

## సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,6: (తెలంగాణ పత్రిక): శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరు కల్యాణ మహోత్సవంతో పాటు శ్రీ భక్తాంజనేయస్వామి వారి దేవాలయంలో జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్ఛరణల మధ్య ఘన స్వాగతం పలికారు. మొదటగా ఆలయంలో రూ.20 లక్షల సిడిపి నిధులతో కల్చరల్ హాల్ కు మరమ్మతు పనులు పూర్తి కాగా వాటిని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం మండలంలో ఏర్పాటు చేసిన సీతారాముల వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాల కోర్చిన సీతారాముల ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగించాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ వేడుకలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి కల్యాణ, అన్నప్రసాదానికి వేరు వేరు ఆలయాల్లో అల్లం వారి విరాళం



పరకాల ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక) గ్రామం విశ్వనాథపురం గ్రామంలోని శివాలయంలో ఆదివారం రోజు జరుగు సీతారాములా



అల్లం. బాలకిషోర్ రెడ్డి 10,000 రూపాయలను అందజేశారు అదేవిధంగా మచ్చ పురం గ్రామంలోని శ్రీ భవాని శంకర సమేత భక్తాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి ప్రముఖ పరిశ్రామిక వేత్త అల్లం స్వప్న దేవి బాలకిషోర్ రెడ్డి దంపతులు 5,016 పద హారులు. మండల నాయకులు అల్లం మర్రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు. వీరగోని. రాజకుమార్. ద్వారా వీరాళంను భక్తమండలి అధ్యక్షులు. వంకుడోత్. అమర్సింగ్. కు పదివేల రూపాయలు అందచేశారు.కందికొండ ఈకార్యక్రమంలో. రాజకుమార్. వంకుడోత్. తిరుపతి. ఆలయ ఆర్చకులు. వూరే. శ్రీనివాస్ రావు, దునికి. కొమురయ్య, జరుపుల. బాలాజీ, కుచన. కృష్ణ, గుగులోత్. రాజు, వంకుడోత్. రమేష్. చల్ల. కృష్ణారెడ్డి, ఇనుముల. ప్రభాకర్. దౌడు. రాజేష్, రజనికాంత్, వంకుడోత్. సురేందర్, కంకణాల. మల్లికార్జున్ సుమన్. పాల్గొన్నారు

## సీతారాముల కళ్యాణం మహోత్సవానికి హాజరైన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక): నెక్కొండ మండల కేంద్రంలోని గన్ను ఫ్యామిలీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి శ్రీ సీతరాముల వారి కళ్యాణ మహోత్సవానికి హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి ఈదునూరి సాయికృష్ణ కుసుమ చెన్నకేశవులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తాళ్లూరి నరసింహస్వామి నంగునూరు కృష్ణమూర్తి మూసిన శ్రీనివాస్ మేట్టు నరసింహారెడ్డి కృష్ణ రెడ్డి నెక్కొండ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# కొనసాగుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

### - పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం - బిజెపి పార్టీ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తోంది

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,6 (తెలంగాణ పత్రిక): రాజ్యాంగ పరిరక్షణ దేయంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభమైన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో మూడవ రోజు మొగుళ్లపల్లి మండలంలోని నర్సింగాపూరం వేములపల్లి గుడిపాడు బంగ్లా పల్లె వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి, బిజెపి మత రాజకీయాలను వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని నినాదాలు చేస్తూ యాత్రను కొనసాగించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకునేందుకు రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోకసభ సభ్యులు శ్రీ.రాహూల్ గాంధీ, జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సూచన మేరకు మొగుళ్ళపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర నిర్వహించబడుతుందన్నారు. భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. గాంధీ,అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. బిజెపి దేశంలో అధికారం చేపట్టక ఈ మధ్యకాలంలో మహాత్మా గాంధీని బాబాసాహెబ్ అంబేద్కర్ ను రాజ్యాంగాన్ని అవహేళనగా మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందుతున్న మతతత్వ బిజెపి పార్టీ %చాా% ను దేశం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలంత సిద్ధం కావాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్వతంత్ర భారతదేశంలో స్వతంత్ర పోరాటంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను, దేశ అభివృద్ధికి వారేసిన పునాదులను ఈ దేశ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని, స్వతంత్ర పోరాటంలో ఈ దేశానికి పునాదులు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల పోరాటమే ఉందని తప్ప ఈ బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకుల ఎవరి పాత్ర లేదని వారు గుర్తు చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు అందాల్సిన ఫలాలు అందకుండా చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ దేశాన్ని ఆగం చేస్తున్న సందర్భంలో దేశ స్వాతంత్రం లో ప్రపంచ పటంలో భారతదేశాన్ని గర్వంగా నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ వారసులుగా దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత మన పైన ఉందని నాయకులు అన్నారు..



భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ,తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.. ఈ మతతత్వ బిజెపి,ఆర్ ఎస్ ఎస్, భజరంగ్ దళ్ పార్టీలపై స్వతంత్ర పోరాట స్ఫూర్తితో మరొక పోరాటానికి శ్రీకారం చుట్టాల్సిన సమయం ఆసన్నమైనదని ప్రజలు టిఆర్ఎస్ బిజెపి ఆర్ఎస్ఎస్ పార్టీల పై తిరగబడి ఈ దేశం నుంచి తరిమి కొట్టాల్సిన సమయం వచ్చిందని గాజర్ల అశోక్ ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో . మండల అధ్యక్షుడు ఆకుతోట కుమార్ స్వామి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్. మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలనేని లింగారావు. మాజీ ఎంపీపీ మండ స్వామి. రెంటాల సంపత్. తక్కళ్లపల్లి రాజు. సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి. మంద సాంబయ్య యూత్ నాయకులు ప్రశాంత్. జెండా రవీందర్ కుమార్ సురేష్ గాజుల. పరిసరాములు రఘుపతి రెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శులు మండల ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు.మండల నాయకులు. మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు. అధ్యక్షులు నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు. మోట్లపల్లి. గుండ్ల కర్తి కాసులపాడు గ్రామ ప్రజలు..పాల్గొన్నారు.

## అన్నారంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వర్ధన్నపేట,ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక)పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు బుర్ర సంతోష్ కుమార్ పార్టీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కుసుమ యాకాంబ్రం మాట్లాడుతూ జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినోద్,సీనియర్ నాయకులు బత్తిని జలంధర్, మండల యువ మోర్చా అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్ కుమార్, స్వామి వివేకానంద సేవా సమితి అధ్యక్షులు చేబెల్లి మహేందర్, చీమల భిక్షపతి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రాముడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలి: మంత్రి కొండా సురేఖ



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్, 6,(తెలంగాణ పత్రిక): శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరామునికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి అశేషంగా హాజరైన భక్తుల మధ్య కూర్చొని శ్రీ సీతారాముల కల్యాణ వైభోగాన్ని కనులారా తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి సురేఖ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థించారు. శ్రీరాముడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## "ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం..."



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,6 (తెలంగాణ పత్రిక): భూపాలపల్లి మంజూరు నగర్ లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భూపాలపల్లి భక్త మహాశయులు మరియు ఆలయ ధర్మకర్త,భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ %ఛ% భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి. ఈ సందర్భంగా భక్తులు నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 6:భారతీయ జనతా పార్టీ గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా పార్టీ దిమ్మె వద్ద జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు సంక వేమ సుందర్ జిల్లా కార్యదర్శి అట్లూరి రఘురాం చేతుల మీదుగా పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం వాజ్పేయి గారి హయాం నుండి నేటి వరకు పార్టీ వెంకటాపురం మండలంలో సీనియర్ కార్యకర్తగా ఉన్న సంక వేమ సుందర్ ని పట్టు శాలువాతో ఘనంగా కార్యకర్తలందరూ సన్మానించడం జరిగింది. మిఠాయిలు పంచి వేడుక చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్, మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్, సీనియర్ నాయకులు మోదాల సంతోష్ కుమార్, బీజేవైఎం అధ్యక్షుడు నోముల శ్రీ కిషన్, ఉపాధ్యక్షుడు చిట్టెం ఈశ్వరరావు, బూత్ అధ్యక్షుడు తాడేటి జయరాం, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తోట సతీష్, కుంజ నరేందర్, చిట్టెం మురళి, కోగిల శీను, మట్టి రమేష్, నాగేంద్రబాబు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# దివ్యమైన రామాలయం నిర్మించుకుందాం..

### మన ఊరు మన గుడి చైర్మన్ డా.వేణుమాధవ్



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 6: దాతలు, గ్రామస్తుల సహకారంతో దివ్యమైన రామాలయం నిర్మించుకుందామని మన ఊరు మన గుడి ట్రస్ట్ చైర్మన్ నాళ్ళ వేణుమాధవ్ అన్నారు.రామాలయం నిర్మాణం కోసం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజు పల్లి లో ఆదివారం శ్రీరామ నవమి శుభ ముహూర్తం రోజున గ్రామస్తులు మన ఊరు మన గుడి ట్రస్టును 11 మందితో ఏర్పాటు చేసుకున్నారు.ట్రస్ట్ చైర్మన్ గా మేచరాజు పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజ సేవకులు,సదాశయ ఫౌండేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు,ఎంజీఎం రిటైర్డ్ ల్యాబ్ టెక్నీషియన్ డా.నాళ్ళ వేణుమాధవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రామాలయ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన పొన్నమనేని హనుమంతరావు,సంపత్ రావు కుటుంబాలు 0.10 గుం.ల భూమి,పొన్నమనేని మోహనరావు0.5 గుం. ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు0.6 గుంటలు మొత్తం 21 గుంటల భూమి మన ఊరు మన గుడి ట్రస్ట్ కు వితరణ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ దంపతులు డా.వేణుమాధవ్,డిఆర్డిఏ డిపిఎం నళి ని మాట్లాడుతూ..గ్రామస్తుల ఆకాంక్ష మేరకు అందరి సహకారంతో అనుకున్న సమయం కన్నా అన్ని హంగులతో భవ్యమైన రామాలయ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.తనపై నమ్మకంతో ట్రస్ట్ చైర్మన్ గా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజానికి ఆదర్శంగా నిలవాలి..ఎస్సై రమేష్ బాబు



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు ఏప్రిల్ 6:విధులు నిర్వహిస్తున్న డిపార్ట్మెంట్లలో రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఎస్ఐ చిర్ర రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఎడెల్లి యాదవ రెడ్డిలు ఆకాంక్షించారు. మండలంలోని పార్వతమ్మ గూడెంలో శ్రీరామ నవమి పురస్కరించుకొని ఆదివారం సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఎస్సై రమేష్ బాబు దంపతులు కుమారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామం నుంచి ఇటీవల ఉపాధ్యాయులుగా ఎన్నికైన మట్ట సురేష్ రెడ్డి, అగ్ని వీర్ కు ఎంపికైన జల్లక దేవేందర్,ఆల్ ఇండియా నీట్ అత్యుత్తమ 873 ర్యాంక్ సాధించిన జల్లక రామ్ చరణ్ ను శాలువాలతో ఎస్సై రమేష్ బాబు,యాదవ రెడ్డిలు ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి మట్ట వెంకటరెడ్డి వీరన్న తోట యాకన్న తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి ఉత్సవాల్లో ఐక్యతను చాటుదాం

## ఊరూ..వాడా ఒక్కతాటిపైకి రావడం అభినందనీయం

### - రెట్టింపు ఉత్సాహంతో పండుగలు జరుపుకుందాం- సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా- కొత్తగూడెం బస్టాండు సెంటర్లో మహా అన్నదాన కార్యక్రమం, ఎస్ కె టి వారి ప్రసాద పంపిణీని ప్రారంభించిన సాబీర్ పాషా-జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నేత సాబీర్





కొత్తగూడెం టౌన్ ఏప్రిల్06( తెలంగాణ పత్రిక):శ్రీరామనవమి ఉత్సవాల్లో కులమతాలకు అతీతంగా పాల్గొని ఐక్యతను చాటుదామని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణంలోని బస్టాండు సెంటర్లో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని, రైల్వే స్టేషన్ సెంటర్లో ఎస్ కె టి సంస్థ ఏర్పాటు చేసిన ప్రసాద, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సాబీర్ పాషా ప్రారంభించారు, అనంతరం పట్టణంలోని వివిధ సెంటర్లలో జరిగిన కళ్యాణోత్సవాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలవేళ ఊరూ..వాడా ఏకమై ఉత్సాహంగా సంబురాలు జరుపుకోవడం, పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో అనాదిగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటితరం కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, ముఖ్యంగా యువకులు బాధ్యత వహించడం శుభపరిణామమన్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ భావితరాలకు ఈ సంప్రదాయాన్ని అందించడం హర్షణీయమన్నారు. భవిష్యత్తులోనూ పండుగలను రెట్టింపు ఉత్సాహంతో జరుపుకోవాలని సూచించారు.నాయకులు పల్లపోతు సాయి బాబు, నరేష్ రమేష్, సత్యనారాయణ చారి, బండి నర్సింహా, దుర్గ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ జెండా ఆవిష్కరణ



నంగునూరు, ఏప్రిల్ 06(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని సిద్దన్నపేట, ముగ్దంపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాల నేతృత్వంలో వచ్చే ఎన్నికలలో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని బీ జే పీ జిల్లా సీనియర్ నాయకులు వాసర యాదమల్లు, పరకాల తిరుపతిరెడ్డి, గంధం పరమేశ్వర్ రెడ్డి, పంగ నరసింహారెడ్డి, మంత్రి కొమురయ్య, అన్న రాజయ్య లు తెలిపారు. పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం నినాదాలతో హోరెత్తించారు. చిన్నారులు,వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లు తిరుపతి, కత్తుల పరమేశ్వర్ రెడ్డి, చిలుకల తిరుపతిరెడ్డి, అచ్చిన రవి, కొలుపుల అశోక్, నాయకులు బెండల రాజ లింగం, జాప అంజయ్య, మయిజో రాజయ్య, బందారు భూపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా పలు సీతారామ కళ్యాణ మండపాలలో పాల్గొని పూజలు

### - పలుచోట్ల అన్నదానాల్లో పాయసం, పానకాలు, దద్దోజనం, పంపిణీలో పాల్గొన్న, రాష్ట్ర మార్క్‌ఫెడ్. మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్.మాజీ చైర్మన్ కొత్తవల శ్రీనివాసరావు





కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ పట్టణంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,పాల్గొని పూజలు చేశారు. పట్టణ పరిధిలోని పాత పాల్వంచ అభయాంజనేయ స్వామి దేవాలయంలో, అయ్యప్ప స్వామి దేవాలయంలో, పాల్వంచ భజన మందిరం రామాలయంలో, బొల్లేరు గూడెం రామాలయంలో, సీతారాం పట్నం, ప్రశాంతి నగర్ కాలనీ, వెంగళరావు కాలనీ, రాహుల్ గాంధీనగర్, జయమ్మ కాలనీ, శ్రీనివాస కాలనీలో ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలో కొత్వాల సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ కళ్యాణ వేడుకల్లో వందలాదిమంది భక్తులు, మహిళలు ఆలయం ప్రాంతాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు మండపాల వద్ద జరిగిన అన్నదానం, పానకం, దద్దోజనం, పాయసం పంపిణీ కార్యక్రమాలను,కొత్వాల ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ఆచార్యులు, మహిపతి రామలింగం, వై వెంకటేశ్వర్లు, మేడరమెట్ల వెంకటేశ్వరరావు, నల్లమల్ల సత్యం, పైడిపల్లి మహేష్, షేక్ చాంద్ పాషా, కాపా శ్రీనివాసరావు, కాపర్తి వెంకటాచారి, అద్దంకేట్ తుమ్మల శివారెడ్డి, సందు ప్రభాకర్, షేక్ షఫీ, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్ల సుందర్రావు, చిన్న పండు, మల్లిపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా "సీతారాముల" కళ్యాణం

నంగునూరు, ఏప్రిల్ 06(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. సిద్దన్నపేటలోని పాటిమీది భక్తాంజనేయ దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. నంగునూరులోని తోకలకొండపై వెలసిన సీతారామ ఆలయంలో శ్రీరామ కళ్యాణం వేడుకగా నిర్వహించారు. బద్దిపడగలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయ ప్రాంగణంలోని శ్రీ సీతారామాలయంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. మగ్దంపూర్ లోని హనుమాన్ దేవాలయంలో శ్రీరామ కళ్యాణం నిర్వహించారు. ఖాతాలోని మహాదేవి స్వామి గుట్టపై కళ్యాణోత్సవం కనుల పండుగగా జరిగింది. నర్మెట,పాలమాకుల, కోనాయిపల్లి, వెంకటాపూర్, రాజగోపాలపేట, ముండ్రాయి, అక్కెనపల్లి, గణపురం, కొండంరాజు పల్లి, గట్ల మల్యాల, దర్గపల్లి, మైసంపల్లి, నాగరాజు పల్లి, ఖానాపూర్, అంక్షాపూర్ గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లోని దేవాలయాల్లో సందడి నెలకొంది.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



లంగాణ పత్రిక/కొల్చారం/శ్రీరామనవమిని పురస్కరించుకొని మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద పురోహితులు నాగరాజు పంతులు చే వేదమంత్రాల మధ్య శ్రీ సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు దొడ్లే లలిత జైపాల్, హారిక శరన్ లు అందజేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో సీతమ్మ వారి తరుపున ఆరే మీనా పశు పతిరావు, రాముల వారి తరుపున నాయి కోటి స్వప్న మల్లికార్జున్ దంపతులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామ పెద్దలు రాజప్ప, లింగప్ప అంబాజి రావు, అయిలీ రామయ్య , దొడ్ల ఆంజనేయులు, దత్తూరావ్, సిద్ధప్ప, ఆరె రవీందర్, శివకుమార్, టేక్మాల్ వీరేందర్, సంగమేశ్వర్, శ్రీకాంత్, అయిలీ శ్రీకాంత్, అర వింద్,ఆయలి కృష్ణ కిట్టు, అశోక్,ఆరె శివాజీ, కిరణ్, శేఖర్, వీరేశం తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి ఉత్సవాల్లో మతాలకు అతీతంగా ఐక్యతను చాటుదాం



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ: శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోనీ భజన మందిరం రామాలయం, సీతారాంపట్నం రామాలయం వద్ద ఏర్పాటుచేసిన నవమి వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, నేరెళ్ల రమేష్. తో కలిసి పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.కె.సాబీర్ పాషా. మాట్లాడుతూ శ్రీరామనవమి ఉత్సవాలతో మతాలకు అతీతంగా .ఐక్యత చాటుదామని అన్నారు. ఊరు వాడ ఏకమై ఐక్యమత్యంతో వేడుకలు నిర్వహించడం అభినందనీయమని, రెట్టింపు ఉత్సాహంతో పండగలు జరుపుకుందామని అన్నారు.

## మద్దిశెట్టి అజయ్ బాబు కి ఏదైనా జరిగితే పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందే



సత్తుపల్లి, ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక) సీఎండీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు, పాస్టర్ మద్దిశెట్టి అజయ్ బాబుని ఆదివారం ఖమ్మం అర్బన్ పోలీస్ లు అని చెప్పి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా తీసుకెళ్ళగా, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి అడగగా మా పోలీస్ స్టేషన్ లో అజయ్ బాబు లేరు అని సమాధానం సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, మద్దిశెట్టి అజయ్ బాబు కి ఏదైనా జరిగితే దీనికి పూర్తి బాధ్యత పోలీస్ లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని క్రిస్టియన్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## రేజర్లలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సత్తుపల్లి, ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక)భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం, శ్రీరామనవమి కలిసి ఒకే రోజు రావటం చాలా సంతోషదాయకం అని ఆ పార్టీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి సాలి శివకృష్ణ అధ్యక్షతన రేజర్ల గ్రామంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి , సంజీవరెడ్డి, కృష్ణ స్వామి, వసంతరావు, నాగ స్వామి, స్టేట్ కౌన్సిల్ నెంబరు నరేష్, మాతృమూర్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరాముని కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

కుకునూరుపల్లి, ఏప్రిల్ 06,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఆదివారం జరిగిన సీతారామస్వామి వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రామునీ అడుగుజాడల్లో నడుస్తూ, అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలందిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనరంజక విధానాలు అమలుపరుస్తుందన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు అహర్నిశలు కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవలు అందిస్తున్నారన్నారు. పేద ప్రజలకు సన్న బియ్యం పథకం అమల్లోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ నిర్వాహకులు నర్సారెడ్డి నీ శాలువాతో సత్కరించి, ఘన స్వాగతం పలికారు. ఆయనతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఐలం యాదవ్, కాచం నవీన్ కుమార్, పిఎన్ఆర్ సేవా సంస్థల అధినేత పోల్కంపల్లి నరేందర్, మాజీ ఎంపీటీసీ లు తూం మహేందర్, ఇండ్ల కనకయ్య,మాజీ ఉప సర్పంచ్ కోల ఉపేందర్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, జనగామ బాలగౌడ్, బక్కని యాదయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న ఈ వివాహ వేడుక కార్యక్రమం అందరిని ఆకర్షింపజేసింది.

## శ్రీరామ నవమి, సందర్భంగా ముఖ్యమంత్రి

# రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా అక్రమ అరెస్టులు

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర నాయకులు. కె. రంగారెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తున్న. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు. సాయన్న

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని. ఈరోజు శ్రీరామ నవమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా. 5 4 2025. న రాత్రి 11 గంటల సమయంలో. వారు అరెస్టు చేయటం జరిగింది. ఈ అక్రమ అరెస్టును ఖండిస్తున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు సాయన్న,భద్రాచలంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో. మాట్లాడుతూ. గత నెల 26వ తేదీన భద్రాచలంలో జరిగిన ఆరంతస్తుల కూలిపోయిన భవనంలో ఆరుగురున్నారని ఇద్దరిని మాత్రమే అధికారులు తీశారని. రేస్ కి ఆపరేషన్తో పాటు మిగతా శిబిరాలను కూడా తీయించాలని అప్పుడే శిబిరాల కింద ఎంతమంది ఉన్నారనేది బయటకు వస్తుందని అన్నారు. ఎంత ఎక్కువ శవాలు బయటికి వస్తే అంత నష్టపాలన ఇవ్వాల్సి వస్తుందని అధికారులు శవాన్ని తీసే ప్రక్రియను ముగించారని చనిపోయిన వారికి ఒక కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరం ఇవ్వాలని వారింట్లో చిన్నపిల్లలు ఉంటే వారిని ప్రభుత్వమే చదివించి ఉద్యోగులు ఇప్పించాలని రేవంత్ రెడ్డి భద్రాచలం వస్తున్న నేపథ్యంలో. ప్రతిపక్ష నాయకుడు అరెస్టు చేయటానికి ఖండిస్తున్నాం, ఆరంతస్తుల భవన కూలిపోటనే కారణమని అధికారులు ఏజెన్సీ చట్టాలను. కాపాడులేని ఐటిడి ఏ. పి ఓ. భద్రాచలం ఆర్డీవో.భద్రాచలం తాసిల్దార్, పంచాయతీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భద్రాచలం ఏజెన్సీ ప్రాంతమైన గిరిజన చట్టాలను కాపాడు వలసిన. అధికారులు చట్టాలను పక్కదారి పట్టిస్తున్నారని సాయన్న. ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సరోజినీ,లక్ష్మీ, వెంకటేష్,రాజేష్,నరసింహ రావు, చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వస్తున్న సందర్భంగా 5 2025న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర నాయకులు %ఖ% రంగారెడ్డి ని రాత్రి 11 గంటల సమయంలో భద్రాచలం పోలీసు వారు అరెస్టు చేయడం జరిగింది . ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు సాయన్న భద్రాచలంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గత నెల 26వ తేదీన భద్రాచలంలో జరిగిన ఆరంతస్తుల కూలిపోయిన భవనంలో ఆరుగురున్నారని ఇద్దరిని మాత్రమే అధికారులు తీశారని రేస్ కి ఆపరేషన్ తో పాటు మిగతా శిధిలాలను కూడా తీయించాలని అప్పుడే శిధిలాల కింద ఎంతమంది ఉన్నారు అనేది బయటికి వస్తుందని




అన్నారు ఎంత ఎక్కువ శవాలు బయటికి వస్తే అంత నష్టపరిహారం ఇవ్వాల్సి వస్తుందని అధికారులు శవాలను తీసే ప్రక్రియను ముగించారని చనిపోయిన వారికి ఒక కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని వారి ఇంట్లో చిన్నపిల్లలు ఉంటే వారిని ప్రభుత్వమే చదివించి ఉద్యోగాలు ఇప్పించాలని రేవంత్ రెడ్డి గారు భద్రాచలం వస్తున్న సందర్భంలో ప్రతిపక్ష నాయకుల్ని అరెస్టు చేయటాని ఖండిస్తున్నాం ఆరంతస్తుల భవనం కూలిపోవటానికి కారణమైన అధికారులను ఏజెన్సీ చట్టాలను కాపాడలేని ఐటీడీఏ పిఓ భద్రాచలం ఆర్డీవో భద్రాచలం తాసిల్దార్ పంచాయతీ ఇంకా సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని భద్రాచలం ఏజెన్సీ ప్రాంతమైన గిరిజన చట్టాలను కాపాడాల్సిన అధికారులు చట్టాలను పక్కదారి పట్టిస్తున్నారని సాయన్న ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సరోజినీ లక్ష్మి వెంకటేష్ రాజేష్ నరసింహారావు చెంచయ్య తదితరులు పాల్గొన్నారు ఇట్లు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాచలం డివిజన్ నాయకులు సాయన్న

## రాములోరి కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వనమా పాత పాల్వంచలో అంబరాన్ని అంటిన శ్రీరామనవమి వేడుకలు



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాత పాల్వంచ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని మాజీ మంత్రి వనమా ప్రత్యేక పూజలు. చేసి అనంతరం. స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదము స్వీకరించిన వనమా. ఘన స్వాగతం పలికిన ఆలయ నిర్వహకులు,వనమా వెంట కొత్వాల సత్యనారాయణ, బత్తుల నాగరాజు, ముక్తేవి ప్రసాద్, ఆలయ నిర్వహకులు సుంకర వీరభద్రరావు కొండపల్లి ప్రసాద్, కుసుమరాజుల కృష్ణ, నల్లకట్ల నవీన్, మొగిలి రామకృష్ణ, రొయ్యల కృష్ణయ్య, కూర ఫణి కుమార్ పాల్గొన్నారు.

## పాన్ కార్డు తో, సివిల్ స్కోర్ తో, ఇతర ప్రైవేట్ సంస్థలో తీసుకునే రుణాలతో సంబంధం లేకుండా బ్యాంకు అధికారులు రుణాలు మంజూరు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు. కొప్పుల రమేష్ మహారాజ్. మరియు బొమ్మరి శ్రీనివాస్ మాదిగ.

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి,మండల కేంద్రంలోని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీ నుండి. ఒక పత్రిక ప్రకటన విడుదల చేసిన. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొప్పుల రమేష్ మహారాజు మాట్లాడుతూ. రాజీవ్ యువ కిరణాలను పథకం పేరుతో. రాష్ట్రంలోని పేద ప్రజలు ఆర్థిక వ్యాపారం చేసుకునే అభివృద్ధి చెందే విధంగా ఉండాలని. ప్రవేశపెట్టిన ఈ మంచి పథకానికి ఆన్లైన్ చేసే సమయంలో పాన్ కార్డు,కూడా జత చేసి ఆన్లైన్ చేయమని అనే పరిస్థితి నెలకొన్నది. ఇదే అదునుగా చూసుకొని సంబంధిత బ్యాంక్ అధికారులు. సివిల్ స్కోర్ ఉంటేనే రుణాలు ఇస్తాము ఎక్కడ కూడా రుణం ఉన్నా మేము రుణం మంజూరు చేయమని బెదిరింపులు గురి చేసే పరిస్థితి నెలకొన్నది. కనుక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి తక్షణమే,ఎస్సీ,ఎస్టీ, బీసీ,క్రిస్టియన్,మైనార్టీ,ముస్లిం. ఇతర మైనార్టీల,కార్పొరేషన్ రుణానికి. పాన్ కార్డుతో సంబంధం లేకుండా మరియు పాన్ కార్డు సిబిల్ స్కోర్ తో మరి ఇతర సంస్థలు తీసుకునే ప్రైవేటు రుణాలతో సంబంధం లేకుండా బ్యాంకు అధికారులు నేరుగా. రుణాలు మంజూరు చేయాలని, గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఆదేనుసారంగా రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని. మరియు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు గౌరవ శ్రీ భట్టి విక్రమార్క. తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు. శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. మరియు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల. నాగేశ్వరరావు. పార్లమెంటు సభ్యులు. మరియు శాసనసభ్యులు ఎమ్మెల్సీలు చొరవ తీసుకొని. ప్రభుత్వంతో మాట్లాడి. పేద ప్రజలకు ఇబ్బంది కరంగా. ఉండే విధంగా కాకుండా. బ్యాంకు అధికారులతో మాట్లాడి. నేరుగా రుణాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టాలని. ఆయన అన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సిపిఎం నాయకులు అక్రమ అరెస్టులు అప్రజాస్వామ్యకం

### - పండగ పూట మహిళలను సైతం అరెస్టు చేయడం సిగ్గుచేటు -సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్06( తెలంగాణ పత్రిక) రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచలం శ్రీరామనవమి సందర్భంగా వస్తున్నవేళ సిపిఎం నాయకులను అర్ధరాత్రి పూట ఇళ్లల్లోకి జొరబడి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం అప్రజాస్వామిక చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు.పండగపూట కుటుంబాలతో గడపకుండా పోలీస్ స్టేషన్లలో ఉండేలాగా చేసిన నియంత ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చిన వేల జిల్లాలో పండగ అంటే పోలీసులకు ముఖ్యమంత్రి కి మాత్రమేనని అది ప్రజల పండగల లేదని ఆరోపించారు. సిపిఎం నాయకులు అంటే ముఖ్యమంత్రికి అంత భయం ఎందుకని ప్రజాస్వామ్యం గురించి అసెంబ్లీలో గొప్పలు చెబుతున్న ముఖ్యమంత్రి గారికి అక్రమంగా అరెస్టులు చేయించడం ప్రజాస్వామ్య విరుద్ధమని తెలియదా అని ప్రశ్నించారు. గత పాలకుల మాదిరిగానే ఈ ముఖ్యమంత్రి కూడా నిరంకుశ పోకడలు అవలంబిస్తున్నారని గత ప్రభుత్వాలకు పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు. ఎన్నికల ముందు భద్రాచలం నుండి విడదీసిన ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలుపుతామని హామీ ఇచ్చారని నేటికీ ఆ హామీ గురించి ఒక




మాట మాట్లాడకుండా దాటవేస్తున్నారని, భద్రాచలం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు ఎక్కడ అడుగుతారు అని భయపడి ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారని ఇది హేయమైన చర్య అని ఆయన విమర్శించారు. సిపిఎం నాయకులు, కార్యకర్తల అక్రమరస్తులను ఆయన తీవ్రంగా ఖండించారు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని అణచివేయాలని చూస్తే ఉవేత్తున ఎగిసిపడతామని ఆయన హెచ్చరించారు.

## అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక) : భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆయన సతీమణి గీతతో కలిసి హాజరయ్యారు. స్వామి వారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం లో అభిజిత్ సుముహూర్తమున శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. భక్త జనులతో మిథిలా స్టేడియం రామనామ స్మరణతో మారుమోగింది. తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున చైర్మన్ బీఆర్ నాయుడు భద్రాద్రి రాముడికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కళ్యాణోత్సవానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దంపతులు, సీఎస్ శాంతికుమారి దంపతులు హాజరయ్యారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



కల్లూరు, ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక):శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా కల్లూరు మండలం, చిన్నకోరుకోండి గ్రామంలో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ భక్తులతో కలిసి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు పట్టణం, కల్లూరు మండలం, చిన్నకోరుకోండి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమం లో పాల్గొన్న మట్టా దయానంద్



కల్లూరు, ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక)శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా కల్లూరు మండలం, ఎర్రబోయినపల్లి గ్రామంలో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ భక్తులతో కలిసి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరుఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు పట్టణం, కల్లూరు మండలం, ఎర్రబోయినపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తులతో కలిసి పూజా కార్యక్రమం లో పాల్గొన్న మట్టా దయానంద్

కల్లూరు, ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక)శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా కల్లూరు మండలం, పేరువంచ గ్రామంలో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ భక్తులతో కలిసి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరుఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు పట్టణం, కల్లూరు మండలం, పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి సందర్భంగా జే ఎం ఏ ఆధ్వర్యంలో అన్నదానం





భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 06 ఏప్రిల్( తెలంగాణ పత్రిక) బాబు క్యాంప్ రామాలయం ఏరియా వద్ద జె ఎం ఏ ( జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ అసోసియేషన్ ) వారు శ్రీరామ నవమి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు దాదాపు 500 మంది భక్తులు శ్రీరాముడి కళ్యాణాన్ని తిలకించిన అనంతరం అన్నదాన, తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ బాబు క్యాంప్ ఏరియాలో ఉన్నటువంటి జేఎంఏ ఆర్గనైజేషన్ అనేక దైవ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంటారు కొత్తగూడెం పట్టణంలోని నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుతారని ప్రసిద్ధి. అలాగే శ్రీకృష్ణ జన్మాష్టమి మొహరం పండగలను ఘనంగా నిర్వహిస్తూ ఈ ఏరియాలో గల ప్రజల మన్ననలను పొందడం జరిగింది.జే ఎం ఏ ఆర్గనైజేషన్ సభ్యులైనటువంటి సదా మోహన్, శివ, పాష, కృష్ణ, మురళి, మహేష్, కిరణ్ తదితర యువకులు ప్రతి కార్యక్రమానికి చేతనందిస్తూ దూసుకుపోతున్నారు

## శ్రీ పాండురంగ భజన మందిరంలో అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 06( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం లో స్థానిక శ్రీ పాండురంగ భజన మందిరం లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి యొక్క కళ్యాణ మహోత్సవము అతి వైభవంగా భక్తులచే జరిగినది ఇట్టి యొక్క కళ్యాణ మహోత్సవంలో హంసరాజు జకోటియా ద్వారకా జకోటియ దంపతులు పాల్గొని స్వామి వారి యొక్క కళ్యాణాన్ని నిర్వహించారు అర్చకులు శ్రీ శ్రీరంగం రమణాచార్యులు మరియు పండిత్ దినేష్ కుమార్ శర్మ,మధు కుమార్ చార్యులు,వేదుల శ్రీరామచంద్రమూర్తి ఈ యొక్క కళ్యాణాన్ని నిర్వహించారు మరియు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారాముల వారి కళ్యాణం వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు.

## శ్రీరామనవమి సందర్భంగా పానకం మజ్జిగ పంపిణీ ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 06( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం లో స్థానిక 35 వార్డులో శ్రీరామనవమి సందర్భంగా బెల్లం పానకం మజ్జిగ భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాష పాల్గొన్నారు భక్తులకు పానకం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సాంప్రదాయాన్ని యువకులు బాధ్యతగా వహించడం శుభ పరిణామన్నారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాలను రెట్టింపు ఉత్సాహంతో జరుపుకోవాలని తెలియజేశారు. భక్తులు ఎంతో ఉత్సాహంతో వచ్చి బెల్లం పానకం మజ్జిగ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కూకట్ల కృష్ణ కిషోర్, గడ్డల రాజు, గడ్డల శేఖర్, వేణు, సిద్దు మరి కొంతమంది యువకులు పాల్గొన్నారు

## సీతారామచంద్ర స్వామీ వివాహ వేడుకల్లో పాల్గొన్న వంటేరు ప్రతాప రెడ్డి

కుకునూరుపల్లి, ఏప్రిల్ 06,(తెలంగాణ పత్రిక): కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన స్వామి వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామచంద్ర స్వామీ ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎన్ఆర్ఈజిఎస్ మాజీ సభ్యురాలు కోల సద్గుణ, పిఎన్ఆర్ సేవా సంస్థల అధినేత పోల్కంపల్లి నరేందర్, మాజీ సర్పంచ్ కాచం నవీన్ కుమార్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్, మాజీ ఎంపీటీసీ తూం మహేందర్, సీనియర్ నాయకులు మల్లం ఐలయ్య, కోల ఉపేందర్, కోగూరి కిష్టారెడ్డి, కొంతం కరుణాకర్, ఉప్పల పాండురంగం, వెంకట్ రెడ్డి, ఎర్రవల్లి కిష్టారెడ్డి, జనగామ బాలగౌడ్, హరీష్ పంతులు, మల్కి శంకరయ్య, మల్లం వినోద్, కొమురవెల్లి సంతోష్, కాపర్తి రాజకుమార్, బాల్ విఠల్ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆలయ ప్రాంగణ ముస్తాబు, కల్యాణ ఏర్పాట్లు భక్తులందరిని ఆకట్టుకున్నాయి.



## ప్రజల ఆశలను నిరాశపరిచిన

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### ప్రజా సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీకువెళ్ళని భద్రాచలం ఎమ్మెల్యే రాజీనామా చెయ్యాలి-బహుజన్ సమాజ్ పార్టీ (బీ ఎస్ పీ) భద్రాచల నియోజకవర్గ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు



చర్ల ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక) చర్ల మండల కేంద్రంలోని బీ ఎస్ పీ కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచల నియోజకవర్గ కేంద్రమైన దక్షిణ అయోధ్యగా పేరుపొందిన భద్రాచలం రాముల వారి ఆలయానికి వచ్చి, శ్రీరామ నవమి సందర్భంగా రాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఎంతో సంతోషకరమని రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అయితే నిత్యం రామనామ స్మరణ చేసే భద్రాద్రి గడ్డపై ఉన్న ప్రజలు సంతోషంగా లేరని, ఎన్నో బాధలతో, ఇబ్బందులతో సతమతం అవుతున్నారని అన్నారు. భద్రాచలం నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కరించకుండా శ్రీ రామచంద్రుడికి ఎన్ని పూజలు చేసినా ఆయన అనుగ్రహం పొందలేరన్నారు. ముఖ్యమంత్రి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం వ్యూహం సిద్ధం చేస్తారని, ప్రత్యేక నిధులు కేటాయిస్తారని, ఎంతో ఆశతో ఎదురుచూసిన భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు నిరాశ మిగిలిందన్నారు. ముఖ్యమంత్రి భద్రాచలం గడ్డపై ఉన్న సమస్యల పరిష్కారంపై అభివృద్ధిపై ఏమాత్రం మాట్లాడకపోవడం సరైనది కాదని మండి పడ్డారు. ఈ ప్రాంతంలో ఎమ్మెల్యేగా గెలిచిన తెల్ల వెంకటరావు అసమర్థుడని, ప్రజా సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యాలని విమర్శించారు. కరకట్ట సమస్యపై, పోలవరం సమస్యపై, ఆంధ్రాలో కలిసిన 5 పంచాయతీల సమస్యపై , నియోజకవర్గ వ్యాప్తంగా పాడైపోయిన రోడ్లు, వంతెనల సమస్యలపై ఏమాత్రం సోయ లేకుండా కేవలం పెళ్లిళ్లకు, ఫంక్షన్లకు, బర్త్ డేలకు మాత్రమే తెల్ల వెంకటరావు పరిమితం అవుతున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించలేని తెల్ల వెంకటరావు ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని, కాంగ్రెస్ పార్టీని తెల్లం వెంకట్రావు పరిపాలనని ప్రజలు పరిశీలిస్తున్నారని భవిష్యత్తులో కచ్చితంగా తెల్ల వెంకటరావు ఎమ్మెల్యే పదవి నుండి తొలిగిస్తారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం చేసే బహుజన్ సమాజ్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజా సమస్యల పరిష్కరించడంలో లేని శ్రద్ధ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే తెల్ల వెంకటరావుకి బహుజన్ సమాజ్ పార్టీ నాయకుల ను ప్రజాస్వామ్య వాదులను అరెస్టు చేయడంలో మెండుగా శ్రద్ధ ఉందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి భద్రాచల పట్టణ అభివృద్ధి పట్ల భద్రాచలంలో ఉన్న సమస్యల పరిష్కారం పట్ల స్పష్టతను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో భద్రాచలం నియోజకవర్గంలో ఉన్న ప్రజలను ఏకం చేసి, సమస్యల పరిష్కారానికి భద్రాచలం అభివృద్ధికి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, భద్రాచల నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి జనగాం కేశవరావు, బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్ రావు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా రాములోరి కళ్యాణ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక)అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఆదివారం శ్రీరామ నవమి వేడుకలను భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు.ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు.ఒక్క రోజు ముందుగానే ఆల యాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు,ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి బుచ్చన్న గూడెం అబ్బుగూడెం రాజాపురం, పెంట్లం, జానకిపురం, భీముని గూడెం, ఎర్రగుంట తదితర ప్రాంతాల్లో రాములోరి కల్యాణాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరిపారు.భక్తులు పెద్ద ఎత్తున రాములోరి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు.అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# స్వయం కృషి తో ఎదిగిన రాజుని అభినందించిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 6): కాంపల్లి రాజు ని అభినందించిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 28 మే 1995లో కాంపల్లి బిక్షమయ్య కరుణమ్మకి దంపతులకు జన్మించాడు. వీరు మొత్తం 11 మంది లు దారిలో చిన్నబాబు రాజు తర్వాత రెండో సంవత్సరంలో జ్వరం వచ్చిందని డాక్టర్ దగ్గరికి వెళ్తే డాక్టర్ ఇంజక్షన్ వేయటం వల్ల అది రియాక్షన్ వచ్చి తను రెండు కాళ్లు కోల్పోయాడు అయినా ఏ మాత్రం అధైర్య పడకుండా తను పదో తరగతి స్థానిక గవర్నమెంట్ స్కూల్, ఇంటర్మీడియట్ స్టడీ సర్కిల్లో మరియు సిద్ధారెడ్డి డిగ్రీ కాలేజ్ లో బీకాం చదివి ఆర్థిక పరిస్థితి బాలేక చదువు మధ్యలో మానేసి తన ఆక్క కూతురైన ఉషారాణి వివాహం చేసుకున్నారు తర్వాత క్రమంలో జీవనం సాగిస్తూ ఎంతోమందికి ఆదర్శప్రాయుడి నిలబడ్డాడు. తర్వాత క్రమంలో ఒక మిత్రుడు ద్వారా మంజీరా ఫోటో స్టూడియో సత్తార్ దగ్గర ఫోటోలు, కంప్యూటర్ నేర్చుకుంటూ ఫోటోషాప్ డిజైనింగ్ నేర్చుకుంటా గత ఐదు సంవత్సరాలుగా గురువు సత్తార్ దగ్గర మంచి శ్రద్ధగా నేర్చుకుని సొంతంగా ప్రకాష్ నగర్ తన ఇంట్లో షాప్ ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్తున్నారు. నీ క్రమంలో సుమా రుగా 15 మంది నిరుద్యోగులకు సొంతంగా ఫోటోలు తీయడం నేర్పిస్తూ వారికి ఉపాధి కల్పిస్తు ముందుకు వెళ్తున్నారు. తనకు వచ్చిన పోలియో మరోఎవరికి రాకూడదని సంకల్పంతో ప్రతి ఒక్కరికి పోలియోపై అవగాహన కల్పిస్తూ 5సంవత్సరాలు పిల్లలందరికీ పోలియోటికాలు తప్పకుండా వేపించుకోవాలని అందరికీ దాని ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకొని వచ్చి వారికి పోలియో టీకాలు వేపించుకోవడంలో దోహదపడుతున్నాడు. అలాగే రాజుకి ముగ్గురు పిల్లలు అందులో ఒకరు నితిన్ 8వ తరగతి గవర్నమెంట్ గాంధీనగర్ స్కూల్లో చదువుతున్నాడు.రెండోవారు జస్సిక ఎనిమిదవ తరగతి ఆంధ్ర బాలికల హై స్కూల్ మూడో వారు గ్రేసి ఐదో తరగతి %ర్% జోసఫ్ స్కూల్లో చదువుతున్నారు అని తెలియజేశారు. మరియు స్థానిక ప్రకాష్ నగర్ లో తను పెళ్లిళ్లు అన్ని రకాల శుభకార్యాలకు వీడియోలు ఫోటోలు తీస్తున్నారు. వికలాంగులకు పెన్షన్లు వితంతువులు పెన్షన్లు మరియు ముసలి వారు ఎవరైనా ఉంటే వారి ఇంటికి వెళ్లి పెన్షన్ డబ్బులు వేలి ముద్ర తీసుకొని వారికి డబ్బులు అందించడం, ఇంటి దగ్గర ఉండే మహిళాలు మరియు నిరుద్యోగులు ఎవరైనా ఉంటే వారికి తక్కువ ధరకే కంప్యూటర్ నేర్పిస్తూ ఫోటోషాప్ డిజైనింగ్ నేర్పిస్తూ ముందుకు వెళు తున్నారు. సందర్భంగా కాంపల్లి రాజు మాట్లాడుతూ దేవుని మీద నమ్మకంతో జీవనాన్ని కొనసాగిస్తున్నానని మరియు పెరుగుతున్న ఖర్చులు ఆర్థిక పరిస్థితి బాగాలేక పిల్లలు చదివించలేక భార్య ఉషారాణి కూడా కూలి మనకు వెళు తున్నారని తనకు ప్రకాష్ నగర్ లో ఒక ఈ సేవ పాయింట్ ఏర్పాటుకు అవకాశం కల్పిస్తే తనకే ఎంతో మేలు చేసిన వారు అవుతారని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు కాంపల్లి రాజు ఉషారాణి కాంపల్లి కరుణమ్మ,జయమ్మ, పద్మ, దేవ కరుణ ,రమేష్ ,ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాదిగలకు 9% రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకం చేసి,కృతజ్ఞతలు తెలిపిన యస్.సి.కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి రవి

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం:- పోస్ట్ ఆఫీస్ సెంటర్,ఏప్రియల్ (06):- ఈరోజు దక్షిణ భారతదేశ అయోధ్యగా పిలువబడుతున్న భద్రాచలం శ్రీరామ నవమి విచ్చేసి,ఆ శ్రీరాముని ఆశీస్సులు పొంది,భద్రాద్రి కొత్తగూడెం చేరుకున్న తెలంగాణ రాష్ట్ర సాధించిన, ఓ.యు.విద్యార్థి ఉద్యమ జే.ఏ.సి.చైర్మన్,మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపక చైర్మన్,రాష్ట్ర తొలి యస్.సి.కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవి, మాదిగ జే.ఏ.సి.విద్యార్థి జిల్లా అధ్యక్షులు నరాల రాజేష్ పోస్ట్ ఆఫీస్ డా.బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి క్షీరాభిషేకంలో పాలుగొని,ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి,యస్.సి.వర్గీకరణలో మాదిగలకు 9% రిజర్వేషన్ కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు,కంకణాల ఉజీవ్ రావు, కరణ్,దేవరకొండ నరేష్,మహేష్,లెనిన్,కుమార్,మనీష్ తదితరులు పాలుగోన్నారు.



## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కుకునూరుపల్లి, ఏప్రిల్ 06,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మండలం నుండి అన్ని గ్రామాల బీజేపీ కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. కుకునూరుపల్లి బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ గద్దె వద్దకు కార్యకర్తలు చేరుకొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు హరీష్ పంతులు, గౌరారం కృష్ణా, కాగిత బాలనర్సు, రెడ్డమైన లింగం, కోరే సంతోష్, సదానంద గౌడ్, బోనాల రాజు, మేర బిక్షపతి, రాజయ్య, మలిపెద్ది రమేష్, డాకూరి కుమార్, మంద రాజు, న్యాలపోగుల రాజకుమార్, బోనగిరి చందు, నరేందర్, చంద్రం, ఎలగారి ఆంజనేయులు, అఖిల్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 06,(తెలంగాణ పత్రిక):శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా ఆదివారం గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ పట్టణంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ముఖ్య అథిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సీతారామ చంద్ర స్వామీ ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనను అందిస్తుందన్నారు. తెలంగాణలో రాముని పాలన కొనసాగుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు తమ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. సీతారామ చంద్ర స్వామి కల్యాణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## శ్రీరాముని కళ్యాణంలో పాల్గొన్న గ్రామస్తులు



కుకునూరుపల్లి, ఏప్రిల్ 06,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామంలో ఆదివారం సీతారామచంద్ర స్వామి వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. లకుడారం గ్రామ ఆలయంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామస్తులందరు హాజరయ్యారు. ఆ సీతారాముని ఆశీస్సులు ఎల్లపుడు తమపై ఉండాలని, దేవుణ్ణి ప్రార్థించినట్టు గ్రామస్థులు తెలిపారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న కొమ్ము విజయ్ కుమార్



కొండపాక, ఏప్రిల్ 06,(తెలంగాణ పత్రిక):జాప్తినాచారం గ్రామంలో శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి అశీసులు తీసుకున్నారు. ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం , ఐఎన్టీయుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, అంకిరెడ్డి పల్లి ఉప సర్పంచ్ జాలిగామ నర్సింలు, కొడకండ్ల రవి, గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రవణ్, కొండపాక మండలం యూత్ ఉపాధ్యక్షు కుంచం రవి, గ్రామ అధ్యక్షులు నర్సింలు , కిషన్, సంజీవ్, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర శ్రీకాంత్ మరణం ఖమ్మం

# కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

### - ఎర్ర శ్రీకాంత్ మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం

### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 06( తెలంగాణ పత్రిక) సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మరణం ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ముందుగా శ్రీకాంత్ చిత్రపటానికి అన్నవరపు కనకయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం మధురైలో జరుగుతున్న సిపిఎం అఖిలభారత మహాసభలకు ప్రతినిధిగా వెళ్లిన శ్రీకాంత్ తీవ్రమైన గుండెపోటుతో మరణించారనీ తెలియజేశారు. చిన్న వయసు నుండి ఎర్రజెండాను బట్టి గుమస్తాల సంఘం నుండి హమాలీ నాయకుడిగా ఖమ్మం డివిజన్లో పని చేశారని ఈ క్రమంలో కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని తెలియజేశారు ప్రత్యేకించి ఖమ్మం డివిజన్ ఉద్యమంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడినప్పుడు త్రీ టౌన్ ప్రాంతంలో పార్టీని కాపాడటంలో కామ్రేడ్ శ్రీకాంత్ ఎనలేని కృషి చేశారని అన్నారు కార్యకర్తలను అంటిపెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకునే లక్షణం కామ్రేడ్ శ్రీకాంతులో ఉందని కొనియాడారు. ఖమ్మం మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ గా పనిచేస్తున్న కాలంలో ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేశారని తెలియజేశారు. ఖమ్మం నియోజకవర్గం లో ఒక మాస్ లీడర్ గా శ్రీకాంత్ ఎదిగాడని ప్రజలకు ఏ కష్టం వచ్చినా చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలుపుగోలుగా ఉండే మనస్తత్వం కలిగినవాడని అన్నారు. ఖమ్మం జిల్లా కార్మికుల నిర్మాణంలో శ్రీకాంత్ కీలక పాత్ర పోషించి కార్మిక నాయకుడిగా పేరు



సంపాదించుకున్నాడని పేర్కొన్నారు. ఎర్ర శ్రీకాంత్ మృతి కార్మికు ఉద్యమానికి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయడమే శ్రీకాంత్ కి ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. మృతదేహం మధురై నుండి బయలుదేరిందని అంత్యక్రియలు ఎప్పుడు నిర్వహిస్తారో నేడు ప్రకటిస్తామని తెలియజేశారు. ఎర్ర శ్రీకాంత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు కే బ్రహ్మాచారి లిక్కీ బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ దొడ్డ రవికుమార్ భూక్య రమేష్ నాయకులు మంద నరసింహారావు జునుమాల నగేష్ డి వీరన్న కె హెచ్ ప్రసాద్ కాలంగి హరికృష్ణ సలీం వేణు తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేస్తామని 16 నెలలు కావస్తున్నా హామీలు అమలు ఎక్కడ

### సిపిఎం జిల్లానాయకుడు వీర్లరమేష్



సుజాతనగర్ మండలం ఏప్రిల్ 6( తెలంగాణ పత్రిక) సుజాతనగర్ ప్రజా సమస్యల అధ్యయన యాత్రలో జిల్లా నాయకులు వీర్ల రమేష్ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సుజాతనగర్ సుందరయ్య నగర్ గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం జిల్లా నాయకులు వీర్ల రమేష్ అధ్యయన యాత్ర ఇంటింటి సర్వేను చేపట్టినారు ఈ సందర్భంగా ప్రజలు అనేక సమస్యలు చెప్పుకున్నారు ఈ సందర్భంగా వీర్ల రమేష్ మాట్లాడుతూ 6 గ్యారంటీలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు మహాలక్ష్మి పథకం కింద 2500 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పెన్షన్ రావట్లేదని పెన్షన్ పెంపు 2000 4000 అధికారంలో రాగానే చేస్తామని చెప్పి మాట తప్పిన ప్రభుత్వం పక్క రాష్ట్రంలో అధికారం రాగానే 2000 పింఛన్ 4000 చేశారని కానీ ఇంకా ఈ ప్రభుత్వం చేపట్టినటువంటి ఆరు గ్యారెంటీల్లో బస్సు ఉచితం చేసి బస్సులు తగ్గించారు అని , గ్యాస్ సబ్సిడీ ఖాతాలో జమ కావడం లేదని , షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇస్తామని చెప్పి ఇవ్వలేదని రైతు రుణమాఫీ ప్రభుత్వం ప్రకటించిన అందరికీ ఇవ్వలేదని ప్రభుత్వ బ్యాంకుల కొర్రిలతో లక్షలాది మంది రైతులు రుణమాఫీ గాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని పూర్తి సంపూర్ణంగా రుణమాఫీ కాలేదని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి రెండు దఫాలుగా ఇస్తామని మంత్రులు మాట తప్పుతున్నారని జనవరి 15 కానుక ఇస్తామని చెప్పి ఇంతవరకు పత్రికల ప్రకటనలకే పరిమితమయ్యారని యువకులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదని సాదా బైనమా ద్వారా ధరణిని బంగాళాఖాతంలో కలిపి భూభారతి తీసుకొచ్చి భూములు పట్టా హక్కులు కల్పించే విధంగా చేస్తామని చెప్పి నెలలు గడుస్తున్న 16 నెలల కాలం అయినా సరే ఏ ఒక్క సంక్షేప పథకం అమలు కాకుండా ప్రజలు అనేక ఇబ్బందులు బాధలు పడుతున్నారని సర్వేలో అనేకం ప్రజలు చెప్పుకొచ్చారని అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు లేక గత నాలుగు సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కొత్త పెన్షన్లే గత నాలుగు సంవత్సరాల లేదని పెన్షన్ పెంపుదలలేదని మాట తప్పిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా రానున్న కాలంలో ప్రజలు తిరగబడతారని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ యొక్క సర్వేలో ప్రజల అనేక బాధలు చెప్పుకు వచ్చారని ఈ సంవత్సరకాలంలో సరైన పంటలు పండక పండించిన పంటలు గిట్టుబాటు ధర లేక పత్తి ధర లేకుండా పోయిందని మిర్చి ధర లేకుండా పోయిందని టమాట కోత కూలీలు వచ్చే పరిస్థితి లేదని రైతులు చిన్న సన్నకారు రైతులు కూలీలు బాధపడుతున్నారని ఈ సందర్భంగా ఇదే పద్ధతి కొనసాగితే సిపిఎం ఆధ్వర్యంలో భారీ పోరాటాలకు సిద్ధమవుతానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరిగిరి మురళి ,ఎస్ తిరుపాలు, సిరిగిరి భాస్కర్ ,అనుగోజు ఈశ్వరమ భూపతి సురేష్ కళ్యాణ రామకృష్ణ కళ్యాణ మారయ్య గరుగుల రమణ ఓర్సు రాధా వీర్ల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

### - ప్రజలందరూ రాజ్యాంగ హక్కులపై అవగాహనా కల్గి ఉండాలి - రాజ్యాంగ రక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం - యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి

గజ్వేల్ ప్రతినిధి,ఏప్రిల్ 06,(తెలంగాణ పత్రిక): రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి అన్నారు. ఆదివారం జగదేవపూర్ మండలం పీర్లపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ- మనందరి బాధ్యత ,దేశ ప్రజలందరూ భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరుతూ జగదేవపూర్ మండలంలోని పీర్లపల్లి జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ అనే నినాదంతో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను ఉద్దేశించి ఆంక్షా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే ,రాహుల్ గాంధీ పిలుపుమేరకు జై బాపు ,జై భీమ్ ,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభించామన్నారు. ఈ పాదయాత్ర ప్రధాన ఉద్దేశం దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న దమనకాండ కు వ్యతిరేకంగా, దేశంలో మనుధర్మాన్ని ,చాతుర్వర్ణ వ్యవస్థను అమలు చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ,రిజర్వేషన్లు కాపాడుకోవడం కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడం కోసం ,రాజ్యాంగ ఫలాలను బడుగు బలహీన వర్గాలకు ప్రజలను చైతన్యవంతం చేస్తూ ,గ్రామ గ్రామాన పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం



రాజ్యాంగాన్ని అస్థిరపరిచి ,రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర పన్నుతుందన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని ,మనుధర్మ శాస్త్రాన్ని దేశంలో అమలు చేయాలని కుటిల ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు. దీనిని తిప్పి కొట్టడం కోసమే ప్రజలను చైతన్యం చేయడం కోసమే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపువేరకు పాదయాత్రలుకొనసాగిస్తున్నా న్నారు. ఈ కార్యక్రమంలో ఆంక్షా రెడ్డితో పాటు గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచారానికి అడ్డాగా మెదక్ వైష్ణవి లాడ్జి..!?

### - పోలీసులకు సమాచారం ఇచ్చిన ప్రగతిశీల యువజన సంఘం నాయకులు

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 06, (తెలంగాణ పత్రిక):మెదక్ పట్టణంలో ఉన్న వైష్ణవి లాడ్జ్ వ్యభిచారానికి అడ్డాగా మారిందని ఇటీవల పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెదక్ లో వ్యభిచారం జరుగుతుందని నియంత్రించాలని కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో పోలీసులకు గతంలో కూడా వినతి పత్రాలు ఇచ్చామని, దానిలో భాగంగానే ఆదివారం వైష్ణవి లాడ్జిలోకి మహిళలు వెళ్లడాన్ని గుర్తించిన ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా కన్వీనర్ సిహెచ్ నిరంజన్ పోలీసులకు సమాచారం ఇవ్వగా, మెదక్ పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోగా, కొంతమంది మహిళలు తప్పించుకొని పారిపోయారు. చివరికి ఒక మహిళ, మరో వ్యక్తి దొరికాడు. పోలీసులు వారిని స్టేషన్ తీసుకొని విచారిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా వైష్ణవి లాడ్జి నిర్వహిస్తున్నారని, అదే విధంగా ఇది వ్యభిచారానికి అడ్డాగా మారిందని తక్షణమే వైష్ణవి లాడ్జ్ సీజ్ చేసి నిర్వాహకుడి పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం మెదక్ జిల్లా కన్వీనర్ సిహెచ్ నిరంజన్ డిమాండ్ చేశారు.




# దేశంలో తిరుగులేని శక్తిగా బీజేపీ

### - మోడీ సాహసోపేత నిర్ణయాలతో దేశం సుభిక్షం- ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



వర్గల్, ఏప్రిల్ 06, (తెలంగాణ పత్రిక):ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించినట్లు వర్గల్ మండల శాఖ అధ్యక్షులు టేకులపల్లి బాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్గల్ మండల కేంద్రంలో బీజేపీ జెండా ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి, ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 తేదీ 1980లో బీజేపీ ఆవిర్భవించగా, జనసంఘ్, రాష్ట్రీయ స్వయం సేవక్ అసలు మూలాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా హిందూ సాంస్కృతిక, సాంప్రదాయాల పరిరక్షణ, దృఢమైన జాతీయ రక్షణ భావజాలం, మెజారిటీ హిందూ వర్గాల ఐక్యత, జాతీయ సమైక్యత లక్ష్యంగా బీజేపీ పని చేస్తుందని తెలిపారు. అయితే అధికారం తమ లక్ష్యం కాదని, దేశ ప్రజలపై హిందూయేతరుల దాడిని తిప్పి కొట్టడమే ధ్యేయమని చెప్పారు. అటల్ బిహారీ వాజ్ పేయి, ఎల్కే అద్వానీ లక్ష్యాలు, ఆశయాలు, ఆకాంక్షను పునికి పుచ్చుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. కేవలం మూడు పార్లమెంటు స్థానాల నుండి ప్రస్థానం ప్రారంభించిన బీజేపీ మూడవ పర్యాయం ఢిల్లీలో అధికారం చేపట్టి పేద, బడుగు, బలహీన, మైనార్టీ, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రోత్సాహకర విధానం, కఠిన చర్యలతో దేశం సుభిక్షంగా, ప్రశాంతంగా ఉందని అన్నారు. అయితే రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీరామ్ శ్రీకాంత్, నేతలు మణికంఠ, బద్రీనాథ్, వెంకటేష్, బుచ్చిరెడ్డి, నాగరాజు, యశ్వంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సాయి, సంపత్, రాజు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసిన ప్రతి బీజేపీ కార్యకర్తకి బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### - గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్- ఘనంగా భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 06,(తెలంగాణ పత్రిక):దేశానికి దేశభక్తి కలిగిన, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఉన్న పార్టీ ఉండాలని శామ్ ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ ఏర్పాటు చేశారని గజ్వేల్ బీజేపీ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నారు. ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ పెట్టి ప్రజాస్వామికవాదులపైన, దేశభక్తికలిగిన నాయకులపైన హింసప్రయోగించి జైళ్లలో పెట్టారన్నారు. నియంతృత్వపు కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు జనతా పార్టీ ఏర్పాటు చేస్తే, యావత్ ప్రజానీకం జనతా పార్టీని ఆశీర్వదించారని అన్నారు. కానీ సంకీర్ణ పార్టీలతో కాకుండా ఉండాలని భావించి భారతీయ జనతా పార్టీని 1980 ఏప్రిల్ 6న పార్టీని ఏర్పాటు చేసారన్నారు . మచ్చలేని, దేశప్రజలు ప్రేమించే వాజిపేయిని అధ్యక్షునిగా నియమించుకున్నారని తెలిపారు. ఆనాటినుండి ఎన్నో ఎత్తు-పల్లాలను చూసి, ఎన్నో అవమానాలు భరించిన బీజేపీ, దేశప్రజల ఆశీర్వాదం పొంది 2014లో మోదీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ పదేళ్లలో సుపరిపాలన అందించడమే కాకుండా, దేశ ప్రజల ఆత్మగౌరవం పెంచిన పార్టీ భారతీయ



జనతా పార్టీ, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. ఇంకా పార్టీ ఎదగాలని అన్ని స్థాయిల్లో ప్రజల ప్రేమను పొంది, విజయాలు సాధించాలని కోరుతూ, పార్టీ నాయకులకు, ఆయన కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# ఘనంగా కైలాస ప్రభాకర్ జన్మదిన వేడుకలు

### - లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానవద్ద అల్పాహారం పంపిణీ - ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ చౌరస్తాలో పులిహోర పంపిణీ





గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 06,(తెలంగాణ పత్రిక):ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు కైలాస ప్రభాకర్ జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ దవాఖానవద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం బ్రెడ్, పంపిణీ చేశారు. అనంతరం ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, తాజా మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు ఎన్నీ సంతోష్ మాట్లాడుతూ ఆర్యవైశ్య నాయకులు సమాజ సేవకుడు కైలాస ప్రభాకర్ జన్మదినం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, కైలాస ప్రభాకర్ వ్యాపారంలో రాణిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్ గుడాల రాధాకృష్ణ, అయిత సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, దొంతుల సత్యనారాయణ, కొమరవెల్లి ప్రవీణ్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, కైలాస ప్రశాంత్, నోముల మహేందర్, దూబకుంట ప్రభాకర్, ఉప్పల చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

# కమనీయం.. సీతారాముల కళ్యాణం..

### - కనుల పండువగా దుద్దెడలో సీతారాముల కళ్యాణం

కొండపాక, ఏప్రిల్ 06,(తెలంగాణ పత్రిక): కమనీయం రమణీయం సీతారాముల కళ్యాణం అంటూ భక్తుల జయ జయ ధ్వనాల మధ్య జై శ్రీ రామ్ నామస్మరణల మధ్య సీతారాముల కళ్యాణం కనుల పండుగగా సాగింది. కొండపాక మండలం దుద్దెడలోని గడి మైసమ్మ వద్ద శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కీ.శే.గొల్లపల్లి రామచంద్రమూర్తి కుమారులు గొల్లపల్లి రమేశ్ కుమార్ శర్మ ,సోదరులు రఘురామ శర్మ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణ స్థలంలో శ్రీ రామ నవమి వేళ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నర్ర రాఘవ రెడ్డి, స్వయంభూ శంభు దేవాలయం ట్రస్ట్ చైర్మన్ మంచాలశ్రీనివాస్, తాజా మాజీ గ్రామ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్, మాజీ సర్పంచి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, ట్రస్టు సభ్యులు పెద్ది కుమార్, గోనె శ్రీనివాస్, నారా దేశాయిరెడ్డి, మాజీ ఎంపిటిసి గురజాడ బాలాజీ దోమల ఎల్లం పంతులు శ్రీనివాస్ శర్మ పిల్లి నాగరాజు, భజరంగ్ యూత్ సభ్యులు మహేందర్ రెడ్డి, గొడుగురాజు ,రాకేష్, బాబు, మాధవరెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు




వేములవాడ,ఏప్రిల్,6, తెలంగాణ పత్రిక. ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బిజెపి పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలంగాణ చౌక్ లో ఘనంగా పార్టీ జెండా ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు దేశ మరియు ప్రపంచ లోనే అతిపెద్ద కార్యకర్తలు కలిగిన పార్టీగా బిజెపి ఎదిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈరోజు పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జరుపుకోవడం ఆనందదాయకమని తెలియజేశారు అల్లాడి రమేష్ మాట్లాడుతూ బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజక వర్గ మరియు రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సంటి మహేష్, రేగుల రాజు ,పట్టణ ఉపాధ్యక్షులు ఆనం నరసయ్య, కార్యక్రమం కన్వీనర్ బుర్ర మహేష్ గౌడ్ ,తడుక రాజు, రేగుల సంతోష్ బాబు,శ్రీకాంత్ ,శంకర్ లక్ష్మిరాజు, వైభవ్ బాలరాజు, బండ మల్లేశం ఏ రెడ్డి రాజిరెడ్డి, చార ,బూతు అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాల్గొండలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం...




మల్లాపూర్ ఏప్రిల్ 06 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వా ల్గొండ గ్రామంలో స్వస్తిశ్రీ విశ్వవసు నామ సంవత్సరం ఉదయం 11:30 నిమిషములకు పుష్యమి నక్షత్ర యుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా చలవ పందిరీలు వేశారు. త్రాగునీరు అందుబాటులో ఉంచారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ యువకులు మహిళలు పిల్లలు పాల్గొన్నారు

# ప్రభుత్వ విప్ కి వినతి పత్రం ఇచ్చిన ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం




వేములవాడ,ఏప్రిల్,6, తెలంగాణ పత్రిక. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది.శ్రీనివాస్ కి ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం,తెలంగాణ మధ్యాహ్న భోజన పతకం వర్కర్స్ యూనియన్ సమస్యలపైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిపేస్టోలో పది వేల రూపాయల జీతాన్ని ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదని తెలిపిన వెంటనే.ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి తో మాట్లాడి తొందరగానే మీ సమస్య పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది. మధ్యాహ్న భోజన కార్మిక సంగం జిల్లా నాయకత్వానికి హామీ ఇవ్వడం జరిగింది.పెండింగ్ జీతాలు,పెండింగ్ బిల్లులు చెల్లించాలని వెంటనే డీఈవో తో మాట్లాడడం జరిగింది.మధ్యాహ్న భోజన కార్మికులకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత,ఇన్సూరెన్స్ సౌకర్యం, పిఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యం,60 సంవత్సరాలు దాటిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ గా 2 లక్షలు ఇవ్వాలని,పెన్షన్ 5 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మిడ్ డే మీల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం.లక్ష్మన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు,బీరెడ్డి.లక్ష్మీ, నర్సవ్వ, పుష్పలత,లింగంపల్లి లక్ష్మి, పల్లె బాలలక్ష్మీ,పల్లె.మహేశ్వరి,రజిత,శంకరవ్వ తదితరులు పాల్గొన్నారు.

# రేగుంట గ్రామంలో ముందస్తు బడిబాట..




మల్లాపూర్ ఏప్రిల్ 6 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో ముందస్తు బడిబాట లో బాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రేగుంట ప్రధానోపాధ్యాయులు డి.శంకర్ బాబు మరియు ఉపాధ్యాయులు జి.నర్సింగరావు,పి.అనిల్, ఎం.రాజరత్నం, డి.గోవర్ధన్,పి.శైలజ, అంగన్వాడీ కార్యకర్తలు రాజమ్మ , శోభ లు ఇంటి ఇంటికి వెళ్ళి పిల్లల అడ్మిషన్ నమోదు కోరకు సహకరించాలని కోరారు . ప్రధానోపాధ్యాయులు శంకర్ బాబు మాట్లాడుతూ మన రేగుంట పాఠశాలలో పిల్లలకు ఏ ఎక్స్ ఎల్ -ఏ ఐ-ఎఫ్ ఎల్ ఎన్ లో బాగంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ద్వారా పిల్లలకు నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం లో విద్యా అందుతుందని,మన ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడం వలన మన ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చెందుతుంది అని అన్నారు .పిల్లల తల్లి తండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు వచ్చే సదుపాయాల గురించి వివరించి మీ పిల్లలను రేగుంట ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటిఇంటికి తిరిగి అడ్మిషన్ నమోదు కోరకు సహకరించాలని కోరారు

# వెంకటరావుపేట హనుమాన్ గణేష్ భక్త మండలి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు




మల్లాపూర్ ఏప్రిల్ 06 2025 (తెలంగాణ పత్రిక) మా ల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని వెంకటరావుపేట్ హనుమాన్ గణేష్ భక్త మండలి ఆధ్వర్యంలో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఊరేగింపు కార్యక్రమంలో హనుమాన్ స్వాములు భజనలు చేస్తూ పాటలు పాడుతూ వాడ వాడ తిరుగుతూ శ్రీరామ నామంతో భక్తితో వాడ వాడలో తిరిగారు. భక్తులు హనుమాన్ మాలధార స్వాములకు మంగళహారతులతో స్వాగతం పలికి దీవెనలు అందుకున్నారు.హనుమాన్ దేవస్థానంలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు, యువకులు, పిల్లలు, గ్రామ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ చే గ్రామీణ అవార్డు అందుకున్న మెండె శ్రీనివాస్

మల్లాపూర్ ఏప్రిల్ 06 2025 (తెలంగాణ పత్రిక).. తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిస్ను దేవ్ వర్మ చేతుల మీదుగా నిరటి రోబో ఆవిష్కర్త డా మెండె శ్రీనివాస అవార్ట్ అందుకున్నారు.ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామీణ శాస్త్రేత్తల ఆవిష్కరణ లను మరింత ముందుకు తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేస్తామ్నారు.. అలాగే అద్భుతమైన మేధస్సు గల వారు వున్నారు అని కొనియాడారు.గ్రామాల్లో నే అనేక విషయాలు దాగి ఉన్నాయన్నారు. మీడియా శ్రీనివాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రథమ పౌరులు అయిన గవర్నర్ చే ఈ అవార్డును అందుకోవడం అనందగా వుందన్నారు.నిరటీ రోబో వ్యవసాయం తో పాటు ఇంటికి చాల మంది వాడుతున్నారని అందరికీ చేరాలన్నేదే తన ఆశయం అని అన్నారు..ఏకలవ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగయ్య తో



పాటు పల్లె సృజన వ్యవస్థాపకులు బ్రిగేడేయర్ గణేశం లు పాల్గోన్నారు.

# సిర్పూర్‌లో వైభవంగా సీతారాముల కళ్యాణం

మల్లాపూర్ ఏప్రిల్ 6 25 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం సిరి పూర్ గ్రామం లో శ్రీ రామనవమి సందర్భంగా స్వామి వారిని లిమల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి దర్శించుకున్నారు. శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. వారితో పాటు జిల్లా కిసాన్ సెల్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పోగుల నారాయణ, గంగారాం,మామిడల శ్రీనివాస్,గాజుల రంజిత్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 06.మండల పరిధిలోని కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామాలలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల ఉపాధ్యక్షులు గన్ను సంజీవ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బండారి సంపత్ లు జెండా ఆవిష్కరణ గావించి భారత్ మాతాకీ జై, నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని అన్నారు. మండల, గ్రామ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భక్తు శ్రీనివాస్, బండారి రాజు, బండారి ప్రశాంత్, భక్తు ఆంజనేయులు, భక్తు బిల్లు కుమార్, బండారి అనిల్, భక్తు సారయ్య, భక్తు లచ్చయ్య, బండారి శివశంకర్, బండారి



కొమురయ్య, భక్తు మల్లయ్య బండారి నరేందర్, బండారి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాల్లాపూర్‌లో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ

మల్లాపూర్ ఏప్రిల్ 6 2025 తెలంగాణ పత్రిక మల్లాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూతు అధ్యక్షులు మరియు శక్తి కేంద్రం ఇన్చార్జిలకు, నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు బిజెపిని ఆదరించి అఖండ విజయాలు అందిస్తున్న దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు అలాగే ఒకప్పుడు రెండు సీట్లతో ప్రస్థానం ప్రారంభించిన బిజెపి ఇప్పుడు దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీకి అవతరించింది దీనికి మూల కారణం సైదాంతిక నిబంధనలతో పనిచేసే కార్యకర్తలే సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వారి బిజెపి నాయకులని కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.



# నర్మాలలో ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఒరగంటి నర్సింలు ఆధ్వర్యంలో ఆదివారం రోజున నర్మాల గ్రామంలోని చౌక ధర దుకాణం లో పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ఉగాది రంజాన్ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ఉన్న నిరుపేదలందరికీ సన్నబియ్యం ఉచిత పంపిణీ చేయడం పట్ల మా గ్రామం తరపున రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి గంభీరావుపేట మండల అధ్యక్షులు యండి హమీద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారుఇట్టి



కార్యక్రమంలో ఒరగంటి నర్సింలుతో పాటు ఉపాధ్యక్షులు, రావుల మహేందర్, ఏఎంసి డైరెక్టర్, గెరిగంటి రాజనర్సు, ఫాక్స్ డైరెక్టర్ పురం రాజేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు రాజబోయిన లచ్చయ్య, ఆర్ నాగయ్య, చాత్రబోయిన బాలయ్య, చాత్రబోయిన చిన్న మల్లయ్య, ఎడబోయిన రాజు, మరియు లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పట్టు వస్త్రాలు సమర్పించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి దంపతులు



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6:లోక కళ్యాణార్థమై స్థానిక వావిలాల పల్లిలోని గుండు హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహింపబడుతున్న శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలకు ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ రాష్ట్ర విద్యారంగా మార్గదర్శకులు "అల్ఫోర్స్" డా.వి. నరేందర్ రెడ్డి సతిసమేతంగా ఆలయ కమిటీ సభ్యులకు స్వామివారి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాసర్ల మధుకర్ రెడ్డి ఉపాధ్యక్షుడు తుమ్మల రవీందర్ రెడ్డి సంపత్ రెడ్డి కిషన్ రావు శివకుమార్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఎం రవీందర్ రెడ్డి బి మహేందర్ రెడ్డి సంజీవరావు మునీందర్ మునిందర్ రాంచందర్ రెడ్డి మాధవరెడ్డి వెంకటేశ్వరరావు మాజీ కార్పొరేటర్ భూమా గౌడ్ వీర దేవేందర్ పటేల్ డాక్టర్ కిరణ్ డాక్టర్ రాజిరెడ్డి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు..

# రాజన్న ఆలయంలో సీతారాముల వారి కళ్యాణం



**- అర్ధనారీశ్వరుడిని మనువాడిన జోగినిలు.**
**- పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**
**- వేలాదిగా తరలివచ్చిన భక్తులు, హిజ్రాలు, జోగినులు.**

వేములవాడ,ఏప్రిల్,6, తెలంగాణ పత్రిక. దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయము 11:55 గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన శ్రీ సీత రామచంద్ర స్వామి వార్ల దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. క్రతువును ఆలయ అర్చకుల ఈశ్వరి గారి సురేష్, చంద్రగిరి శరత్, గోపన్న గారి చందు, గణేష్ ,రాజు, గార్షకుర్తి శ్రీధర్ ల బృందం చేతుల మీదుగా నిర్వహించగా రాచకొండ భాను , అనురాధ దంపతులు కన్యదాతలు గా వ్యవహరించారు . వేడుకల్లో భాగంగా అనంతరం పూర్ణాహుతి నిర్వహించి, సాయంత్రం రథోత్సవం, రాత్రి డోల ఉత్సవం, నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, జోగినులు. శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను తిలికించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు



తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా వేసవి నేపథ్యంలో త్రాగునీరు, మజ్జిగ, అరటి పండ్లు, అందజేశారు. కళ్యాణం అనంతరం ఆలయ పార్కింగ్ ప్రదేశంలో దేవస్థానం తరఫున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేడుకలకు మొత్తం 50 వేల మంది భక్తులు హాజరైనట్లు ఆలయ ఈవో వినోద్ తెలిపారు. అర్ధనారీశ్వరుడిని మనవాడిన జోగినిలు.వేములవాడ రాజన్న ఆలయంలో ప్రతి ఏటా ఎంతో వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకల సందర్భంగా జోగినీలు హిజ్రాలు రాజన్నను మనువాడడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయంలో జరిగిన వేడుకల సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ పరమ శివుడిని వరుడుగా భావించి మంగళసూత్రం ధరించి వివాహమాడారు. ఒకరిపై ఒకరు తలంబ్రాలు చల్లుకొని భక్తి పరవశ్యంలో మునిగి తేలారు. దేశంలో ఎక్కడలేని విధంగా అర్ధనారీశ్వరుని తమలో సగంగా భావించి హిజ్రాలు, జోగినిలు, పెళ్లి చేసుకోవడం రాజన్న ఆలయంలో ఆనవాయితీగా అరుదైన దృశ్యం. దీంతో కళ్యాణానికి వచ్చిన భక్తులందరూ హిజ్రాలు జోగినీలు పెళ్లి వేడుకలను తిలకించేందుకు అమిత శక్తి చూపారు. మొత్తం కళ్యాణ వేడుకల్లో హిజ్రాలు, జోగినిల కళ్యాణ%శీ% స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్.వేడుకల్లో



భాగంగా ప్రతి ఏడాది వలె ఈ ఏడాది సైతం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మున్సిపల్ కార్యాలయం తరఫున కమిషనర్ అన్వేష్ కార్యాలయ అధికారులు , సిబ్బందితో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించారు. అట్లాగే కేంద్ర ప్రభుత్వం తరఫున కేంద్రమంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆదేశాల మేరకు స్థానిక బిజెపి నాయకులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# యునిమోని ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6శ్రీ రామ నవమి సందర్భంగా కోరుట్ల పట్టణంలో గల రామాలయం వద్ద యునిమోని ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేసి భక్తులకు చల్లని నీళ్లు అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ కోడిపెల్లి నరేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

భీమరం ఏప్రిల్,6 తెలంగాణ పత్రిక. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భీమరం చౌరస్తాలో ఘనంగా పార్టీ జెండా ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకోవడం. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు దేశ మరియు ప్రపంచంలోనే అతిపెద్ద కార్యకర్తలు కలిగిన పార్టీగా బిజెపి ఎదిగిందని తెలియజేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమని తెలియజేశారు బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజక వర్గ మరియు రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల



అధ్యక్షులుముంజశ్రీనివాస్,బూత్అధ్యక్షులుబద్దంజలపతిరెడ్డి,కార్యకర్తలురంజిత్,సతీష్,మనోజ్,శివ,రఘు,రాజు,రాజశేఖర్,విజయ్,రవితేజ, మణిదీప్,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6:సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్ చింతలపల్లి జనార్ధన్ రెడ్డి సిద్దిపేట జిల్లా బార్ అసోషియేషన్ అధ్యక్షులు గా ఎన్నికైనందున ఆదివారం కరీంనగర్ లోని గణేష్ నగర్ లో ఆయన స్నేహితులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగాఅధ్యక్షులు జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న న్యాయ వాదుల సమస్యల పరిష్కారం కోసం,కోర్టుల సముదాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా మరియు న్యాయ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయించడం కోసం కృషి చేస్తానని అలాగే న్యాయవాదుల రక్షణ కోసం చట్టం తేవడం కోసం,హౌసింగ్ సొసైటీ ద్వారా ఇండ్ల నిర్మాణం కోసం,జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇప్పించడం కోసం తన వంతు కృషి చేయనున్నట్లు జనార్ధన్ రెడ్డి తెలిపారు.సన్మానించిన వారిలో జనార్ధన్ రెడ్డి స్నేహితులు



ముస్కు మహేందర్ రెడ్డి అడ్వకేట్ బోనగిరి మహేందర్,నిషాని రాజేందర్,కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్,న్యాలపట్ల రాజు,బూడిద సదాశివ,పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కన్నుల పండుగలా సీతారాముల కళ్యాణం





కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6:కరీంనగర్ లోని కట్టరాంపూర్ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. వేడుకల్లో భాగంగా ఉదయము 11:55 గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన శ్రీ సీత రామచంద్ర స్వామి వార్ల దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. క్రతువును ఆలయ ప్రధాన అర్చకులు రవి శర్మ, సుగుణాకర్ ఆచార్యులు చేతుల మీదుగా నిర్వహించరు.ఈ ఓ వెంకటాచారి దంపతులు కన్యదాతలు గా వ్యవహరించారు .శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను తిలికించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈ ఓ అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. కళ్యాణం అనంతరం మూల జైపాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో మార్పులకు శ్రీకారం...

**- తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా బండారి రమేష్ నియామకం**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6 :కాంగ్రెస్ పార్టీలో మార్పులకు పార్టీ జిల్లా అధిష్టానం శ్రీకారం చుట్టింది. పార్టీని మరింత బలోపేతం చేయడం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం కోసం జిల్లా అధిష్టానం ఈ చర్యలకు ఉపక్రమించింది. పార్టీలో యువతకు అవకాశాలు ఇస్తూనే పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకుల సేవలను గుర్తిస్తూ వారికి జిల్లా పార్టీ కార్యవర్గం లో సముచిత స్థానం కల్పించాలన్నదే ఇందుకు కారణమని పార్టీ అధిష్టానం పేర్కొన్నది.అందులో భాగంగానే తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పోలంపల్లి మాజీ ఎంపీటీసీ బండారి రమేష్ ను పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియమించారు. ఈ మేరకు ఆదివారం పోలంపల్లి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలకు హాజరైన సందర్భంగా రమేష్ కు ఆయన నియామక పత్రం అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడుగా నూతనంగా నియామకమైన బండారు రమేష్ ను అభినందిస్తూ మండలంలో పార్టీ పటిష్టతకు, పార్టీ శ్రేణుల్లో ఐక్యతకు పాటుపడాలని, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటి నుంచే కష్టపడి పని చేయాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షునిగా కొనసాగిన మోరపల్లి



రమణారెడ్డి సేవలను గుర్తిస్తూ జిల్లా పార్టీలో బాధ్యతలు అప్పగిస్తామని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. పార్టీలో జవసత్వాలు నింపడం కోసం యువతకు అవకాశాలు కల్పిస్తామని, గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇక నుంచి యువతకు పార్టీలో బాధ్యతలు అప్పగిస్తామని కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బొడిగె కొండయ్య, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, భూదారపు శ్రీనివాస్, సిరిగిరి రంగారావు, గుంటి మల్లేశం, రెడ్డిగాని రాజు, కొత్తపల్లి వినోద్, డి సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా...

**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అన్నారు ఆదివారం రోజున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు కమలాకర్ శర్మ, అజయ్ శర్మ వీరికి వేదోక్త ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగుల సత్యనారాయణ గౌడ్ ఆలయ అభివృద్ధి కోసం 51 వేల రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అంజనేయస్వామి ఈ వీరాంజనేయ స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. ఎంతో చారిత్రక వైభవం కలిగిన ఈ దేవాలయం గత పాలకుల వల్ల ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురైందని అన్నా



రు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి, ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సుధాకర్ శర్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మణిదీప్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్ రెడ్డి,రాచర్ల వెంకట్, అనుప వెంకటేష్, పత్తేం ఆంజనేయులు,వడ్ల ఆంజనేయులు, వడ్ల శ్రీనివాస్, కమ్మరి కేశవులు,కొమ్ము చంద్రం, పాతూరి రాజీ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం కార్యాలయం కమల నిలయంలో పార్టీ జెండా ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో నాయకులు దురిశెట్టి మమత, మ్యాకల లక్ష్మి, పవన్ సింగ్ సింగం పద్మ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీదే తుది నిర్ణయమని పీసీసీ చెప్పడం సిగ్గుచేటు

- రబ్బర్ స్టాంప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీదే తుది నిర్ణయమని పీసీసీ చెప్పడం సిగ్గుచేటు
- సచివాలయంలో ఏఐసీసీ ఇంచార్జీ రివ్యూ చేయడమా?
- తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది
- తెలంగాణ సొమ్మును దోచుకుని ఢిల్లీకి కప్పం కడుతున్నారు
- అవినీతి కాంగ్రెస్ పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది
- కాంగ్రెస్ సర్కార్ పై నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రబ్బర్ స్టాంప్ లా మారారని మండిపడ్డారు. సచివాలయం నుండి ఏఐసీసీ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ మంత్రుల కమిటీతో రివ్యూ చేయడమేందని ప్రశ్నించారు. మంత్రివర్గ విస్తరణ విషయంలో ఏఐసీసీ అధిష్టానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షులు చెప్పడం సిగ్గ చేటన్నారు. "రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరుండాలి? ఎవరు వద్దు? ఎవరికి చోటు కల్పించాలనేది ముఖ్యమంత్రి విచక్షణాధికారం. కానీ ఏఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించడమేంది? సచివాలయంలో కాంగ్రెస్ నేత రివ్యూ చేయడమేంది? తెలంగాణలో పాలన భ్రష్టు పట్టిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?" మండిపడ్డారు.బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బండి సంజయ్ తొలుత తన నివాసంలో, ఆ తరువాత కరీంనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. దేశ ప్రజలకు, కార్యకర్తలందరికీ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. 45 ఏళ్లుగా బీజేపీ అనేక ఒడిదొడుకులు, అవమానాలను అధిగమించిన పార్టీ బీజేపీ. వేలాది మంది కార్యకర్తల బలిదానాలు, లక్షలాది మంది పోరాటాలతో అధికారంలోకి వచ్చిన పార్టీ బీజేపీ. జాతీయ భావజాలం, సిద్ధాంత బలమే బీజేపీ ఈ స్థాయికి చేరింది. 2019లోనే బీజేపీ 18 కోట్ల సభ్యత్వంతో ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించింది. 16 రాష్ట్రాల్లో సొంతంగా, 6 రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తున్నం.వాజ్ పేయి ఆధ్వర్యంలో ప్రోక్రాన్ అణుపరీక్షలతో దేశ సత్తా చాటినం.స్వర్ణ చతుర్భుజీ పేరుతో జాతీయ రహదారులను విస్తరించిన ఘనత బీజేపీదే. చిట్టచివరి వ్యక్తులకు సంక్షేమ ఫలాలు అందించాలన్న దీన్ దయాళ్ ఆశయాలను కొనసాగిస్తున్నాం.మోదీ పాలనలో భారత్ ఆర్థిక ప్రగతిలో అద్భుత ఫలితాలను కనబరుస్తోంది. అభివృద్ధి, సంక్షేమంలో దేశం దూసుకుపోతోంది. కేంద్ర సంక్షేమ పథకాలను పూర్తిగా తెలంగాణలో అమలు చేయడం లేదు.అన్ని రాష్ట్రాలను సమాన దృక్పథంతో చూస్తూ అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం మోదీదే.రేషన్ షాపుల వద్ద ప్రజలకు ఇచ్చేది మోదీ బియ్యమే. కిలోకు రూ.37 లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం మోదీదే. సన్న బియ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం భరించేది రూ.10 లే. అట్లాంటప్పుడు రేషన్ షాపుల వద్ద ప్రధాని ఫోటో ఎందుకు పెట్టకూడదు?. రూ.10లకు కిలో సన్నబియ్యం ఎక్కడైనా వస్తాయా?. ఆ విషయాన్ని తెలుసుకుని మంత్రులు, కాంగ్రెస్ నేతలు మాట్లాడితే మంచిది. బీజేపీ కార్యకర్తలారా....గ్రామగ్రామాన తిరిగి ప్రజలకు రేషన్ బియ్యంపై వాస్తవాలు వివరించండి. వడ్ల కొనుగోలు నుండి బియ్యం దాకా ప్రతిపైసా కేంద్రమే చెల్లిస్తోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ ఎవరు చెల్లిస్తున్నారో చెప్పాలి.తెలంగాణలో కాంగ్రెస్ పాలన భ్రష్టు పట్టింది. 6 గ్యారంటీలకు దిక్కులేకుండా పోయింది. ముఖ్యమంత్రి రబ్బర్ స్టాంప్ లా మారారు. జన్ పథ్, గాంధీభవన్ ద్వారా పాలనను కొనసాగిస్తున్నారు. మంత్రివర్గంలో ఎవరుండాలనేది కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందనడం విడ్డూరం. మంత్రివర్గ విస్తరణ సీఎం విచక్షణాధికారం. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయిస్తుందని పీసీసీ అధ్యక్షులు చెప్పడం సిగ్గ చేటు. తెలంగాణను దోచుకుని ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతున్నారు. పాలనపై సీఎంకు పట్టులేకుండా పోయింది.హెచ్ సీయూ భూముల వ్యవహారమే ఇందుకు కారణం. కాంగ్రెస్ అవినీతి పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటై మజ్లిస్ ను గెలిపించాలనుకుంటన్నయ్. హైదరాబాద్ ను మజ్లిస్ కు అప్పగించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయి. దేశ ద్రోహ పార్టీ మజ్లిస్...దేశభక్తి పార్టీ బీజేపీ. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేశద్రోహ పార్టీకి, దేశభక్తి పార్టీకి మధ్య జరుగుతున్న ఎన్నికలివి. ఎవరి పక్షాన నిలబడి ఓటేస్తారో...హైదరాబాద్ కార్పొరేటర్లు, ఓటర్లు ఆలోచించాలి. సిద్ధాంతం కోసం పనిచేసే బీజేపీ అభ్యర్థి గౌతంరావు గెలుస్తారనే నమ్మకం ఉంది. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నడో కుమ్మక్కైనయ్. చెన్నయ్ లో డీలిమిటేషన్ మీటింగ్ కు రెండు పార్టీలు కలిసే హాజరైనయ్. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రెండు పార్టీలు కలిసే ఓటేసినయ్ అని అన్నారు

## నర్మాలలో ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఒరగంటి నర్సింలు ఆధ్వర్యంలో ఆదివారం రోజున నర్మాల గ్రామంలోని చౌక ధర దుకాణం లో పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో ఉగాది రంజాన్ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ఉన్న నిరుపేదలందరికీ సన్నబియ్యం ఉచిత పంపిణీ చేయడం పట్ల మా గ్రామం తరపున రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి గంభీరావుపేట మండల అధ్యక్షులు యండి హమీద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారుఇట్టి కార్యక్రమంలో ఒరగంటి నర్సింలుతొ పాటు ఉపాధ్యక్షులు, రావుల మహేందర్, ఏఎంసి డైరెక్టర్, గెరిగంటి రాజనర్సు, ఫాక్స్ డైరెక్టర్ పురం రాజేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు రాజబోయిన లచ్చయ్య, ఆర్ నాగయ్య, చాత్రబోయిన బాలయ్య, చాత్రబోయిన చిన్న మల్లయ్య, ఎడబోయిన రాజు, మరియు లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి మండలంలో సన్నబియ్యం పంపిణి



భీమరం-మేడిపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6 వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డీ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రం లో సన్న బియ్యం పంపిణి ప్రారంభం చేయడం జరిగింది వారు మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణి ద్వారా పేదలకు ఎంతో లబ్ది చేకూరుతుంది అని అన్నారు.. ఈ చరిత్రాత్మక పథకం ప్రవేశ పెట్టిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ .మన వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు ...ఈ కార్యక్రమంలొ .. మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ ఎస్సి సెల్ అధ్యక్షులు మేధారి లాజర్ మర్కెట్ కమిటి డైరెక్టర్ బలగం రాజేష్ సీనియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య. అంకం ప్రభాకర్ మార్గం నర్స రెడ్డీ డోనిపాల శంకర్ ..యూత్ కాంగ్రెస్ నాయకులు మార్గం నవీన్ మ్యాకల రాజు రేషన్ డీలర్స్ కమాటం మాధవి గ్రామ ప్రజలు గ్రామ పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది ...

## వైభవంగా పటేల్ నాగ సేవ సమితి, పరమత్మూల ఏకనామాలు



మల్లాపూర్ ఏప్రిల్ 06 2025 (తెలంగాణ పత్రిక) మండలంలోని సాతారం గ్రామంలో గున్నాల గంగు గంగారారామ్ ఇంటిలో హబ్సిపూర్ లో వెలిసిన సర్వ దేవతల దేవుళ్ళ దేవాలయం వారి నాగ సేవ సమితి వ్యవస్థాపకులు ముస్కూరి పద్మావతి - రాజేశ్వర్ రెడ్డి పటేల్ ఆధ్వర్యంలో నాగసేవ సమితి వారు 29వ ఏక నామ కార్యక్రమాము నాగేంద్ర స్వామి నమః, నమః శివాయ నమః, పద్మమ్మ నమః, అల్లా యేసు నమః, ఆదిలక్ష్మి నమః, విష్ణు లక్ష్మీ నమః, పటేలాయా నమః,పరమాత్మ నమః అంటూ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పుష్ప, రవి మాట్లాడుతూ దైవ రూపంలో ఉన్న పటేల్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పటేల్ ఆశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రతి వారి బాధలను పాలు పంచుకుంటూ వారికి ధైర్యాన్ని ఇస్తూ వ్యవస్థను ముందుకు సాగించాలని సూచించారు. నాగ సేవ సమితి ఆధ్వర్యంలో ఈ మే 27న నాగవ్రతం జగిత్యాల జిల్లా తక్కల్లపల్లి నుండి నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని, ప్రతి భక్తుడు తనవెంట పదకొండు భక్తులను తీసుకొని సమయపాలన పాటించాలని కోరారు. అనంతరం భక్తులు శివతాండవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగ సేవ సమితి కార్యవర్గ సభ్యులు పుష్ప, రవి, సురేందర్ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెంబట్లలో కన్నుల పండువగా సీతారాముల కల్యాణం..







**- భారీగా తరలివచ్చిన భక్తులు**

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్ 6 సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోనీ ప్రముఖ పుణ్యక్షేత్రం దుబ్బరాజన్న ఆలయ ప్రాంగణంలోని రాములోరి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. మండపంలో వేద మంత్రోచ్ఛరణలు మధ్య శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.అమ్మవారికి స్వామిలోరికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఆకాశమంత పందిరి.. భూదేవంత అరుగుపై.. మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛరణలు, రామ భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో సరిగ్గా మధ్యాహ్నం 12.13 గంటలకు సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. మండపంలో జరిగిన రామయ్య పెళ్లిని తిలకించడానికి గ్రామ గ్రామాల నుంచి వేలాదిగా భక్తుల తరలివచ్చారు. ఉదయం 10:30 గంటలకే కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మధ్యాహ్నం 12.30 గంటల వరకు కల్యాణ కత్రువు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలు మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే 12.03 నిమిషాలకు జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాములవారి శిరస్సుపై ఉంచారు. ఇది శుభ ముహూర్తం కాగా.. జగత్ కల్యాణ శుభ సన్నివేశం ఆవిష్కృతమైంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12.13 నిమిషాలకు రామయ్య సీతమ్మ మెడలో మాంగళ్య దారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక ఆ తర్వాత బ్రహ్మ బంధనం వేశారు. దీన్ని బ్రహ్మముడి అని కూడా అంటారు.చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలికారు. సాధారణంగా కల్యాణంలో రెండు సూత్రాలు ఉంటాయి. సీతారామ కల్యాణంలో మాత్రం మూడు సూత్రాలు ఉంటాయి. భక్త రామదాసు ఎంతో వాత్సల్యంతో తయారు చేసిన పతకాన్ని కలిపి మూడు సూత్రాలను సీతమ్మవారికి ధరింపజేశారు. సీతా రాముల కల్యాణ కత్రువును చూసేందుకు భారీగా భక్తులు తరలి వచ్చారు. శ్రీరామ నామస్మరణతో గ్రామంలోని వీధులు మార్మోగుతున్నాయి. దంపతులు రామయ్యకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణ వేడుకలో ఆంజనేయ స్వాములు,ఆలయ సిబంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం





గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంట అశోక్ ఆధ్వర్యంలో ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్ల పంపిణీ చేశారు అనంతరం అశోక్ మాట్లాడుతూ గడిచిన 45 సంవత్సరాల క్రితం జనసంగు నుండి భారతీయ జనతా పార్టీని ఆవిర్భవించి కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అరాచకాలకు దీటుగా సమాధానం చెబుతూ ఇద్దరు ఎంపీలతోని ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ ప్రయాణం నేడు 500 పై చిలుకు ఎంపీ స్థానాలు దేశంలో అన్ని రాష్ట్రాల్లో విస్తరించి ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగినటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించడం జరిగింది నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటూ తిరిగి మళ్లీ ప్రతి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తుందని తీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవాసాని కృష్ణ గడ్డమీద ప్రసాద్ రెడ్డి సీనియర్ నాయకులు పత్తి స్వామి రాజు గౌడ్ కృష్ణకాంత్ యాదవ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జమున చంద్రం డాక్టర్ సత్యనారాయణ గుర్రపు నాగరాజు కోడె రమేష్ విగ్నేష్ గౌడ్ దేవేందర్ గౌడ్ సర్వోత్తమ్ ఏలేందర్ మల్లేష్ యాదవ్ శ్రావణ్ యాదవ్ అన్వేష్ బిద్ది నరసింహులు మంగలి పెల్లి స్వామి సర్వోత్తమ్ మోహన్ రాజు భాస్కర్ పుల్యా తదితరులు పాల్గొన్నారు

## రేచపల్లి జగన్నాథ స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవం



**- విజ్ఞియార్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు నృత్యాలు వేశారు**

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్ 6 శ్రీరామ నవమి సందర్భంగా రేచపల్లి జగన్నాథ స్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవంలో విజ్ఞియార్ స్కూల్ రేచపెల్లీ ఆధ్వర్యంలో విద్యార్థులు నాటికలు వేశారు గ్రామస్తులు వీరిని అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజాప్రతినిధులు మోతుక్కారి ప్రసాద్ గౌడ్ ,బోడగం తిరుపతిరెడ్డి, భూక్య లావణ్య ,నూతల సంజీవరెడ్డి, భైరవేణి మహేష్,నల్ల రాము ,దీటి సురేష్ ,సాతాల రమేష్, భాష మల్లన్న ,బేరా మహేష్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో.. రైతులకు మేలు.. ఉద్యోగులకు భరోసా

- గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం
- రైతులకు మెరుగైన సేవలు, ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు
- 10,954 మంది జీపీవోల నియామకంతో రైతులకు మెరుగైన రెవెన్యూ సేవలు
- ఆప్షన్లతో వస్తున్న జీపీవోలు సర్వీసు పరమైన అభద్రతకు గురికావద్దు
- గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పంను నెరవేర్చే బాధ్యత జీపీవోలదే
- దేశ చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సృష్టించాము
- భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ
- సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఉమ్మడి మెదక్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అమలులోకి రాబోతున్న భూ భారతి చట్టంతో రైతులకు మేలు, రెవెన్యూ ఉద్యోగులకు భరోసా ఉంటుందని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. ఈ చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని దీమా వ్యక్తం చేశారు. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం అవుతుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సభ సిద్దిపేట జిల్లా కేంద్రంలో తహసీల్దార్ సరిత అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి మాట్లాడుతూ..రైతులకు మెరుగైన సేవలు అందడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఉద్యోగ భద్రతకు సమీప భవిష్యత్తులోనే ఓ భరోస దొరుకుతుందన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ అంశంపై త్వరలోనే ప్రభుత్వ పెద్దలు ఒక నిర్ణయం తీసుకుంటారన్నారు. ఆప్షన్ల ద్వారా రెవెన్యూ శాఖలోకి వస్తున్న జీపీవో (గ్రామ పరిపాలన అధికారి)లు సర్వీసుపరమైన అభద్రతకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం జీపీవో పోస్ట్ కొత్తగా క్రియేట్ చెసిందని, అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చినట్లుగానే పదోన్నతులు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణమైతుందన్నారు. ఆప్షన్ల ద్వారా నియామకం అవుతున్న జీపీవోలందరికీ కామన్ సర్వీస్ ఉంటుందన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి వచ్చిట్లుగానే ప్రతి జీపీవోకు పదోన్నతులు వస్తాయన్నారు. ప్రజా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో తెలంగాణ రాష్ట్రరెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున గ్రామ పరిపాలన అధికారులను నియామకం చేయడం వలన రైతులకు రెవెన్యూ సేవలు చెరువ కావడంతో పాటు రెవెన్యూ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున పదోన్నతులు లభిస్తున్నాయన్నారు. అయితే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దే%శీ%దుకు రెవెన్యూ ఉద్యోగులు పునరంకితం కావాలన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను వ్యక్తిగత ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్షకు ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను క్రమంగా సాదించుకుంటున్నామన్నారు. అయితే అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు అత్యంత బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ సహకారంతో దేశ చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరగడంతో భూ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే... మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు త్వరలోనే మోక్షం లభిస్తుందని చైర్మన్ వి. లచ్చిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం ఉదయం ప్రజాభవన్ లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ సీఎం కు వివరించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ తో పాటు రాష్ట్ర స్థాయిలో మా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ అనివార్యతను వివరించడం జరిగిందన్నారు. జేఏసీ వినతిపై డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. 61 సంవత్సరాలు పై బడిన వీఆర్ఏలను సర్దుబాటు చేసి ఆ కుటుంబాలకు న్యాయం చేసేలా, అలాగే కారుణ్య నియామకాలను చేపట్టేలా ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క , రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ మరియు ప్రభుత్వ పెద్దల, ఇతర ఉన్నతాధికారులందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలోసొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాల గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి దీమా వ్యక్తం చేశారు.

### అనతి కాలంలో అత్యధిక విజయాలు.. డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ...

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనతి కాలంలోనే అత్యధిక విజయాలు సాదించామని డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ అన్నారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామానికో అధికారి చొప్పున 10,954 జీపీవో పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలని ఆయన అభివర్ణించారు. అలాగే వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించడం జరిగిందన్నారు.

### నాడు చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థ నేడు పునర్నిర్మాణం అవుతుంది - టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి...

గతంలో చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థ ప్రస్తుతం మళ్ళీ పునర్నిర్మాణం అవుతుందన్నారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. వీఆర్వో, వీఆర్ఏల ఉద్యోగ జీవితాలు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. కానీ ప్రస్తుతం మన గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ మళ్లీ పురుడు పోసుకుంటుంది అన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పోజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, కోశాధికారి వెంకట్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు చల్ల శ్రీనివాస్, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీజీఏ సెక్రటరీ జనరల్ సెక్రటరీ పూల్ సింగ్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్శనం గౌడ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షురాలు పి. రాధ, సీసీఎల్ఏ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ చైతన్య, రాంబాబు, కోశాధికారి మల్లేశం, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షులు సుజాత చౌహాన్, టీజీటీఏ ఉపాధ్యక్షులు పాల్ సింగ్, పూర్వపు వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేందర్ రావు, డిప్యూటీ కలెక్టర్లు గీత, సుధా, నిర్మల, తహసీల్దార్లు సరిత, హసీనాభేగం, విష్ణుసాగర్, ఉమ్మడి జిల్లా పరిధిలోని డిప్యూటీ తహసీల్దార్ అశోక్, భవాని, మహేష్, మర్రి ప్రదీప్ తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని రెవెన్యూ ఉద్యోగులు అనిల్ కుమార్, స్వామి, వినయ్ తో పాటు అధిక సంఖ్యలో ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

# నగరంలో భారీ అగ్నిప్రమాదం...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-6నిజమాబాద్ నగరంలోని కట్టెల దుకాణంకు భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్లితే.. నగరంలోని వర్ని చౌరస్తా లో విద్యుత్ ఘాతంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.దీంతో అక్కడే ఉన్న యజమాని ఎంత అర్పిన మంటలు చెలరేగడంతో అగ్ని మాపకశాఖకు సమాచారం అందించారు. హుటాహుటిన అగ్ని మాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తీసుకొస్తున్నారు.

# నగరంలో అర్ధరాత్రి 'ఆపరేషన్ చబుత్ర'



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-6అర్ధరాత్రి వేళ రోడ్లపై తిరుగుతూ న్యూసెన్స్ చేస్తున్న ఆకతాయిల ఆటకట్టించేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా 'ఆపరేషన్ చబుత్ర' పేరిట తనిఖీలు చేస్తున్నారు. నగరంలోని రెండో టౌన్ పరిధిలో గల అహ్మద్‌పురా కాలనీలో శనివారం అర్ధరాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. రోడ్లు, గల్లీల్లో తిరుగుతున్న ఆకతాయిలను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. వారి నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.రాత్రి 10.30 గంటల్లోపు షాపులు మూసివేయాలిఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్‌రాజ్ మాట్లాడుతూ నగరంలోని వ్యాపారస్తులు తమ దుకాణాలను ఎట్టిపరిస్థితుల్లో రాత్రి 10.30 గంటల లోపు మూసివేసి ఇళ్లకు వెళ్లిపోవాలన్నారు. క్యాష్ బ్యాగులతో అర్ధరాత్రి వేళ వరకు షాపుల్లో ఉంటే వారికే ప్రమాదమని వివరించారు.నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలకు మొదట ఫైన్ వేస్తామని.. మరోసారి కూడా తెరిచి ఉంచితే న్యాయస్థానం జైలుశిక్ష విధిస్తుందన్నారు. అయినప్పటికీ అర్ధరాత్రి వరకు షాప్‌లు ఓపెన్ ఉంచితే వారి ట్రేడ్ లైసెన్స్‌లు రద్దవుతాయనిచెప్పారు.

# నిజామాబాద్ జిల్లా వాహనదారులకు పలు సూచనలు వెల్లడించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-6నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో కొందరు వాహనదారులు ఎలాంటి అనుమతులు లేకుండా, మరియు అర్హతలు లేకున్నా వారి యొక్క వాహనాలకు "సైరన్లు" సైలెన్సర్ లు బిగించి వాహనాలు నడుపుతూ సాధారణ ప్రజా జీవనానికి భంగం కలిగించు చున్నారని తెలిసినది. కావున ఇలాంటి వారికి మరియు అన్ని ప్రైవేటు వాహనదారులకు తెలియజేస్తూ ఎవరు కూడా "సైరన్లు" సైలెన్సర్లు బిగించి వాహనాలను నడపరాదు, అలా నడిపిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడును అట్టి వాహనాలను జప్తు చేయబడుననీ పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు...



పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 06: మండలంలోని గ్రామాల్లో శ్రీ రామనవమి వేడుకలు అంగరంగ వైబవంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో హనుమాన్ స్వాములు శోభాయాత్ర నిర్వహించారు. ఉదయం నుండే హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజాలు,శ్రీరామ జన్మదినం, శ్రీరామ కల్యాణం, పల్లకీ సేవ వంటి కార్యక్రమాలు చేశారు.మండలంలోని హంగర్గలో హనుమాన్ మాల దారులకు వంట వినియోగించు కోవడానికి



సామజిక సేవా కర్త ఏంఎ. డాక్టర్ హకీమ్ 25 వేల విలువ గల వంట పాత్రలు అందజేసినందుకు ఆయనకు హనుమాన్ మాలదారులు ఘనంగా సన్మానించి మేమొంటో అందాచేశారు. అయన చేసినా సేవలను పలువురు కొనియాడారు. హంగర్గలోని హనుమాన్ ఆలయ పునర్ నిర్మాణం కొరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీరేడి గంగాధర్ 51వేల రూ. చెక్కును ఈ సందర్భంగా అందజేశారు.

# శ్యాం ప్రసాద్, దీన్ దయాల్, అటల్ జి ఆశయాలను సాధించుకుందాం -ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-6 బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ని అంబేద్కర్ చౌరస్తా వద్ద పలువురు నాయకులతో కలిసి బిజెపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్ పేయి, ఎల్కే అద్వానీ ఆధ్వర్యంలో బిజెపిగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బిజెపి వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం జరిగిందని, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు, మోడీ నాయకత్వ నా బిజెపి పార్టీ రాబోయే కాలంలో తెలంగాణలో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని నీతికి నిజాయితీకి బిజెపి పార్టీ దిక్సూచని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలెపూ రాజు, బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, కంచెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## జానకి రాముని కళ్యాణం లో పాల్గొన్న

# అంజన్న స్వాములు

జగిత్యాల రూరల్, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 6: జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో గల చిన్నగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం నాడు ఘనంగా జరిగాయి. వేడుకల సందర్భంగా భక్తులు భారీగా చిన్న గట్టు ఆంజనేయస్వామి ఆలయంకు తరలి వచ్చారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి.

వేడుకల కోసం ఆలయమును సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయమును స్వాగత తోరణాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. సీతారాముల కల్యాణం కోసం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయ పరిసరా ప్రాంతాలకు తీసుకువచ్చారు.

మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రోచ్ఛరణాల మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు,అంజన్న స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవ అనంతరం భక్తులకు, అంజన్న స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు.

# రాజన్న ఆలయంలో సీతారాముల వారి కళ్యాణం







**మొదటి పేజీ తరువాయి**

వేములవాడ,ఏప్రిల్,6,తెలంగాణ పత్రిక. దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయము 11:55 గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన శ్రీ సీత రామచంద్ర స్వామి వార్ల దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. క్రతువును ఆలయ అర్చకుల ఈశ్వరి గారి సురేష్, చంద్రగిరి శరత్, గోపన్న గారి చందు, గణేష్ ,రాజు, గార్లకుర్తి శ్రీధర్ ల బృందం చేతుల మీదుగా నిర్వహించగా రాచకొండ భాను,అనురాధ దంపతులు కన్యదాతలు గా వ్యవహరించారు.వేడుకల్లో భాగంగా అనంతరం పూర్ణహుతి నిర్వహించి, సాయంత్రం రథోత్సవం, రాత్రి డోల ఉత్సవం, నిర్వహించారు.

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు, జోగినులు.**

శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలను తిలికించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా వేసవి నేపథ్యంలో త్రాగు నీరు, మజ్జిగ, అరటి పండ్లు, అందజేశారు. కళ్యాణం అనంతరం ఆలయ పార్కింగ్ ప్రదేశంలో దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేడుకలకు మొత్తం 50 వేల మంది భక్తులు హాజరైనట్లు ఆలయ ఈవో వినోద్ తెలిపారు.

**అర్ధనారీశ్వరుడిని మనవాడిన జోగినిలు.**

వేములవాడ రాజన్న ఆలయంలో ప్రతి ఏటా ఎంతో వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకల సందర్భంగా జోగినీలు హిజ్రాలు రాజన్నను మనువాడడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయంలో జరిగిన వేడుకల సందర్భంగా పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ పరమ శివుడిని వరుడుగా భావించి మంగళసూత్రం ధరించి వివాహమాడారు. ఒకరిపై ఒకరు తలంబ్రాలు చల్లుకొని భక్తి పరవశ్యంలో మునిగి తేలారు. దేశంలో ఎక్కడలేని విధంగా అర్ధనారీశ్వరుని తమలో సగంగా భావించి హిజ్రాలు, జోగినిలు, పెళ్లి చేసుకోవడం రాజన్న ఆలయంలో ఆనవాయితీగా అరుదైన దృశ్యం. దీంతో కళ్యాణానికి వచ్చిన భక్తులందరూ హిజ్రాలు జోగినీలు పెళ్లి వేడుకలను తిలకించేందుకు అమిత శక్తి చూపారు. మొత్తం కల్యాణ వేడుకల్లో హిజ్రాలు, జోగినిల కళ్యాణం స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది.

**పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్.**

వేడుకల్లో భాగంగా ప్రతి ఏడాది వలె ఈ ఏడాది సైతం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ విప్వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మున్సిపల్ కార్యాలయం తరపున కమిషనర్ అన్వేష్ కార్యాలయ అధికారులు,సిబ్బందితో కలిసిపట్టు వస్త్రాలు సమర్పించారు. అట్లాగే కేంద్ర ప్రభుత్వంతరపున కేంద్రమంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆదేశాల మేరకు స్థానిక బిజెపి నాయకులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెదఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసం దరఖాస్తు ప్రక్రియలో మార్పులు..!

## ఆఫ్లైన్‌లోనూ ఇలా దరఖాస్తు చేసుకోండి

తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 06 తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రేవంత్ సర్కార్ రాజీవ్ యువ వికాసం అనే ప్రతిష్ఠాత్మక పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందించనుంది. అయితే ఈ పథకం కోసం ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం ఇకపై ఆఫ్లైన్‌లోనూ తీసుకునేందుకు మార్గదర్శకాలను జారీ చేసింది. ఆన్‌లైన్‌లో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో ఆఫ్లైన్‌లో కూడా దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**ఆఫ్లైన్‌లో ఇలా దరఖాస్తు చేసుకోండి.**

ఆఫ్లైన్‌లో దరఖాస్తు చేసుకునే వారి కోసం ప్రభుత్వం నమూనా దరఖాస్తులను విడుదల చేసింది. దరఖాస్తులో 27 అంశాలకు సంబంధించిన వివరాలను పొందుపర్చాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు, క్యాస్ట్,ఇన్‌కంతో పాటు దరఖాస్తుదారులు దివ్యాంగులైతే సదరం సర్టిఫికెట్‌ను కూడా యాడ్ చేయాల్సిం ఉంటుంది. దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేసిన తర్వాత,ఆ పత్రాలను మండల ప్రజాపాలన సేవా కేంద్రాలు(ఎంపీడీవో కార్యాలయం)మున్సిపల్ కమిషనర్ కార్యాలయం, జోనల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలి. ఆఫ్లైన్ దరఖాస్తులను




పరిశీలించిన తర్వాత అర్హతను బట్టి లబ్ధిదారుల ఎంపిక ఉంటుంది. ఎంపికైన లబ్ధిదారులకు జూన్ 2, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు సంబంధిత పత్రాలు అందజేయబడతాయి. ఆఫ్లైన్ సౌలభ్యం ద్వారా ఎక్కువ మంది యువత ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఏదైనా సందేహాలు ఉంటే,జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులను సంప్రదించవచ్చని లేదా హెల్ప్‌లైన్ నంబర్ 040-23120334కు కాల్ చేయవచ్చని అధికారులు చెబుతున్నారు. అయితే దరఖాస్తుల స్వీకరణకు ఏప్రిల్ 5వరకు ఉన్న గడువును ప్రభుత్వం ఏప్రిల్ 15వరకు పొడిగించబడింది. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల వార్షిక ఆదాయం ఉన్న కుటుంబాల యువతకు రూ. 50,000 నుంచి రూ. 4 లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుంది.

## నర్సంపల్లి గ్రామంలో పేకాట స్థావరంపై దాడి

# 10 మంది అరెస్ట్...



నార్సింగి ఏప్రిల్ 06 తెలంగాణ పత్రిక : మెదక్ జిల్లా నార్సింగి మండలంలో నర్సంపల్లి లో ఆదివారం రోజు పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేశారు.స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం నర్సంపల్లి గ్రామ పరిధిలోని ఎల్క చెరువు వద్ద ఎండీ ఆజం కు చెందిన వ్యవసాయ పొలం వద్ద మామిడి చెట్టు కింద రెండు గ్రూపులు గా విడిపోయి ఐదుగురు జట్టుగా ఏర్పడి మొత్తం పది మంది పేకాట ఆడుతుండగా దాడి చేసి పట్టు కున్నామని తెలిపారు. పేకాట ఆడుతున్న ఎండీ నయీముద్దీన్, షేక్ ముఖ్తార్, షేక్ శికందర్, ఉడుత సుధాకర్, బొమ్మగారి నాగరాజు, రాధా కిషన్ రమణ, ఎండీ నవాజ్, ఎండీ ఫక్రుద్దీన్ పటేల్, ఉడుత సంజీవ్, ఎండీ షబ్బీర్, సంఘటనా స్థలం నుంచి 31120 రూ, 52 పేకాట ముక్కలు, పేకాట రాయుళ్ళ కు చెందిన 10 సెల్ ఫోన్లను జప్తు చేసామని అన్నారు. పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ అన్నారు.

# ఎమ్మెల్యేల పనితీరుపై...

# పీపుల్స్ పల్స్-సౌత్ ఫస్ట్ వెబ్ సైట్ సర్వే

## - ఎమ్మెల్యేల్లో హరీశ్ రావు టాప్..! - కాంగ్రెస్ లో శ్రీధర్ బాబు బెస్ట్...!

## - 118 మంది ఎమ్మెల్యే లలో టాప్ టెన్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే సగం మంది..?





తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 6:

తెలంగాణలో ఎమ్మెల్యేల పనితీరుపై పీపుల్స్ పల్స్-సౌత్ ఫస్ట్ వెబ్ సైట్ సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు వెలుగుచూశాయి. మొత్తం 118 మంది ఎమ్మెల్యేల్లో టాప్ టెన్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే సగం మంది ఉండటం విశేషం.

అందులోనా టాప్ -1లో మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నిలిచారు. అదేసమయంలో అదేపార్టీకి చెందిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చివరి స్థానంలో నిలిచారు.

పీపుల్స్-సౌత్ ఫస్ట్ సంయుక్తంగా మార్చి 28 నుంచి ఈ నెల 3 వరకు సర్వే నిర్వహించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 450 నుంచి 500 శాంపిల్స్ కంప్యూరైజ్డ్ అసిస్టెడ్ టెలిఫోనిక్ ఇంటర్వ్యూస్ - ఐవీఆర్ఎస్ ద్వారా సేకరించారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గాన్ని ఈ సర్వేలో మినహాయించారు. మొత్తం 118మంది ఎమ్మెల్యేల్లో 24మంది ఎమ్మెల్యేల పనితీరు బాగుందని 36మంది ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదని 58మంది ఎమ్మెల్యేల పనితీరు పర్వాలేదని వెల్లడైంది.

అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో ఏడుగురు పనితీరు బాగుందని 20మంది ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదని 37మంది ఎమ్మెల్యేల పనితీరు పర్వాలేదని వెల్లడైంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలో 12 మంది పనితీరు బాగుందని13 మంది పనితీరు బాగోలేదని13 మంది ఎమ్మెల్యే పనితీరు పర్వాలేదని తేలింది. బీజేపీకి సంబంధించి ముగ్గురు ఎమ్మెల్యేల పనితీరు బాగుందని,ఒకరి పనితీరు బాగోలేదని,నలుగురు ఎమ్మెల్యేల పనితీరు పర్వాలేదని చెప్పారు.

ఎంఐఎం ఎమ్మెల్యేలలో ఇద్దరు ఎమ్మెల్యేల పనితీరు బాగుందని,మరో ఇద్దరు ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదని,ముగ్గురు ఎమ్మెల్యేల పనితీరు పర్వాలేదని వెల్లడైంది. సీపీఐకి చెందిన ఒకే ఒక ఎమ్మెల్యే పనితీరు పర్వాలేదని సర్వేలో తేలింది. కాగా, 10 మంది టాప్ ఎమ్మెల్యేలలో బీఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రథమ స్థానంలో, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి 10 స్థానంలో నిలిచారు. టాప్ 10లో ఐదుగురు బీఆర్ఎస్, ఇద్దరు కాంగ్రెస్,ఇద్దరు బీజేపీ, ఒక ఎంఐఎం ఎమ్మెల్యే ఉన్నారు. టాప్ 10లో కాంగ్రెస్ పార్టీ నేతలు మంథని ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు 3వ స్థానంలో ఉండగా, హుజూర్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 9వ స్థానంలో ఉన్నారు.

టాప్ 10 బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలో మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత కేసీఆర్ 2వ స్థానంలో,ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ 7వ స్థానంలో,మాజీ మంత్రి,
బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి 5వ స్థానంలో, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి 6వ స్థానంలో ఉన్నారు. టాప్ 10లో బీజేపీకి చెందిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ 8వ స్థానంలో, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ చంద్రాయణ గుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ 4వ స్థానంలో ఉన్నారు.

మహిళా టాప్ ఎమ్మెల్యేలలో బీఆర్ఎస్ కు చెందిన మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మొదటి స్థానంలో,అధికార కాంగ్రెస్ మంత్రి,ములుగు ఎమ్మెల్యే సీతక్క రెండో స్థానంలో ఉన్నారు. మరో మహిళా మంత్రి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ 7వ స్థానంలో నిలిచారు. మహిళా టాప్ ఎమ్మెల్యేలలో కాంగ్రెస్ నుంచి కోదాద ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి 4వ స్థానంలో, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టం పర్ణికా రెడ్డి 5వ స్థానంలో,సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి 8వ స్థానంలో, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని 9వ స్థానంలో ఉన్నారు. బీఆర్ఎస్ కు సంబంధించి మాజీ మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి 3వ స్థానంలో, ఆసీఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి 6వ స్థానంలో ఉన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో టాప్ 10లో మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మొదటి స్థానంలో ఉండగా,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ 10వ స్థానంలో నిలిచారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 2వ స్థానంలో,ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క 3వ స్థానంలో, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి 4వ స్థానంలో,సీతక్క 5వ స్థానంలో,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణరావు 6వ స్థానంలో,మంత్రి పొన్నం ప్రభాకర్ 7వ స్థానంలో, తుమ్మల నాగేశ్వరరావు 8వ స్థానంలో,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి 9వ స్థానంలో ఉన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## శ్రీరామనవమి సందర్భంగా వేడుకలు



### - టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-6 నిజామాబాద్ జిల్లాలోని భీంగల్ మండల్ లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ లొద్ది రామాలయంలో శ్రీ రామ లక్ష్మణ సీత మాత దర్శనం చేసుకోవడం జరిగింది మరియు పీసీసీ అధ్యక్షులు సీతారామ లక్ష్మణ కళ్యాణ మహోత్సవం జరపడం జరిగింది వారితోపాటు బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్బిన్ హందాన్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగేష్ రెడ్డి ఏడపల్లి మండల ఇంచార్జ్ గిరిజన ఆదివాసి చైర్మన్ కేతావత్ యాదగిరి నాయక్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



### శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 06:-బోథ్ నియోజకవర్గం లోని తాంసి మండలంలోని పొన్నారి గ్రామంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. శ్రీరామ నవమి సందర్భంగా నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. రామ నవమి వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి ఆలయ సభ్యులు ఘనంగా సన్మానించారు. ముందుగా గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటును గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. అనంతరం హనుమాన్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం బైక్ ర్యాలీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు శాంతియుతంగా రామ నవమి జరుపుకోవాలని అందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్యామప్రసాద్, దీన్ దయాల్, అటల్ జీ ఆశయాలను సాధిద్దాం





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-6 నిజామాబాద్ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ  హాజరు కావడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతుభారతీయ జనతా పార్టీ ఒక రాజకీయంగా ఎదురులేని శక్తిగా ఎదిగింది అంటే కారణం 7 దశబ్దల నుండి ఎందరో మహనీయుల జీవితాల త్యాగ ఫలం అన్నారు.జాతియోధ్యమ నాయకులు శ్యామ్ ప్రసాద్ ముకర్జి గారు 1951 లో మొదట జన సంఘ్ స్థాపించిన తరువాత భారతీయ జనసంఘ్కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన నాయకుడు దీన దయాల్ ఉపాధ్యాయ అన్నారు.దీనదయాల్ జీ ఆశించినట్టుగా చిట్టచివరి పేదోనికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న సంకల్పంతో భారత దేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యమైన దేశంగా, ప్రపంచ దేశాలలో విశ్వగురువుగా నెలబెట్టాలనే ఆశయంతో, జాతీయ పునరనిర్మాణం లక్ష్యంగా 1980 ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు.భారతీయ జనతా పార్టీకి రాత్రికి, రాత్రే వచ్చిన విజయం కాదని ఈ విజయాల వెనుక ఎందరో మహనీయుల బలిదానాలు, నమ్మిన సిద్ధాంతం కోసం,కాషాయ జెండా పట్టుకొని అలుపెరగని పోరాటాలు చేస్తూ ఎన్ని అణచివేతలకు గురి చేసిన, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన, భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్ అంటూ 7 దశబ్దలుగా ఎందరో నాయకుల, కార్యకర్తల పోరాట ఫలితం  ఈ రోజు మూడోసారి అధికారంలో కూర్చోబెట్టాయని అన్నారు2 సిట్లతో మొదలై ఈ రోజు మూడో సారి ఏకగ్రీవంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేవిధంగా ఎదగడం జరిగిందని అన్నారు.ఒక సామాన్య కుటుంబం లో పుట్టి చాయ్ అమ్ముకున్న వ్యక్తిని కూడా ఈ రోజు దేశ ప్రధానిగా చేసిన ఘనత కేవలం భారతీయ జనతా పార్టీకే దక్కుతుందని, కుల, మత, లింగ వివక్షత లేకుండా  అన్ని వర్గాల సంక్షేమం , అభివృద్ధి కోసం  పని చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు.గత 10 ఏళ్ల నరేంద్రమోదీ మన బిజెపి పరిపాలన చూస్తే అనేక విప్లవత్మక విజయాలు సాధించడం జరిగిందన్నారు 76 ఏళ్ల స్వాతంత్రంలో వివిధ దేశాల రాయబారులు, అధిపతులు వస్తే ఢిల్లో సమాధుల దగ్గర పూల మాలలు వేశారు అలాంటి చరిత్రను మార్చి ఈ దేశ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా సరయు నదిలో స్నానం చేసి, గంగ హారతి తీసుకొని, అయోధ్యలో రామున్ని దర్శించుకునేల అయోధ్య పునః నిర్మాణం చేసిన ఘనత బిజెపిది అన్నారు.ఈ దేశంలో అట్టడుగు స్థాయి పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలనే దీన్ దయాల్ జీ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ దేశ ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు.ప్రధానమంత్రి అవస్ యోజన,గరీబ్ అన్న కళ్యాణ్ యోజన ,ఆయుష్మాన్ భారత్,పసల్ భీమా యోజన,ఉజ్వల యోజన,సూకన్య సమృద్ధి యోజన,ముద్ర లోన్స్,ఇలా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు.వికసిస్తున్న భారత దేశంలో బిజెపి సాధించిన విప్లవత్మక విజయాలు ఎన్నో ఉన్నా  ఇంకా సాధించవలసినవి కూడా చాలా ఉన్నాయని భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాలన్న శ్యామప్రసాద్ ముఖర్జీ, దీనదయాల్ ఉపాధ్యాయ, అటల్ జీ అద్వానీలా కల సాకారం చేయాలన్నా,ఈ దేశాన్ని అఖండ భారతంగా తీర్చిదిద్దలన్నా కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో పని చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ హిమోఫిలియా చాప్టర్ ఆధ్వర్యంలో హిమోఫిలియా బాధితులు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-6 నిజామాబాదు జిల్లా కేంద్రంలోని స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీలో హిమోఫిలియా సొసైటీ నిజామాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో హిమోఫిలియా బాధితులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్హిబిట్టర్స్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నీలి రామచందర్ పిల్లల వైద్య  నిపుణులు పాల్గొని ప్రసంగించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో విజయానందరావు ఆధ్వర్యంలో తోటి హిమోపిలియా బాధితుల కొరకు అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. హిమోపిలియా పుట్టుకతో జన్యు లోపం వల్ల వచ్చే వ్యాధి అని దీనికి స్క్రీనింగ్, కౌన్సిలింగ్ అవసరమని ప్రతి ఒక్కరూ నక్షత్రాలు జాతకాలు ఏ విధంగా చూసుకుంటారో అదేవిధంగా ప్రతి ఒక్కరి బ్లడ్ ప్రొఫైల్ కూడా తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన సూచించారు. హిమోఫిలియా ఒకసారి వచ్చిందంటే మనం చేయగలిగింది ఏమి లేదని దీనిని నయం చేయలేమని,  నివారణ ఒక్కటే మార్గమని ఆయన సూచించారు. హిమోఫిలియా బాధితులకు ప్రభుత్వం ముందుకు వచ్చి వారిలో మనోధైర్యాన్ని కల్పించి నిరంతరంగా ఫ్యాక్టర్స్ అందించాలని ఆయన కోరారు. వారి కొరకు వసతులు పెంపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన డాక్టర్ రవీంద్రనాథ్ సూరి మాట్లాడుతూ హిమోపిలియా 150 సంవత్సరాల క్రితమే రాజకుమారులకు ఉండేదని వారు ఎందుకు చనిపోతున్నారో తెలిసేది కాదని, కాల క్రమేన తెలుసుకున్నది ఏమిటంటే వారు హిమాపేలియాతో చనిపోతున్నారని చెప్పారు. హిమోఫిలియా ఎలా వస్తుంది ఎలా నివారించాలి అనే అంశాలపై హిమపిలియా బాధితులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. హిమోఫిలియోపై పేరెంట్స్ కే కాకుండా టీచర్స్ కూడా అవగాహన ఉండాలని పిల్లలు స్కూల్లో ఆటలు ఆడేటప్పుడు ఏదైనా దెబ్బలు తగిలితే రక్తస్రావం నివారించడానికి ఏమి చికిత్స చేయాలో వారికి అవగాహన ఉండాలని ఆయన తెలిపారు. మందులు మాత్రమే హిమోఫీలియా సమస్యను పరిష్కరించవని, సమాజ సహకారం కూడా దీనికి సహకరించాలని ఆయన తెలిపారు. హిమోఫిలియను ఒక వ్యాధిగా భావించకుండా భయపడకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి హిమోఫిలియా సొసైటీ నిజామాబాద్ చాప్టర్ అధ్యక్షులు దాసరి విజయనంద రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటస్ ఫౌండేషన్ ద్వారా హిమోపిలియా బాధితులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల విలువైన ఫాక్టర్స్ ని అందించారు. హిమోపిలియ బాధితులకు ఇన్హిబిటర్స్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయానంద రావు  రాసిన హిమోఫిలియాపై కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ఇంటాస్ ఫౌండేషన్ ప్రతినిధి కరుణాకర్, బర్ధిపూర్ పిఎస్సి చైర్మన్ రామకృష్ణ, హిమోపిలియా సొసైటీ నిజామాబాద్ చాప్టర్ కోశాధికారి మహమ్మద్ ఎజాజ్, జనరల్ సెక్రెటరీ గంగారం, వైస్ ప్రెసిడెంట్ అంబరీష్, హిమోపిలియా బాధితులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీసీతారాముల కల్యాణం చూతము రారండి







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి(తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-6లిశ్రీరామ నవమి సందర్భంగా ఉమ్మడి జిల్లాలో శ్రీసీతారామ ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. భక్తుల తో ఆలయలు అన్నీ కిటకిట లాడుతున్నాయి. నగరంలోని ఖిల్లా రామాలయం, సుభాష్ నగర్ కోదండ రామాలయం, డిచ్ పల్లిలోని రామాలయాల్లో వేద పండితుల మధ్య శ్రీరామునికల్యాణోత్సవం కన్నుల పండువగా కొనసాగుతోంది. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్త జనం హాజరై స్వామి వారి సేవలో తరిస్తున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీలు ముందస్తు ఏర్పాట్లు చేసింది. అలాగే ఆల యాల్లో భక్తులకు అన్న దానం కార్యక్రమం ఏర్పాట్లు చేశారు. మరోవైపు జిల్లాలో శ్రీరామ నవమి సందర్భంగా శోభయాత్రకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. శోభయాత్ర సంజీవయ్య కాలనీ కెనాల్ కట్ట నుంచి సుభాష్ నగర్ రామాలయం వరకు కొనసాగనుంది. అక్కడి నుంచి శివాజీచౌక్, వితలేశ్వరాలయం, రావూజీ సంఘం మీదుగా శోభయాత్ర సాగనుంది. దీనికి పోలీసులు యంత్రాంగం కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

## శ్రీరామనవమి సందర్భంగా  వేడుకలల్లో కుటుంబ సమేతంగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిపాల్గొన్నారు...





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-6 ఉదయం అంకాపూర్ రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆర్మూర్ సిద్దులగుట్టపై శ్రీరామ కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన అయోధ్య లో రాముడి ఆలయం కట్టి పూజలు చేస్తున్నాం అని హిందువులు కులాల పేరుతో కాకుండా హిందువులుగా కలిసి ఉండాలి రాముడి గుణం తో మెలగాలి అని రామ పాలన చేస్తున్న మోడీ సర్కారు ప్రపంచ దేశాలకు మార్గదర్శి ఉందని హిందువుల జాతి మనుగడ ఐక్యత లేకుంటే రాబోయే కాలంలో కష్టతరంగా ఉంటుందని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు.

## స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వేముల





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-6శ్రీరామ నవమిసందర్భంగా పోచంపాడ్ కోదండ రామాలయం లో స్వామి వారి కల్యాణోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమికి అన్నదానం కోసం బియ్యం, కిరాణా సామగ్రి వితరణ చేశారు. అన్నదాన సత్రంలో భక్తులకు కాసేపు ఎమ్మెల్యే భోజనం వడ్డించారు.

## ఔట్సోర్సింగ్ కార్మికులను
# విధుల్లోకి తీసుకోవాలి

**- ఏజెన్సీ రెన్యువల్ సమయం అయిపోయిందని తొలగించడం అన్యాయం - జిల్లా ఆస్పత్రిలో కొత్తగా మంజూరైన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పోస్టుల్లో సీనియార్టీ ప్రకారం వీరిని నియమించాలి- వైద్య విధాన పరిషత్ లో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను జిల్లా ఆస్పత్రిలో తీసుకోవాలని జీవో 45 (2022) ఉన్న రాజకీయ ఒత్తిడితో పట్టించుకోని అధికారులు- కొత్తగా రిక్రూట్ చేసే పోస్టుల్లో అవినీతి లేకుండా పారదర్శకంగా నియమించాలి- ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అండగా బి ఆర్ టి యు ఉంటుంది- జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**



నర్సంపేట ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక) నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 సంవత్సరాల నుండి విధులు నివర్తిస్తున్న 15 మంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులను జిల్లా ఆస్పత్రిలో విధులను నిర్వర్తించుటకు తీసుకోవాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. గత 20 సంవత్సరాల నుండి సి హెచ్ సి ఏరియా ఆసుపత్రిలో వైద్య విధాన పరిషత్ పరిధిలో .ఏఎన్ఎం, ఎల్ టి ఎల్ ఈ, డి ఆర్ ఏ, ఎం ఎన్ ఓ, జె ఎస్ డబ్ల్యూ, ఎస్ జి, పీసీసీ, ఈసీజీ,తదితర విభాగాల్లో అమ్మ ఏజెన్సీ క్రింద పనిచేస్తూ విధులు నిర్వర్తిస్తూ వచ్చే చాలీచాలని జీతాలతో కుటుంబాలను గడిపారని ఇప్పుడు జిల్లా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ అయి మెడికల్ కళాశాలగా రూపుదిద్దుకున్న తర్వాత మెడికల్ కళాశాల మరియు జిల్లా ఆస్పత్రిలో పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు సుమారు 150 కి పైగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పోస్టులు కూడా మంజూరయ్యాయి. అట్టి పోస్టుల్లోకి సీనియారిటీ ప్రకారం వీరిని తీసుకోకుండా మీ ఏజెన్సీ రెన్యువల్ సమయము అయిపోయిందనే నేపంతో మీ ఏజెన్సీ జిల్లా ఆసుపత్రి పరిధిలోకి రాదని విధులనుండి తొలగించడం అన్యాయమని ఒకవైపు వైద్య విధాన పరిషత్ లో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను అప్ గ్రేడ్ అయినా జిల్లా ఆస్పత్రిలో వీరిని కొనసాగించాలని జీవో 45, 2022 సంవత్సరంలోనే మెడికల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసిన రాజకీయ ఒత్తిడితో ఆ జీవోను పట్టించుకోవడంలేదని ఫలితంగా ఇప్పుడు కార్మిక కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని కొత్తగా మంజూరైన 150 పోస్టులలో ఏజెన్సీ వారు పారదర్శకంగా నియమాకాలు చేపట్టకుండా తమకు అనుకూలంగా ఉన్నవారిని రాజకీయ ఒత్తిడితో అవినీతికి పాల్పడుతున్న ఆరోపణలు ఉన్నాయని పాత 15 మందిని కొనసాగిస్తే వారికి వచ్చే ముడుపులు రావని దురుద్దేశంతో వీరిని తొలగించడం అన్యాయమని అన్నారు. జిల్లా కలెక్టర్ డీఎంఈ స్పందించి చొరవ చూపి వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని వారికి అండగా బి.ఆర్.టి.యు జిల్లా కమిటీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మి నారాయణ, రుద్రరాపు పైడయ్య ,వేణు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అంగరంగ వైభవంగా
# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం..



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 06 ఆలేరులోని శివాలయంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోరీత్సవం అంగరంగ వైభవంగా,కన్నుల పండుగగా జరిగింది. భక్తుల శ్రీరామ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. శివాలయం నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలాండకోటి బ్రహ్మాండనాయుకుడైన శ్రీరాముడు,సీతమ్మల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాలలు,వేద మంత్రోచ్ఛరణలు,భక్తుల జయజయ ధ్వనాల మధ్య జానకీ మాత శిరస్సున శ్రీరామచంద్రమూర్తి జీలకర్ర బెల్లం ఉంచారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల 5 నిమిషాలకు అమ్మవారి మెడలో స్వామివారు మాంగల్య ధారణ చేశారుఆలయంలో పూజారి టంగుటూరి ఋషి ఆధ్వర్యంలో సీతారాముల స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న బొమ్మ మురహరి- సుమ,గోసిక గిరీష్ -సంధ్య రాణి దంపతులు కూర్చొని పెళ్లి తంతు ఎంతో ఘనంగా నిర్వహించారు. రామయ్య పెళ్లిని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చారు. భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి ఆశీర్వాదాలు పొందారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ఆలయ కమిటీ నిర్వాహకులు చింతకింది రామానుజం, ఎలగందుల శ్రీను,పులగం భాస్కర్,బొడ్డుల శ్రీను,చిటిమిల్ల వెంకటేష్, బొమ్మ శివ లింగం,మార్గం నరహరి,కటకం సిద్దిరాజు,కన్నె వినయ్,మార్గం శ్రీను,బొడ్డుల రమేష్, బాల్దే దామోదర్,పాశికంటి సంతోష్,జోగు శ్రీను,మార్గం శ్రీను,పిస్కె ఉపేందర్ మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సోమేశ్వరాలయంలో
# వైభవంగా సీతారాముల వారి కళ్యాణం
### పాల్గొన్న పట్టణ పుర ప్రముఖులు,పెద్ద ఎత్తున అన్నదానం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 06భువనగిరి పట్టణంలోని అతి పురాతన శ్రీ శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో ఈరోజు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగింది ఆలయ ప్రధాన పూజారి శ్రీ కప్పగంతుల నాగరాజు శర్మ ఆధ్వర్యంలోని అర్చకుల బృందం వేదమంత్రోచరణ మధ్య వైభవంగా రాముల వారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. గంగరాజు సతీష్ బ్రదర్స్ చెన్న స్వాతి మహేష్ దంపతులు హీరేకార్ అమర్నాథ్ తదితర దాతలు కళ్యాణంలో కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆలయ మాజీ చైర్మన్లు బచ్చు శ్రీనివాస్ గుప్తా దేవరకొండ నరసింహ చారి బిజెపి నాయకులు రత్నపురం బలరాం,మాయ దశరథ,చందా మహేందర్ గుప్తా,ఉత్సవ కమిటీ అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం, బి ఆర్ ఎస్ నాయకులు మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఏ.వి. కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఈరపాక నరసింహ,డాకూరి ప్రకాష్, దర్గాయి హరి ప్రసాద్,భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బ్రాహ్మణపల్లిలో అంగరంగ
# వైభవంగా రాములోరి కళ్యాణం







పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 06. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో, ఆదివారం శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణం అంగరంగ వైభవంగా కొనసాగింది.

గ్రామంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో నిర్వహించిన రాములోరి కళ్యాణానికి ప్రజలందరూ తరలివచ్చి కనులారా వీక్షించి తన్మయత్వం పొందారు. ఆలయ ఆవరణలో అద్భుతమైన పెళ్లి మండపంలో సాగిన సీతారామ కళ్యాణ ఘట్టాన్ని పూజారులు మంత్రోచ్చా రణల మధ్య కొనసాగించి, ప్రజలకు మంచి సందేశం అందించారు. ఈ వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రాజకీయాలకతీతం గా ప్రజలంతా కలిసి మెలిసి రాములవారి కళ్యాణ ఘట్టాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుడిగ సతీష్ గౌడ్ – మానస దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పుల్లూరి మల్లయ్య, పూనం యాకయ్య, ముత్యం శ్రీనివాస్, బుడిగే సతీష్, సమ్మెట శ్రీనివాస్, జున్నూరి వెంకన్న, పబ్బోజు ఏకాచారి, బత్తుల రామన్న, భూపతి శ్రీనివాస్, బత్తుల రమేష్, దోసపాటి శ్రీనివాస్, అమ్మ రాజు భాస్కర్, గోపగాని రవి, దోసపాటి మహేష్, మెరుగు మధు, మేరెడ్డి సురేందర్, పుల్లూరి రాజు, గోపగాని అశోక్, కామ గాని యాకయ్య, దొణికెల రామచంద్రు, పూనం వీరస్వామి, ధారావత్ కీర్యా, బాదావత్ వీరన్న, ముఖ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఏప్రిల్ (06) స్థానిక పోచమ్మ తల్లి దేవాలయం వద్ద శ్రీ భగత్ యూత్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి కళ్యాణోత్సవం పండితులు పాలేరు రంగన్న ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతారాముల కల్యాణంలో రాపల్లి శ్రీనాథ్-లావణ్య,సబ్బన్ లక్ష్మీనారాయణ-ప్రశాంతి దంపతులు కళ్యాణం పైన కూర్చున్నారు. సీతారాముల కళ్యాణం తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి ఆశీర్వాదాలు పొందారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాజీ జడ్పిటిసి బోట్ల పరమేశ్వర్, బోట్ల విశ్వేశ్వర్, సబ్బన్ సుభాష్,పాశీకంటి శ్రీనివాస్,బండ శ్రీనివాస్, దయ్యాల సిద్ధులు,గాడిపెల్లి కృష్ణమూర్తి, నరసింహులు, ద్వారపు శివశంకర్,తిరునగరి శ్రీనివాస్,చిట్టిమిల్ల సిద్ధులు,పిడిశెట్టి తిరుపతి,నమిలే శ్రీనివాస్,ముత్యాల శ్రీనివాస్, ఆడెపు రాములు,పేరపు శ్రీధర్,చిన్నం సిద్ధులు, కుడికాల భానుచందర్,సబ్బన్ నవీన్,ప్రవీణ్,సునీల్,శీల కార్తీక్,పాశీకంటి రోహన్ కుమార్,కుడికాల రాకేష్,సబ్బన్ గణవర్ధన్,ఆడేపు భరత్,సబ్బన్ సాయి,గాడిపెల్లి శ్రీవత్స పాషికంటి దీక్షిత, ఆడెపు సంధ్య, శ్వేత,కుడికాల నందిని, సబ్బన్ సిరి,గాడిపెల్లి సహస్రిని,లహరి,నందిని తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ రాష్ట్రాల ఉత్తమ మోటివేటర్ సుదర్శన్ కు సన్మానం
### - కూర వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు
### - కొడారి వెంకటేష్ జవహర్ బాల్ మంచ్ చైర్మన్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 06తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉత్తమ మోటివేషనల్ ట్రేనర్ గా అవార్డు పొందిన భువనగిరి కి చెందిన ఎల్ఐసి చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కర్నాల సుదర్శన్ ను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం సింగన్న గూడెంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ మాట్లాడుతూ భువనగిరి ప్రాంతానికి గొప్ప గుర్తింపు తెచ్చిన సుదర్శన్ సేవలను కాంగ్రెస్ పార్టీ వినియోగించుకుంటుందన్నారు విద్యార్థులకు,యువతకు నైతిక విలువలపై,జీవిత ఆశయాలపై, జీవితంలో సమస్యలను ఎదుర్కొనే ధైర్యం కలిగించుటకు కర్నాల సుదర్శన్ కృషి చేయాలని ఆయన కోరారు. జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 రోజుల పాటు ఆన్ లైన్, రెండు రోజుల పాటు ఆఫ్ లైన్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కర్నాల సుదర్శన్ ఉభయ రాష్ట్రాల ఉత్తమ మోటివేషనల్ ట్రేనర్ గా అవార్డు పొందడం గొప్ప విషయం అని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలల/కళాశాలల విద్యార్థులకు "టైం మేనేజ్మెంట్,గోల్ సెట్టింగ్,పర్సనాలిటీ డెవలప్మెంట్" లాంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు కర్నాల సుదర్శన్ అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. సదస్సుల ఏర్పాటుకు మా వంతు సహాయ సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాసాల సాయికుమార్ యాదవ్ ,రమేష్,సంపత్, నరేష్,వెంకటేష్,ముకేష్, శ్రీకాంత్, నవీన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా మొగిలి పాకగ్రామంలో మరియు నాతాలగూడెం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం
### - పెద్ద సంఖ్యలో కళ్యాణంలో పాల్గొన్న భక్తులు



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 6.:యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని మొగిలిపాక. నాతాళ్లగూడెం. గ్రామాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు ఆనవాయితి ప్రకారం ఇక్కడ శ్రీరామ నవమి రోజున జరిగే స్వామివారి కల్యాణోత్సవంలో ఎదురుకోళ్ల ఘట్టం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుంది శ్రీరాముడు అశ్వావాహనంపై సీతమ్మ సంప్రదాయ పల్లకిలో దేవాలయం నుంచి కల్యాణోత్సవం కోసం దేవాలయ ప్రాంగణంలోకి మండపానికి తరలించారు, అనంతరం ఆలయాల కళ్యాణ మండపాలలో ఆలయ అర్చకులు కృష్ణమూర్తి బృందంచే వైష్ణవ సంప్రదాయ ప్రకారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో,స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు, ఆలయ చైర్మన్ ముద్రస్వామి లక్ష్మారెడ్డి భారతి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు, ఆలయ ధర్మకర్తలు భక్తులు వడి బియ్యం కట్న కానుకలను సమర్పించుకున్నారు, ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు మామిడి సత్తిరెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య ఆలయ ధర్మకర్తలు ముద్దసాని విజయసింహారెడ్డి ముద్దసాని మంజుల జడిగే వెంకన్న మొగిలిపాక పరశురాం ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి నవీన్ రెడ్డి రఘుపతి యాస అంజిరెడ్డి రెడ్డి మొగిలిపాక గోపాల్ సిద్దయ్య చారి నరేందర్ చారి సాగర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి నాతాళ్ల గూడెం మాజీ సర్పంచ్ ఉలిపే మల్లేశం మాజీ ఎంపీటీసీ మోటే నరసింహ ఆలయ ధర్మకర్తలు ఎం శ్రీశైలం ఎం పరంధాములు ఆర్ వెంకటేశం పి పాండు పి దాసు జి స్వామి యు సంజీవ ఎన్ లింగస్వామి కె రాజశేఖర్ యు లింగస్వామి కే సంజీవ బెలిదే వెంకటేశం గుప్తా భక్తులు తదితరులు పాల్గొన్నారు,

## జాన్ పహాడ్ గ్రామం
# వైభవంగా రాములోరి కళ్యాణం





పాలక వీడు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6:సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ చైర్మన్ పేరూరి నాగయ్య, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు జగదీషార్యులు వారి కుమారుడు సతీషార్యులు వారి చేతుల మీదుగా శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు ఇట్టి కల్యాణ మహోత్సవానికి గ్రామంలో ఉన్న ప్రముఖులు, మహిళలు, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం, జరిపించారు, ఇట్టి కార్యక్రమానికి జాన్ పహాడ్, జాన్ పహాడ్ దర్గా, కొత్త తండా, చెరువుతండా గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు,.

## రామయ్య కళ్యాణం అంగరంగ
# వైభవంగా ఉత్సవాలు

తెలంగాణ పత్రిక:చారకొండ మండలం జేపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం జేపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ గుణగంటి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయం విద్యుత్ దీపాలతో తెలంగాణ సాంప్రదాయాలతో కొబ్బరి ఆకుల తోరణం తోకళ్యాణమండపం ముస్తాబ్ గ్రామ ప్రజలను భక్తులను ఆకట్టుకున్నది. మంచినీటి వసతి భక్తులకు కల్పించారు,సీతారాముల కళ్యాణ ఉత్సవానికి గ్రామంలోని కాకుండా ఇతర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని,కళ్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణనిర్వహించామని,భక్తులు శ్రీరాముల కల్యాణోత్సవం విజయవంతం చేశారని చైర్మన్ తెలిపారు.



## కమనీయం రాములోరి కళ్యాణం..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 6: శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణం మండల కేంద్రం నెల్లికుదురు తో పాటు వివిధ గ్రామాలలో ఆదివారం అత్యంత వైభవపేతంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మేచరాజు పల్లి లో జరిగిన కళ్యాణ మహోత్సవానికి సదాశయ వరంగల్ జిల్లా చైర్మన్ సమాజ సేవకులు మన ఊరు మన గుడి ట్రస్ట్ నూతన చైర్మన్ డా.నాళ్ళ వేణుమాధవ్, నళిని దంపతులు రూ.50 వేలు విరాళం అందజేశారు.వేడుకలో పాల్గొన్నారు. మాజీ సర్పంచి దంపతులు దేవేందర్రావు లక్ష్మి, మాజీ ఎంపీపీ దంపతులు నవీన్ రావు మాధవి, రామాలయ భూ దాన దాతలు పోడి పోడి పొన్నమనేని హనుమంతరావు,మోహన్ రావు,ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు. శ్రీరామగిరి,మదనతుర్తి, మునిగల వీడు, సీతారామపురం, బ్రాహ్మణ కొత్తపల్లి, పార్వతమ్మ గూడెం,రామన్నగూడెం, నరసింహుల గూడెం తదితర గ్రామాలలో స్వామివారి కళ్యాణం కనుల పండువలా జరిపించారు.

## అనుమానా స్పద స్థితిలో రెండు ఎకరాల మొక్కజొన్న చేను దగ్ధం



నల్లబెల్లి ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన మూడిక వీరన్న కమలమ్మ రెండ ఎకరాల మొక్కజొన్న చేను అనుమానాస్పద స్థితిలో దగ్ధమైంది వీటిలో ఎకరానికి లక్ష రూపాయల చొప్పున రెండు ఎకరాలకు రెండు లక్షల రూపాయల నష్టం వాటిలినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ తెలియజేశారు. సంఘటన స్థలాన్ని ఫైర్ సిబ్బంది పోలీస్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది పరిశీలించారు. ఫైర్ హెడ్ కానిస్టేబుల్ అయూబ్. ఫైర్ సిబ్బంది రాజు. స్థానిక పోలీస్ సిబ్బంది. వినయ్. రెవిన్యూ సిబ్బంది. హరీష్. లు పరిశీలించారు. వీరి వెంట స్థానిక నాయకులు. మాజీ సర్పంచ్ రాజారామ్ మాజీ ఎంపీటీసీ వీరస్వామి. బత్తిని మల్లయ్య. పాండవుల రాంబాబు మేడిపల్లి రాజు. హరీష్ వైరాల మధు తదితరులు ఉన్నారు..

## కన్నుల పండుగగా కోదండరాముని కళ్యాణం



నల్లబెల్లి ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక): నల్లబెల్లి మండలం శనిగరం గ్రామంలోని శివాంజనేయ ఆలయం లో కన్నుల పండుగగా కోదండ రాముని కళ్యాణం ఆదివారం జరిగింది. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల బంధం అజరామరమైనది.లోక కళ్యాణం కారకం సీతారాముల కళ్యాణం. జన్మ పరంగా వచ్చే మలిన ఖర్మలు ఈ సందర్బంగా తొలిగిపోయే అవకాశం ఉంటుందనే నమ్మకం భక్తుల్లో ఉంటుంది. ఈ కళ్యాణ మహోత్సవం లో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సీతా రాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ భక్తి మార్గంలో నడిచే సీతా రాముల ఆశీర్వాదాంతో ప్రతి ఇంటిలో రాముడి ఆశీర్వాదాంతో శాంతి, సౌభాగ్యం కలగాలని,సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ దేగల మల్లికాంబ -రమేష్ దంపతులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరైన మాజీ ఎంపీపీ డాక్టర్ బానోతు సారంగబలి

నల్లబెల్లి ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామంలో శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా హనుమాన్ దేవాలయంలో శ్రీ వరసిద్ధ వినాయక భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరైన నల్లబెల్లి మాజీ ఎంపీపీ డాక్టర్ బానోతు సారంగపాణి ,కళ్యాణం అనంతరం…సీతారాముల కళ్యాణం సందర్భంగా కళ్యాణం మహా అన్నదానం దాత గా ఆర్థిక సహాయం అందించినందుకు గాను శ్రీ వర సిద్ధ వినాయక భక్తమండలి గ్రామ ప్రజలు మాజీ ఎంపీపీ ని శాలువాతో సన్మానం చేయడం జరిగింది మరియు గ్రామంలో ఇంత బ్రహ్మాండంగా సీతా రామ కళ్యాణ మహోత్సవం నిర్వహించిన శ్రీ సిద్ధ వినాయక భక్తమండలి కమిటీ సభ్యులను మాజీ ఎంపీపీ శాలువతో సన్మానం చేయడం జరిగింది. గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. గ్రామంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు ,ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు ,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



# 300 వ్యాధులకు అద్భుతమైన సంజీవినిమునగ ఆగు

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక ) మునక్కాయలు నిత్యం మనం తినే ఆహారమే. అయితే మునక్కాయలే కాకుండా ఆకులోనూ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలున్నాయని పరిశోధనల్లో వెల్లడైంది. అసలు 4, 5వేల ఏళ్ల నుంచే మన పూర్వీకులు మునగాకును మెడిసిన్ తయారీలో వినియోగిస్తున్నారంటే ఆ ఆకు గొప్పతనం ఇట్టే అర్థమవుతుంది. ఆయుర్వేదంలో 300లకుపైగా వ్యాధులను నయం చేయడానికి ఈ మునగాకును ఉపయోగిస్తారు. అందుకే దీనిని సాంప్రదాయకైన మందుగానూ చెబుతుంటారు మన పెద్దలు. మునగాకులో ఉన్న అద్భుతమైన అద్భుతమైన ఔషద గుణాలు. మునగాకుల్లో విటమిన్స్, ఎమినో యాసిడ్స్, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. క్యారెట్లు తింటే మాత్రమే వచ్చే విటమిన్ %ూ%ని పదిరెట్లు అధికంగా మునగాకు ద్వారా పొందొచ్చు. కళ్ల వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ లో మునగాకును వాడతారు.– పాల నుంచి లభించే క్యాల్షియం 17రెట్లు అధికంగా మునగాకు నుంచి వస్తుంది.– పెరుగు నుంచి పొందే ప్రోటీన్లను 8రెట్లు అధికంగా మునగాకు నుంచి పొందవచ్చు.– అరటిపండ్ల నుంచి పొందే పొటాషియం 15రెట్లు అధికంగా ఎండిన మునగాకు నుంచి పొందవచ్చు.– మహిళలు రోజుకి 7గ్రాముల మునగాకు పొడిని 3 నెలల పాటు రెగ్యులర్ గా తీసుకుంటే 13.5శాతం బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గాయని పరిశోధనల్లో తేలింది.–ఐదు రకాల క్యాన్సర్లకు అద్భుత ఔషదం మునగాకు. లంగ్, లివర్, ఒవేరియన్, మెలానోమా వంటి క్యాన్సర్లను నిరోధించే సత్తా ఉందని తాజా పరిశోధనల్లో తేలింది.– యాంటీ ట్యూమర్ గానూ ఆకు వ్యవహరిస్తుంది.– థైరాయిడ్ ను రెగ్యులేట్ చేసే న్యాచురల్ మెడిసిన్ మునగాకు.–మునగాకులో ఉండే క్లోరోజెనిక్ యాసిడ్ ద్వారా బ్లడ్ లో షుగర్ లెవల్స్ ని కంట్రోల్ చేస్తుందట.– మునగాకులో ఎ, సి విటమిన్లు పుష్కలంగా వున్నాయి. 6మనం డబ్బులిచ్చి కొనే ఏ ఆకుకూరల్లోనూ మునగాకు స్థాయిలో ఈ విటమిన్లు వుండవు.– అలాగే కాల్షియం, పాస్పరస్, ఐరన్ కూడా మునగాకులో పుష్కలంగా వుంటాయి.– వందగ్రాముల మునగాకులో వుండే పోషక పదార్థాలను ఒక్కసారి పరిశీలిద్దాం: నీరు –75.9 శాతం. పిండి పదార్థాలు 13.4 గ్రాములు. ఫ్యాట్స్ – 17 గ్రాములు. మాంసకృత్తులు – 6.7 గ్రాములు– కాల్షియం – 440 మిల్లీ గ్రాములు.– పాస్పరస్ – 70 మిల్లీ గ్రాములు– ఐరన్ – 7 మిల్లీ గ్రాములు.– 'సి' విటమిన్ – 200 మిల్లీ గ్రాములు.– ఖనిజ లవణాలు – 2.3 శాతం. పీచు పదార్థం– 0.9 మిల్లీ గ్రాములు.– ఎనర్జీ –97 కేలరీలు.– ఔషధ విలువలు అద్భుతం– ప్రారంభ దశలో వున్న కీళ్ళ నొప్పులకు మునగాకు దివ్య ఔషధం. మునగాకును నూరి కట్టుకడితే తగ్గిపోతాయి.– మునగాకును నూరి లేపనంగా రాయడం, కట్టు కట్టడం ద్వారా చర్మరోగాలు, వ్రణాలు నివారణ అవుతాయి. – మునగాకు రసాన్ని సేవించడం ద్వారా దృష్టి మాంద్యము, రేచీకటి తొలగిపోతాయి.– మునగ ఆకులలో అమినో ఆమ్లాలు వుంటాయి. అందువల్ల మాంసకృత్తుల లోపాల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చు. – గర్భిణులకు, బాలింతలకు మునగాకు రసం అమృతంతో సమానం.– మునగాకు రసాన్ని దోసకాయ రసంతో కలిసి ప్రతిరోజూ సేవిస్తే గుండె, కాలయం, మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు క్రమంగా తొలగిపోతాయి.– మునగ రసం రక్తహీనతను నివారిస్తుంది.– మునగాకుతో మరికొన్ని ఉపయోగాలు:– మునగాకుల రసాన్ని పాలలో కలసి పిల్లలకు అందిస్తే వారి ఎముకలు బలంగా తయారవుతాయి. – గర్భిణులు, బాలింతలకు ఇస్తే వారికి అవసరం అయిన కాల్షియం, ఐరన్, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. – తల్లులతోపాటు, పాలు తాగే పిల్లలు కూడా ఆరోగ్యంగా వుంటారు.– పాలిచ్చే తల్లులకు మునగాకును కూరగా వండి పెడితే పాలు పెరుగుతాయి.– గుప్పెడు మునగాకులను వంద మిల్లీలీటర్ల నీటిలో వేసి ఐదు నిమిషాలు ఆ నీటిని కాచి చల్లారనివ్వాలి. ఆ నీటిలో కొంచెం ఉప్పు, మిరియాలపొడి, నిమ్మరసం కలిపి తాగితే ఆస్థమా, టీబీ, దగ్గు తగ్గుతాయి.– మునగాకు





రసం ఒక చెమ్చా తీసుకుని దాన్ని గ్లాసు కొబ్బరినీళ్ళలో కలిపి, కాస్తంత తేనె కలిపి ఇస్తే విరోచనాలు తగ్గిపోతాయి.– మునగాకు రసానికి నిమ్మరసాన్ని కలిపి ముఖానికి రాస్తే మొటిమలు, బ్లాక్ హెడ్స్ పోతాయి. ముఖ్యంగా కాల్షియం లోపాన్ని ఎదుర్కొనే మహిళలకు మునగాకు వరప్రదాయిని. అలాంటివారు విరివిగా మునగాకును ఏదో ఒక రూపంగా ఉపయోగిస్తూ వుంటే వారిలోని కాల్షియం పెరుగుతుంది. మరి ఇన్ని మంచి లక్షణాలున్న మునగాకును మునగకాయలను నిర్లక్ష్యం చేయడం తగునా..

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే

# అంబేద్కర్‌కు నిజమైన నివాళి

### ఉచిత వైద్య శిబిరంలో కెవిపిఎస్ అధ్యక్షుడు పాలడుగు నాగార్జున

### 300 మందికి పైగా వారికి ఉచిత వైద్య సేవలు-సామాజికవేత్త డాక్టర్ జె.రాజు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 6: పేదలకు మెరుగైన వైద్యం అందినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నిజమైన నివాళులు అని కె వి పి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండేటి శ్రీను, పాలడుగు నాగార్జున అన్నారు. జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని వినోబా నగర్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆ రాజ్యాంగమే నేడు అన్ని వర్గాలకు సంక్షేమం అందిస్తుందని గుర్తు చేశారు. సమాజంలో పేదలు అనేక రుగ్మతులతో ఇబ్బందులు పడుతున్నారని పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించి వారిని ఆదుకోవాలని వైద్యులను సూచించారు. అంబేద్కర్ సూచించిన మార్గాన్ని నేటి యువత ఆచరించాలని కోరారు. సామాజిక సేవ చేయాలని ఆలోచనతో యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతోమంది పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి పైగా వారికి ఉచిత వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, సామాజికవేత్త డాక్టర్ జె రాజు,వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడవత్



రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు రేమిడాల పరశురాములు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, జనయేత్రీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ జై భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు దైదసత్యం జై భీమ్ యూత్ అధ్యక్షులు గోలి సందీప్ రిటైర్డ్ సూపర్డెంట్ కోడైరెక్క మట్టయ్య, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు మాడుగుల శ్రీనివాస్ డాక్టర్లు ఈసం జానకి రాములు కోడి రెక్క వసంత డాక్టర్ పొలిశెట్టి మమత డాక్టర్ బాలాజీ డాక్టర్ నాగు డాక్టర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో సీతారాముల కళ్యాణం



నర్సంపేట ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక): నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు ఈరోజు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం వేడుక నిర్వహించగా వేద పండితులు నిశాంత్ శర్మ సీతారాముల కల్యాణ వేడుక భక్తులకు వినసొంపుగా వివరిస్తూ కళ్యాణం జరిపించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు శింగిరికొండ మాధవ శంకర్ గుప్త రజిని, బొద్దుల దివాకర్ త్రివేణి చింతల కమలాకర్ రెడ్డి కందికొండ తిరుపతి అప్పల కుమారస్వామి దొడ్డ రవీందర్ గుప్తా, దేవునూరి అంజయ్య గుప్తా శ్రీరామ్ ఈశ్వరయ్య భూపతి లక్ష్మీనారాయణ వజినేపల్లి వెంకటేశ్వర్లు శారద ఇరుకుల్లా వీర లింగం పిన్న రామనాథం సింగరకొండ వేణుగోపాల్ అనంతుల రామనారాయణ పాలకుర్తి శ్రీనివాస్ వజినేపేల్లి శ్రీనివాస్ దొడ్డ వేణు మల్లెల రాజు కార్తీక్ కిరణ్ ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ఆలయ గుమస్తా దేశి రాము భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నేరేడుచర్ల శివాజీ నగర్ అంగరంగ గా వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6: నేరేడుచర్ల పట్టణం శివాజీ నగర్ నందు శ్రీ కోదండరామాలయం నందు శ్రీ సీతారామ దివ్య కల్యాణ మహోత్సవం ఘనంగా జరిపారు ఉదయం నుంచి కాలనీ పెద్దలు యువకులు భక్తులు ఆలయాన్ని పూలు మామిడి తోరణాలు కట్టి సర్వాంగ సుందరంగా కళ్యాణ వేదిక సిద్ధం చేశారు అనంతరం సీతారామచంద్రస్వామివారి విగ్రహాలకు భావి వద్ద మంగళ స్నానాలు భావించి పట్టు వస్త్రాలు సమర్పించి తిలకాలు దిద్ది మంగళ వాయిద్యాలతో కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి వేదికపై లోక కళ్యాణర్థం వేదమంత్రాలనడుమ స్వామివారి దివ్య కళ్యాణాన్ని అత్యంత వైభవపేతంగా జరిపించారు అనంతరం తీర్థప్రసాదాలు పానకాలు పంపిణీ చేశారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు రి మల్లయ్య శ్రీను శ్రీకాంత్ వెంకట్ శ్రీనివాస్ జయరాజ్ అజయ్ సైదులు నాగయ్య



అమరవరపు కార్తీక్ వెంకటేశ్వర్లు మచ్చ నరేందర్ నందిపాటి మట్టయ్య మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక) పరకాల పట్టణంలో ఆదివారం రోజు రామాలయం శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో జరిగిన శ్రీ సీతారామ స్వామివారి కల్యాణోత్సవ వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఆలయ పూజారులు పూర్ణ కుంబంతో స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు.స్వామివారికి ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ప్రజలపైన శ్రీ సీతారామ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక06శ్రీరామనవమి ని పురస్కరించుకుని చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.అన్ని గ్రామాల్లో ఆలయాల వద్ద పందిళ్లు ఏర్పాటు చేసి అశేష జనవాహిని మధ్యలో కళ్యాణ కార్యక్రమం ఏర్పాటు చేసి పురోహితుల వేద మంత్రాల నడుమ రాముల వారు సీతమ్మ వారి మెడలో తాళి కట్టారు ఈ యొక్క ఉత్సవాల్లో వివిధ జంటలు పాల్గొన్నారు.కళ్యాణం అనంతరం వడపప్పు,పానకాలు భక్తులకు పంచిపెట్టారు.కొన్ని గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.అదే విధంగా గ్రామాల్లో పుర వీధుల గుండా స్వామి వారి పల్లకి ని భజన గీతాలతో ఊరేగింపు చేశారు.ఉత్సవాల్లో భాగంగాబండ్ల పందేలు నిర్వహించారు. కార్యక్రమాల్లో వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కల్లూరు లో బిజెపి జెండా పండుగ..

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మండలం , కల్లూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ యువ నాయకులు నందిపాటి హిందూజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. భాజాపా జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు , భాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల వెంకటేశ్వర్లు పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. మాట్లాడుతూ దేశ రక్షణ – అభివృద్ధి, ధర్మ పరిరక్షణ కొరకు నిర్మితమైనటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం చేయటంలో కృషి సలిపిన భారతీయ జనతా పార్టీ అగ్రనాయక త్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ.. వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ,మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పాయ్ ల సేవలను కొనియాడుతూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో… బిజెపి సీనియర్ నాయకులు అంబటి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి, పల్లె పంగ వీరబాబు, బూత్ అధ్యక్షులు పుల్లెంల సతీష్ గౌడ్, కంపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పుల్గర్ చర్ల గ్రామంలో సబ్ స్టేషన్ మంజూరు

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 తెలంగాణ పత్రిక: తెలంగాణ లిమిటెడ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ సిస్టమ్ ఇంప్రూవ్ మెంట్ ప్రాజెక్ట్స్ వనపర్తి డివిజన్లోని వీపనగండ్ల మండల పుల్గర్ చర్ల గ్రామానికి 250.43 లక్షల అంచనా వ్యయంతో సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ బిజ్జ నరేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు నిత్యం లో వోల్టేజ్ తో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే, గ్రామంలో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండడానికి నాగర్ల రఘునాథరెడ్డి కృషితో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో ఉన్న అనుబంధంతో గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేయించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 40 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు సిసి రోడ్లు సైడ్ డ్రైనేజ్ ఎస్సీ కాలనీలో వినియోగిస్తారు. అదేవిధంగా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, గత సంవత్సరంలోనే గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా 5 లక్షల రూపాయల తో రెండు బోర్లు వేయించి వాటికి మోటర్లు ఫిట్ చేసి మంచి నీటి ఎద్దడి లేకుండా చేశారు, 10 లక్షల రూపాయలతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ చేపట్టడం జరిగింది, అదేవిధంగా గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ దేవాలయం కొరకు 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దేవాలయ భూమి పూజ త్వరలో జరుగుతుంది, గ్రామంలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతే పక్క గ్రామాలకు వెళ్లి చూయించుకునే ప్రజల ఇబ్బంది పడుతున్నారని గుర్తించి గ్రామంలోనే ఆరోగ్య కేంద్రాన్ని బిల్డింగ్ మంజూరు చేయించి నిర్మాణ పనులు జరుగుతున్నాయి త్వరలోనే మంత్రివర్యులు ప్రారంభిస్తారు

## బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన చల్ల శ్రీలతరెడ్డి



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి అధ్యక్షతన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా జెండా ఆవిష్కరణ చేసిన చల్ల శ్రీలతరెడ్డి ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడంతోనే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు పర్యాయాలుగా అవినీతి లేకుండా దేశంలో పాలన కొనసాగిస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు.ఇట్టి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ %ు% గరిడేపల్లి, పాలకవీడు మండల అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, నరినాయక్, జిల్లా కౌన్సిల్ మెంబెర్స్ సత్యనారాయణరెడ్డి, విజయ్, బిజెపి నాయకులు రమేష్, వెంకటేశ్వర్లు, అశోక్, పోకల వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, జెనిగల శ్రీను, మెట్టు మధు సోమయ్య, నరేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగయ్య, శంకర్ రెడ్డి, రాజేష్ రెడ్డి, నాగయ్య, సైదులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ కు సత్కారం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 06:రాజాపేట పట్టణానికి చెందిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ను ఆదివారం అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద పురగిర క్షత్రియ కులస్తులు సత్కరించారు.శ్రీరామనవమి సందర్భంగా ఆలయం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరగగా పురగిర క్షత్రియ కులస్తులు గ్రామంలోని ఇతర కులాలకు చెందినవారు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంచాల భద్రయ్య,మాడిశెట్టి సత్యనారాయణ,సోమసాని రాజమల్లయ్య ఇతర నాయకులు పెద్దలు పాల్గొనగా అనంతరం అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. కార్యక్రమం సందర్భంగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ను శాలువా పూలమాల తో సత్కరించి అభినందించారు.

## అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 6:రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం పలు రైస్ మిల్లులను సందర్శించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఓ రైస్ మిల్లు వద్ద ధాన్యం కొనుగోలుకు నిరాకరించడంతో మిల్లు యజమానితో మాట్లాడి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో ఆయకట్టులో రైతులు అత్యధికంగా సన్న రకం దాన్యాన్ని పండించారని ధాన్యం కొనుగోలు చేయడంలో మిల్లర్లు సాకులు చూపి నిరాకరిస్తున్నారని ఆరోపించారు. మిల్లులకు వద్దకు వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశించిన మిల్లర్లు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ధాన్యం పచ్చిగా ఉన్న పచ్చ గింజలు ఉన్న, డ్రై ఉన్న కొనుగోలు చేయడం లేదని దీనివల్ల రైతులు బిల్లుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా హెచ్ఎంటి రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని దీనివల్ల ఆ పంట సాగు చేసిన రైతులు దాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అంతేకాకుండా ధాన్యం మద్దతు ధర కు 200 రూపాయలకు తగ్గించి ధర వేస్తున్నారని, వేయింగ్ కాంటాల వద్ద మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిల్లుల వద్దకు వచ్చిన ప్రతి దాన్యపు గింజను కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా నాయకులు పాధూరి గోవర్ధన తదితరులు ఉన్నారు.

## శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవాల పాల్గొన్న ఎమ్మెల్యే-బి.ఎల్.ఆర్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 6:మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల శ్రీ శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ మద్యం తయారీ ముఠా సభ్యులు అరెస్టు

### వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)-

### 600 లీటర్ల స్పిరిట్,660 లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం





తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 6: అక్రమంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా ని అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీసులు. జిల్లా ఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం:చండూర్ మండల కేంద్రానికి చెందిన మహ్మద్ జానీ పాషా అనే వ్యక్తి గతంలో హైదరాబాద్ చైతన్య పురి లో మటన్ షాపులో పనిచేసేవాడు. అదే సమయంలో అక్కడికి తుర్క యంజాల్ కి చెందిన శ్రీనివాస్ తో పరిచయం ఏర్పడి అతని దగ్గర 2016 లో రెండు సంవత్సరాలు దాకా డ్రైవర్గా పని చేసే క్రమంలో అతని బామ్మర్ది అయినా బెంగుళూర్కి చెందిన శ్రీనివాస్ గౌడ్ తో పరిచయం ఏర్పడి అతను కర్నాటక రాష్ట్రం నుండి ముడి సరుకు తీసుకు వచ్చి హైదరాబాద్ శివారు లో నకిలీ మద్యం తయారు చేస్తూ 2019 సంవత్సరంలో పలు కేసులు నమోదు అయింది.గత ఆరు నెలల క్రితం కర్ణాటక చెందిన శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి జానీకి ఫోన్ చేసి రానున్న ఎలక్షన్లలో మద్యం ఎక్కువ సేల్ అయితది కావున స్థానికంగా ఏదైనా అనువైన ప్రదేశం చూపిస్తే నకిలీ మద్యం తయారు చేసి ఇస్తాను అని చెప్పి నెరస్థుల వద్ద నుండి ముందస్తుగా ఒక ఐదు లక్షలు ఇస్తే 10 లక్షలు విలువ గల మద్యం తయారు చేసి ఇస్తానని చెప్పగా,జానీ పరిచయస్తుడు అయిన ఎర్రజల్ల రమేష్, చండూర్ కి చెందిన దోమలపల్లి యాదగిరి అలియాస్ మంగలి గిరిలు కలిసి ఇట్టి విషయం గురించి తెలిపి నాంపల్లి మండలం గానుగల్లిలో ఉన్న రమేశ్ (కోళ్ళ ఫారం) దగ్గర తోటలో పెడదామని నిర్ణయించుకున్నారు.జానీ రమేష్ , యదగిరి లు కర్ణాటక చెందిన శ్రీనివాస్ గౌడ్ తో మాట్లాడి ఈ సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారంలో వారు కన్ఫర్మ్ చేసుకుని 5 డ్రమ్ముల స్పిరిట్ తీసుకువచ్చి రమేష్ తోటలో పెట్టినారు. ముగ్గురు కలిసి ఎర్రజల రమేష్ మరియు మంగళి యాదగిరి తలా 2 లక్షలు వేసుకొని మొత్తం 6 లక్షల రూపాయలు శ్రీనివాస్ గౌడ్ కి యిచ్చినారు.కర్ణాటక చెందిన శ్రీనివాస్ గౌడ్ వచ్చి రాగానే నెరస్తులను వెంటనే ఒక 10 లీటర్ల క్వాంటిటీ కలిగిన 40 బిస్లెరి వాటర్ బాటిల్స్ తీసుకురమ్మని తెలుపగా నెల రోజుల క్రితం వారు 40 దాకా బిస్లరీ వాటర్ బాటిల్స్ తీసుకొచ్చి రెండు స్పిరిట్ డ్రమ్ములలో సదరు శ్రీనివాస్ గౌడ్ తెచ్చిన మూడు రకాల ఫ్లేవర్స్ దాదాపు ఒకటి మూడు లీటర్ల ఉన్నవి తీస్కోని వచ్చి అందులో కలిపి దాదాపు రెండు డ్రమ్ముల స్పిరిట్ ను కల్తీ మద్యంగా తయారు చేసి సుమారు 20 లీటర్ల పరిమాణం గల 40 బబుల్స్ లలో నింపి రెండు మూడు రోజులు అట్లా పులియ బెట్టి తర్వాత ఒక్కొక్క బబుల్ ని 10,000/- రూపాయలకి అమ్మమని చెప్పినాడు. అలా వీరు ముగ్గురు కలిసి మునుగోడ్ లో గల వైన్ షాప్లో పార్ట్నర్ అయిన జాల వెంకటేష్ ని కలిసి మద్యం సరఫరా చేస్తాము అంటే అతను ప్యాకింగ్ సరిగా లేదు ప్యాకింగ్ సరిగ్గా ఉంటే తీసుకుంటాను అని చెప్పినాడు, తర్వాత రమేశ్ వాళ్ల అత్తగారి ఊరు అయిన జి. యడవెల్లి గ్రామంలో రమేశ్ కి పరిచయం ఉన్న బొమ్మరబోయిన భార్గవ్ ను సంప్రదించగ అతడు 10000 రూపాయలు ఇచ్చి 20 లీటర్ల బబుల్స్ 4 తీసుకొని అతనికి తెలిసిన బెల్ట్ షాప్ నిర్వహకులని మద్యం సరఫరా చేస్తా అని అడిగితే వారు కూడా నిరాకరించారు. జానీ పాషా డ్రైవరు అయిన సాయం ఉపేంద్ర కు కూడా డబ్బులు ఇస్తామని మద్యం ని ఆటో లో చెప్పిన ప్లేస్ కి చేరవేయాలని చెప్పినారూ. ఈ విదంగా కల్తీ మద్యం తయారుచేసి ప్రజలకు సరఫరా చేసే క్రమలో వీరిని పట్టుకొని విచారింగా నేరం ఒప్పుకున్నారు. ఇట్టి కల్తీ మద్యం ప్రజలకు గనుక తాగినట్లయితే ప్రజలకు ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున వీరిపై నాంపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడమైనది. అదే విధంగా చండూరు మండలం దుబ్బగూడెం గ్రామంలో ఒక గుడిసెలో నెరస్తులకు సంబంధించిన 20 బబ్బులస్ 400 లీటర్స్ స్వాధీన పర్చుకొని ఎక్సైజ్ చండూర్ పోలీస్ వారు కేసు నమోదు చేసినారు.ఐదుగురు నిందితులు అరెస్ట్ చేసి వీరి వద్ద నుండి 600 లీటర్ల స్పిరిట్ మరియు అక్రమంగా తయారు చేసిన 660 లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల వివరాలు :

ఏ -1 ఎర్రజెల్ల రమేశ్ (45)సాయి నగర్, చండూర్ గ్రామం & మండలం, ఏ -2శ్రీనివాస్ గౌడ్, నివాసం బెంగుళూరు ( పరారీలో ఉన్నాడు) ఏ-3మహమ్మద్ జానీ పాషా(43)భగత్ సింగ్ కాలనీ, చండూర్ గ్రామం & మండలం.ఏ -4 దోమలపల్లి యాదగిరి చండూర్ గ్రామం %ు% మండలం (పరారీలో ఉన్నాడు). ఏ- 5 బొమ్మరాబోయిన భార్గవ్జి యడవెల్లి, కనగల్ మండలం ఏ- 6 సాయం ఉపేంద్ర చండూర్ గ్రామం %ు% మండలం. ఏ -7జాల వెంకటేష్ కస్తాల గ్రామం, చండూర్ మండల.ఇట్టి నేరస్తులను పట్టుకోవడములో దేవరకొండ ఏఎస్పి పి.మౌనిక (ఐపీఎస్)పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ సీఐ రమేశ్ బాబు, ఎస్ఐ లు మహేందర్, శివ ప్రసాద్ నాంపల్లి సర్కిల్ సిఐ శ్రీ రాజు ఆద్వర్యములో నాంపల్లి ఎస్ఐ ఎం శోభన్ బాబు,నాంపల్లి పోలీసు స్టేషన్ సిబ్బంది , ఎక్సైజ్ పోలీస్ కలిసి సంయుక్తంగా నేరస్థులను పట్టుకున్నారు.ఇట్టి నేరస్థులను పట్టుకోవడములో ప్రతిభ కనభర్చిన సిబ్బందిని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రత్యేకముగా అభినందించారు.

## అధిక జనసంద్రత భారీ బందోబస్తు మధ్య రాములోడి కళ్యాణం

### - ఆలయానికి రెండు కోట్లు మంజూరు చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు





నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలో రెండో అపరా భద్రాద్రి పేరుగాల్సిన సీతారామయ్య ఆలయంలో కన్నుల విందుగా అంగరంగ వైభవంగా సీతారాముడు కళ్యాణం భారీ జన సంద్రత , భద్రత మధ్యన కళ్యాణం ఘనంగా జరిగింది. సిరిసనగండ్ల గుట్ట సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి హాజరయ్యారు. సీతారాముడికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తీసుకురాగా వారి చేతుల మీదుగా సీతారామ కళ్యాణం ఏర్పాటు జరిగింది. సీతారామచంద్రస్వామి కళ్యాణానికి మాజీ నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్, పొల్యూషన్ నెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, ఏకత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్ శ్రీ సీత రామ కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రెండో అపర భద్రాద్రి గా చరిత్ర ఉందని సిరిసనగండ్ల ఈ దేవాలయం ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని మన ప్రాంతం ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న సందర్భంలో వారి దృష్టికి తీసుకెళ్లి భారీ నిధులను దాదాపు 50 నుంచి 100 కోట్ల వరకు సీతారామచంద్రస్వామి ఆలయానికి మంజూరు చేయమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి సీఎం దృష్టికి తీసుకెళ్ళాము అని మరొకసారి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల రవి కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చేయడానికి లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు అలాగే ప్రజలు కు శ్రీరామ ఆశీస్సులు ఎల్లవేళలా ఎప్పుడు ప్రజలకు ఉండాలని వర్షాలు బాగా కురవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సిరసనగండ్ల ఆలయానికి తక్షణమే రెండు కోట్ల రూపాయల నిధులను విడుదల చేస్తానని ఆయన అన్నారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ సిరిసనగండ్ల ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. గత ప్రభుత్వం చేయలేకపోయింది మన ఇదే నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రంలో ఉండటం మంచి పరిణామం. గత కొద్దిరోజుల కిందట ఢిల్లీలో ఎండోమెంట్తో కార్యాలయంలో సిరసనగండ్ల ఆలయం గురించి చర్చించడం జరిగింది. చిరుజల్లు ఆలయానికి 50 కోట్ల రూపాయల నిధులను తొందర్లోనే ఎండోమెంట్ ద్వారా మంజూరు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు కాంగ్రెస్ మండల నాయకులు, తాలూకా నాయకులు, జిల్లా , మండల అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోటార్ కరెంటు వైర్ తగిలి వ్యక్తి మృతి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 6:మిర్యాలగూడ మండలం దుబ్బ తండా గ్రామానికి చెందిన మాలోతు బద్రు (60)శ్రీనివాస నగర్ గ్రామ శివారులోని మాలోతు బాలు పొలం వద్దకు పచ్చ గడ్డి కోయడం కోసం వెళ్లి పొలంలోని బోరుబావి వద్ద పచ్చగడ్డి కోస్తుండగా ప్రమాదవశాత్తు కొడవలి బోరు మోటర్ కరెంటు వైర్ కు తగిలి కరెంట్ షాక్ తో చనిపోగా మృతుని గురించి వెతుకుతున్న కుటుంబ సభ్యులు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మాలోతు బాలు పొలంలో మృతుని శవాన్ని గుర్తించి మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించారు.మృతుని కుమారుడు మాలోతు లచ్చు సాధ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



నంగునూరు ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక):బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన తేలు శ్రీశైలం కుమారుడు వంశీ తేజ పుట్టిన రోజు సందర్భంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో బాటసారులు మంచినీటి కోసం ఇబ్బందులు పడకుండా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బాల వికాస మహిళా సంఘాల మహిళలు, గ్రామస్తులు, బాల వికాస మహిళా సమన్వయకర్తలు సుజాత, లక్ష్మి, అన్నమేరి తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ ప్రతినిధి ఏప్రిల్:06( తెలంగాణ దినపత్రిక )రామయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు.శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల పరిధిలోని రాజపేట్ గ్రామ శివారులోని అరణ్య ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థం ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు.ముందుగా శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ అష్టఐశ్వర్యాలు,ఆయురా రోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



ఊరుకొండ ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలో సీతరాముల కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగాయి.శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండల పరిధిలోని మాదారం, రాంరెడ్డి పల్లి, రాచలపల్లి,ముచర్ల పల్లి, రేవల్లి, జగబోయిన్ పల్లి, జకినాలపల్లి, నర్సంపల్లి గ్రామాలలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఊరుకోండపేటలో ప్రతి యేటా శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి సన్నిధిలో సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు.ఇట్టి కళ్యాణం దేవాలయ పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మెన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి వధువు సీతమ్మ వైపు నుండి మిగతా పాలకమండలి సభ్యులు వరుడు శ్రీరాముడు వైపు ఉండి కళ్యాణం అశేష భక్తుల మధ్య వేద మంత్రాలతో ఆలయ అర్చకులు సిరివెల్లి దత్తత్రేయ శర్మ, ప్రవీణ్ శర్మ, శ్రీను శర్మ ఈ కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఈ కల్యాణ మహోత్సవ ఘట్టాన్ని తిలకించడానికి మండలంలోని పలు గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గోని స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కల్యాణ మహోత్సవం సందర్బంగా భక్తులకు ఎలాంటి అవంచనియా సంఘటనలు జరగకుండా దేవాలయ అధికారులు, ఊరుకొండ పోలీస్ ఆధ్వర్యంలో భద్రత కట్టుదిట్టం చేశారు. సాయంత్రం పాలక మండలి ఆధ్వర్యంలో సీతారాముల శోభా యాత్ర ఊరుకోండపేట గ్రామంలో సీతారాముల విగ్రహాలను పురావిధులగుండా గ్రామ ప్రజలు భక్తి శ్రద్దలతో బజనపరులతో ప్రత్యేకంగా నిర్వహించిన కోలాట ఆటపాటలతో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలకమండలి సభ్యులు రజిత,వెంకటమ్మ,బొందయ్యా, వెంకటయ్య,మల్లేష్,రమెష్, బంగారయ్య,విజేందర్, వెంకటయ్య,గోపినాయక్, పత్యనాయక్,మహేష్ పూజారి, నాయకులు రమేష్ నాయక్, అబ్దుల్ సమి, మనోహర్ రెడ్డి, వహిదోద్దీన్ శ్రీనివాసులు,అశోక్, శ్రీశైలం, దేవాలయ అధికారులు మారుతీ రావు, పోలీస్ సిబ్బంది భూపతిరెడ్డి, వెంకోజీ, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్, తిరుపతి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా రేవంత్ సర్కార్ పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుంది

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపాలననే ఉద్దేశంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టింది ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడంలో భాగంగా చారకొండ మండలం జేపల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో రేషన్ షాప్ లో చారకొండ మండల కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ సన్న బియ్యం తీసుకున్నా రేషన్ కార్డు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.లికార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శిరాజ్, నృపాల్ నాయక్, మాధవరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రామస్వామి,పవన్ నాయక్, జయందర్, శ్రీను,ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్ నాయక్, డీలర్ ఆల్వాల్ రెడ్డి, మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# ఊరు రుణం తీర్చుకునే అవకాశం వచ్చింది...

**- ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తాన**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఊరుకు రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు ఆదివారం రోజున గంభీరావుపేట మండలం శ్రీగాద గ్రామంలోనీ బస్టాండ్ లో గ్రామ పెద్దలతో కలిసి పర్శ హన్మాండ్లు హైమాస్ లైట్స్ ప్రారంభోత్సవం తోపాటు బోరుబావులను వేసేందుకు భూమి పూజ చేశారు అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ అధినాయకత్వం నా మీద గౌరవంతో గ్రామంలోని ప్రతి కుటుంబానికి ప్రతి వ్యక్తికి ఈ మూడున్నర సంవత్సరాలలో తప్పకుండా మేలు జరుగుతుంది గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో చేస్తానన్న చెప్పి పనులు చేయక ప్రజలతో అబద్ధాలు ఆడడం జరిగింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు ఇస్తానని ,రాష్ట్రవ్యాప్త పదవి ఇస్తానని బిఆర్ఎస్ అధినాయకత్వం తనని మోసం చేసిందని పర్శ హన్మాండ్లు అన్నారు, ఇప్పుడు ఈ ప్రాంతంలో కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి



చేసుకునేందుకు అవకాశం వచ్చిందని పర్శ హన్మాండ్లు అన్నారు, గత బిఆర్ఎస్ హయాంలో గత ఆరు సంవత్సరాలుగా ఇస్తానన్న రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కొత్త పెన్షన్స్ ఇవ్వలేదన్నారు , ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ఏదైతే ప్రజలకు చేస్తానని చెబుతున్నాను అవి అన్ని కచ్చితంగా చేసి చూపిస్తానని పర్శ హన్మాండ్లు అన్నారు, కొందరు ఇప్పుడే చెవిలో పువ్వులు పెట్టి మభ్యపెడుతున్నారని వాళ్లను నమ్ముకుంటే మొదటికే మోసం వస్తుందని నన్ను నమ్ముకుంటే ఎప్పటికీ మేలు జరుగుతుందని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు అన్నారు ,ఈ మూడున్నర సంవత్సరాలలో ఈ ప్రాంతాన్ని కావాల్సిన అన్ని అభివృద్ధి పనులు



చేసి తీరుతానని పర్శ హన్మాండ్లు అన్నారు, ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ కత్తుల బాబు, మాజీ ఉపసర్పంచ్ ఆకారం కాశి ,ఏఎంసీ డైరెక్టర్ కల్వకుంట్ల లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బందెల రాజు, నాయకులు వేముల శ్రీనివాస్ గౌడ్, ఆకారం కార్తీక్,కాశా గౌడ్ , తొండ్లస్వామి, తొండ్ల నరసింహులు, పర్స శ్రీనివాస్, గౌరనేని భగవంత రావు, పేరాల రాజు, బందెల స్టీఫెన్, కల్వకుంట్ల మోహన్ రావు, ఒజయ్య యాదవ్ ,శ్రావణ్ రావు, శంకర్ ,మల్లేష్, గణేష్ ,సతీష్ ,చింటూ శ్రీకాంత్, బాలరాజు ,సంజీవ్ ,వెంకట్రావు, వెంకట్ గౌడ్ , దేవరాజు,అజయ్ రాజు, నికేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామ నామ స్మరణతో మార్మోగిన సిరిసిల్ల



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 6 తెలంగాణ పత్రిక)సిరిసిల్ల కార్మిక క్షేత్రం శ్రీరామ నవమి వేళ రామ నామ స్మరణతో మార్మోగింది. పలు ఆలయాలలో సీతా రాముల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, గాంధీ నగర్ లోని శ్రీ భక్తాంజనేయ స్వామి, రుక్మిణి విఠలేశ్వర, కాలభైరవ దేవాలయం, శివనగర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, నెహ్రూ నగర్ భక్తాంజనేయ దేవాలయం, సుభాష్ నగర్ హనుమాన్ టెంపుల్, బి వై నగర్ హనుమాన్ దేవాలయం, విద్యానగర్, ఇందిరానగర్, సాయి నగర్, శాంతినగర్, పద్మ నగర్, సుందరయ్య నగర్, పెద్ద బజారులోని శ్రీరామ ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు అంగ రంగ వైభవంగా జరిగాయి. భక్తులు అశేష సంఖ్యలో హాజరయ్యారు. ఆలయాలలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు హాజరై ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో సాయంత్రం రథ యాత్ర జరిగింది. ఈ యాత్రలో భక్తులు భక్తి పారవశ్యంతో పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**- జిల్లా పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్...**

**- జాతీయ భావజాలం, సిద్ధాంత బలంతోనే బిజెపి ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా అవతరించింది..**

**- జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6:భారతీయ జనతా పార్టీ 45వ వ్యవస్థాపక ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా చేపట్టారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకల్లోబిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని , పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కరీంనగర్లోని విద్యానగర్, 38వ డివిజన్ 361వ పోలింగ్ బూత్ లలో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. భారతీయ జనతా పార్టీ 45 ఏళ్ల ప్రయాణం ఎన్నో ఒడిదుడుకులు , అవమానాలను ఎదుర్కొని నేడు ఈ స్థాయికి చేరుకుందన్నారు. జాతీయ భావజాలం , సిద్ధాంత బలంతో పార్టీ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయికి చేరుకుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ బిజెపి యేనన్నారు. దేశం కోసం ధర్మ బద్ధంగా పనిచేసే బిజెపి పాలన పట్ల ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారని తెలిపారు దేశంలో రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం నేడు వరుసగా మూడుసార్లు దేశాన్ని ఏలే స్థితిలో ఉందని, 16రాష్ట్రాలలో బిజెపి స్వతహాగా అధికారంలో ఉండి, ఆరు రాష్ట్రాల్లో కూటమి ద్వారా ప్రభుత్వాలను కొనసాగిస్తుందన్నారు.కోట్లాదిమంది కార్యకర్తల నిబద్ధత, జాతీయ భావం కారణంగానే బిజెపి ముందుకెళ్తున్నదని, పార్టీ కోసం ఎంతోమంది తన జీవితాలను త్యాగం చేశారని, ప్రజల సేవయే ముఖ్యంగా, దేశాభివృద్ధి లక్ష్యంగా పార్టీ పనిచేస్తున్నదని తెలిపారు.



నగరంలోని ఆయా ప్రాంతాల్లో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి , జాడి బాల్ రెడ్డి,కోమల ఆంజనేయులు, ఏల్కపల్లి రమేష్ గుండారపు సంపత్ ,రెడ్డి శ్రీనివాస్, శీతాల రమేష్ చంద్ర ,బండ రాకేష్, న్యాత ప్రవీణ్, భగత్ సేన, ఈశ్వర్, ఆంజనేయులు, మామిడి రమేష్,కొంగల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బిజెపి 45వ అవిర్భావ దినోత్సవ వేడుకలు



చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 06.భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి చొప్పదండి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తాలో జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ అంత్యోదయ సిద్ధాంతంతో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ ఈరోజు ప్రపంచంలో అత్యధిక సభ్యత్వాలు కలిగి అతిపెద్ద పార్టీగా అవతరించిందని, అటల్ జీ, అద్వానీజీ లాంటి ఎందరో నాయకుల త్యాగ ఫలితమే ఈరోజు దేశంలో 25 రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉండి ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వ గురువు మార్చే ప్రక్రియలో శ్రీ నరేంద్ర మోడీ ఆలోచన విధానంతో కార్యకర్తలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, చల్ల అనూష్, అనుకారి సాయికృష్ణ, వడ్లూరి సుధాకర్, గుర్రం సమర్, సిరిపురం గంగారాం,కోటగిరి ప్రశాంత్, గంగు సంపత్, పుదరి మధు, తాటిపెల్లి సంతోష్, అఖిల్, బొడిగే ఆదిత్య, వేణు, రాజు తదితరులు ఉన్నారు.

## వైభవంగా పటేల్ నాగ సేవ సమితి, పరమత్ముల ఏకనామాలు

మల్లాపూర్ ఏప్రిల్ 06 2025 (తెలంగాణ పత్రిక) మండలంలోని సాతారం గ్రామంలో గున్నాల గంగు గంగారారామ్ ఇంటిలో హబ్సీపూర్ లో వెలిసిన సర్వ దేవతల దేవుళ్ళ దేవాలయం వారి నాగ సేవ సమితి వ్యవస్థాపకులు ముస్కూరి పద్మావతి - రాజేశ్వర్ రెడ్డి పటేల్ ఆధ్వర్యంలో నాగసేవ సమితి వారు 29వ ఏక నామ కార్యక్రమాము నాగేంద్ర స్వామి నమః, నమః శివాయ నమః, పద్మమ్మ నమః, అల్లా యేసు నమః, ఆదిలక్ష్మి నమః, విష్ణు లక్ష్మీ నమః, పటేలాయా నమః,పరమాత్మ నమః అంటూ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పుష్ప, రవి మాట్లాడుతూ దైవ రూపంలో ఉన్న పటేల్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పటేల్ ఆశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రతి వారి బాధలను పాలు పంచుకుంటూ వారికి ధైర్యాన్ని ఇస్తూ వ్యవస్థను ముందుకు సాగించాలని సూచించారు. నాగ సేవ సమితి ఆధ్వర్యంలో ఈ మే 27న నాగవ్రతం జగిత్యాల జిల్లా తక్కల్లపల్లి నుండి నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని, ప్రతి భక్తుడు తనవెంట పదకొండు భక్తులను తీసుకొని



సమయపాలన పాటించాలని కోరారు. అనంతరం భక్తులు శివతాండవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగ సేవ సమితి కార్యవర్గ సభ్యులు పుష్ప, రవి, సురేందర్ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మల్లారం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం



వేములవాడ రూరల్, ఏప్రిల్,6, తెలంగాణ పత్రిక. వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో శ్రీ హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఉత్సవాలలో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామివారికి పంచోపనిషత్ ద్వారాభిషేకం వేదమంత్రాలతో నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి స్వామి వారి కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు హనుమాన్ స్వాములు,కళ్యాణం తిలకించారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం దేశానికి డా. బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవటం ఈ కార్యక్రమం లక్ష్యం.వారు జీవితంలో చేసిన త్యాగాలు, రచనలపై సంక్షిప్త సందేశం ఇవ్వటం, వారి వారసత్వ గౌరవ వందనంగా ఒక్క నిమిషం మౌనం పాటించటం కార్యాచరణతోప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు,కార్యక్రమ నిర్వాహకులు, నల్ల శ్యామ్ నిర్వహణలోఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్థలోని సీనియర్ పాత్రికేయులు సిరిసిల్ల శ్రీనివాస్, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.బాబాసాహెబ్ అని కూడా పిలువబడే డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్, ప్రఖ్యాత భారతీయ న్యాయవేత్త, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త మరియు రాజకీయవేత్త. భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీకి అధ్యక్షత వహించడం మరియు దేశానికి మొట్టమొదటి న్యాయ మరియు న్యాయ మంత్రిగా పనిచేసినందుకు ఆయన బాగా ప్రసిద్ధి చెందారని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిఐసిసిఐ కో ఆర్డినేటర్ నల్ల శ్యామ్ తో పాటుగా టిపిసిసి కార్యదర్శి బండ శంకర్ అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ లో ఘనంగా నిర్వహించిన తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం తెలంగాణ కల్చరల్ సొసైటీ, సింగపూర్ (టిసిఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రస్తుత సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ సింగపూర్ లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సొసైటీ స్థాపించి 13 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఎన్నో కార్యక్రమాలు పండుగలు నిర్వహించి మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అలాగే ఇక ముందు కూడా ఇంకా ఎన్నో రకాల కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు అలాగే సొసైటీ కి సపోర్ట్ చేస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక సభ్యులు విష్ణు మరియు బండా మాధవరెడ్డి మరియు పూర్వ అధ్యక్షులు నీలం మహేంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రస్తుత సొసైటీ సభ్యులు , ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల, కోశాధికారి నంగునూరి వెంకట రమణ, సొసైటీ ఉపాధ్యక్షులు బసిక ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొడ్ల రోజా రమణి, నడికట్ల భాస్కర్ కార్యవర్గ సభ్యులు మణికంఠ రెడ్డి, రావుల సుగుణాకర్ రెడ్డి, చల్ల కృష్ణ మొదలైన వారు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈరోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం కార్యాలయం కమల నిలయంలో పార్టీ జెండా ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో నాయకులు దురిశెట్టి మమత, మ్యాకల లక్ష్మి, పవన్ సింగ్ సింగం పద్మ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 06)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రీ సీతారామచంద్ర స్వాముల ఉత్సాహ విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి డప్పు చప్పుళ్లతో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కల్యాణ వేదిక పై వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## ఘనంగా వీణవంక లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం...



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 6.భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిజెపి వీణవంక మండలం అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 45సంవత్సరాలు భారతీయ జనతా పార్టీ పూర్తి చేసుకున్న సందర్భంగా భారతదేశంలో అతిపెద్ద పార్టీకి అవతరించినది భారత దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో అధికారం ఉన్న భారతీయ జనతా పార్టీ దేశంలో రెండుసార్లు అధికారానికి వచ్చి ఎన్నో సంస్కరణలను అమలుపరిచి 375ఆర్టికలు రామ మందిరం నిర్మాణం రెండు సీట్ల నుంచి 300 పై చిలుకు సీట్లు సాధించిన ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు,మాజీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి,పెద్ది మల్లారెడ్డి.ముత్యాల రవీందర్, బాపన్న,రాజిరెడ్డి, దామోదర్ దసారపు రాజు, ఉడుత కుమార్,శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఎల్లా గౌడ్,నవీన్,శంకర్, మహంకాళి శ్రీనివాస్, భూత్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్.అశోక్ కంకల సంతోష్, శివ,అరవింద్ ,ఓదెలు,అనిల్ దేవా రెడ్డి,రాజు,మహంకాళి శ్రీనివాస్ బిజెపి జిల్లా పదాధికారులు పట్టణ పదాధికారులు ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు వివిధ మోర్చా నాయకులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు భూత్ అధ్యక్షులు, కార్యవర్గం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్శకుర్తి లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం



గంగాధర మండలం (తెలంగాణ పత్రిక 6) గర్శకుర్తి గ్రామంలో స్వస్తిశ్రీ విశ్వవసు నామ సంవత్సరం ఉదయం 11:30 నిమిషములకు పుష్యమి నక్షత్ర యుక్త అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూశారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు హరే రామ హరే కృష్ణ భక్తులు రామాలయం గుడి వద్ద పూల అలంకరణతో అద్భుతంగా తీర్చిదిద్ది అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు భక్తుల అధిక సంఖ్యలో సీతారాముల కళ్యాణంకు వచ్చారు వచ్చే భక్తుల కోసం కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు కళ్యాణం కు వచ్చిన భక్తుల కోసం దాతలు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు గ్రామ యువకులు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న హెడ్ మాస్టర్



ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక)జగిత్యాల రూరల్ జగిత్యాల రూరల్ ప్రాంతం లోని ఒక ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న విద్యార్థినులతో హెడ్ మాస్టర్ గంగా రెడ్డి తన ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తున్నాడని, వేధింపులకు గురి చేస్తున్నాడని జిల్లా విద్యాధికారి రాముకు మొర పెట్టుకోవడం తో జిల్లా విద్యాధికారి స్పందించి నిజా నిజాలు విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ స్కూల్ లో చదువుతున్న అమ్మాయిలతో హెడ్ మాస్టర్ అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్టు, స్కూల్ విద్యార్థినులు, తల్లి తండ్రులు జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారని తెలిపారు.

# ఇళ్ళందకుంట ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా...

**- పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ప్రణవ్.**
**- జై శ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిన ఇళ్ళందకుంట.**
**- అన్నదాన కార్యక్రమ నిర్వాహకులను అభినందించిన ప్రణవ్.**
**- కళ్యాణానికి వచ్చిన భక్తులకు మంత్రి పొన్నం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిక పంపిణీ.**

హుజురాబాద్ ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక)అపర భద్రాద్రిగా పేరొందిన ఇళ్ళందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ వేడుకలో పాల్గొన్నారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారిని దర్శించుకొని,కళ్యాణ మండపంలో పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.భక్తుల రామనామస్మరణల మధ్య అభిజిత్ లగ్నంలో సీతమ్మ వారి మెడలో రామయ్య తాలిబొట్టు కట్టారు.హుజురాబాద్ ప్రజలు సుఖ సంతోషాలతో,అష్టైశ్వర్యాలు



చేకూరాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఇళ్ళందకుంట ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,త్వరలోనే ఆలయ కమిటీతో చర్చించి తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,నిధులు కేటాయిస్తామని తెలిపారు.

**- భక్తులకు ఉచిత మజ్జిక పంపిణీ..**

కళ్యాణానికి వచ్చే భక్తులకు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిక పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ



నాయకులతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ప్రణవ్.వేసవి దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**- అన్నదాన కార్యక్రమం గొప్ప కార్యక్రమం...**

కళ్యాణానికి వచ్చే భక్తులకు ఉచితంగా అన్నదానం చేయడం పట్ల జమ్మికుంట రైస్ మిల్లర్ల,కాటన్ ఇండస్ట్రీస్,పారబాయిల్డ్ రైస్ మిల్లర్లను ఇతర దాతలను అభినందించారు ప్రణవ్.ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని కోరారు.అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించారు.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**-భారీగా తరలివచ్చిన భక్తులు**

గంభీరావుపేటతెలంగాణ పత్రిక ఏప్రిల్ 6రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం తోపాటు వివిధ గ్రామాలలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు మండల కేంద్రంలోని రామాలయం ఆలయంలో ఆలయ చైర్మన్ మల్లు గారి నర్సాగౌడ్ మరియు ఆలయ కమిటీ ఆలయాన్ని పూల అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు మండపంలో వేద మంత్రోచ్ఛరణలు మధ్య శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.అమ్మవారికి స్వామిలోరికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఆకాశమంత పందిరి.. భూదేవంత అరుగుపై.. మంగళవాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛరణలు, రామ భక్తుల జయజయ ధ్వనాల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిగింది స్వస్తిశ్రీ విశ్వవస్తు నామ సంవత్సరం అభిజిత్ లగ్నంలో సరిగ్గా మధ్యాహ్నం 12.04 నిమిషములకు సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. మండపంలో జరిగిన రామయ్య పెళ్లిని తిలకించడానికి గ్రామ గ్రామాల నుంచి వేలాదిగా భక్తుల తరలివచ్చారు. ఉదయం 10:30 గంటలకే కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు కల్యాణ క్రతువు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలు మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాములవారి శిరస్సుపై ఉంచారు.





ఇది శుభ ముహూర్తం కాగా జగత్ కల్యాణ శుభ సన్నివేశం ఆవిష్కృతం కావడంతో రామయ్య సీతమ్మ మెడలో మాంగళ్య దారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక ఆ తర్వాత బ్రహ్మ బంధనం వేశారు. దీన్ని బ్రహ్మముడి అని కూడా అంటారు.చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలికారు సీతా రాముల కల్యాణ క్రతువును చూసేందుకు భారీగా భక్తులు తరలి వచ్చారు. శ్రీరామ





నామస్మరణతో గ్రామంలోని వీధులు మార్మోగాయి మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం బృందావన దంపతులు రామయ్య సీతమ్మకు పట్టువస్త్రాలు సమర్పించారు వివాహ అనంతరం వచ్చిన భక్తులకు దాతలు పెద్ద ఎత్తున అన్న ప్రసాదం లడ్డు మజ్జిగ పులిహొర త్రాగునీరు అందించారు

# గ్రామ గ్రామాన సీతారాముల కళ్యాణ మహోత్సవం.. కమనీయం- రమణీయం

**- కనులారా తిలకించిన భక్తులు..**
**- మహా అన్నదానానికి పోటెత్తిన భక్తజనం..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 6.వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, కొండపాక, హిమ్మత్ నగర్, చల్లూర్, కోర్కల్ గ్రామాలలో శ్రీరామ నవమిని పురస్కరించుకుని,శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగ నిర్వహించారు. రాములోరి కళ్యాణ మహోత్సవానికి గ్రామస్తులు, మహిళలు, భాజా భజంత్రీలతో పట్టు వస్త్రాలతో, తలంబ్రాలతో కుటుంబ సమేతంగా కదిలివచ్చి, గ్రామ గ్రామాన సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని కన్నుల పండుగ జరిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో స్వామివారి నైవేద్యాన్ని భక్తులు స్వీకరించారు.పోతిరెడ్డిపల్లి గ్రామంలో డాక్టర్ పరిపాటి శరత్ కుమార్ రెడ్డి-రూప ఆధ్వర్యంలో, రామకృష్ణాపూర్ లో గ్రామస్తుల ఆధ్వర్యంలో ,కొండపాక గ్రామంలో ఉమామహేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో , చల్లూరు లో అభయాంజనేయ స్వామి దేవాలయంలో ,హిమ్మత్ నగర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ నల్ల మమత-తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది . మహా అన్నదాన కార్యక్రమం కొండపాకలో దాట్ల సమ్మయ్య, వీరస్వామి, కోర్కల్లో అంబాల కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీరామ నామాన్ని జపిస్తూ, పంచాక్షరి మంత్రాన్ని స్మరిస్తూ, సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని కనులారా తిలకించారు. అనంతరం ఆలయాల్లోకి వెళ్లి, టెంకాయ కొట్టి మొక్కులు చెల్లించుకుని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మండలంలోని,గ్రామ గ్రామాన దేవాలయాలు భక్తుల రాకతో కిటకిటలాడాయి.ఈ కార్యక్రమంలో పరిపాటి లక్ష్మారెడ్డి ,శోభ ,పవన్ కుమార్ ,రజిత , జడల శ్రీకాంత్ , గొట్టి రాజయ్య , కొమురయ్య, ఏలే కుమారస్వామి, ఊకంటి రమణారెడ్డి , ఏలే మధుసూదన్ , ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, గజ్జెల శ్రీకాంత్, వోల్లాల శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిరిసిల్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా జయంత్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్ విజయం

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 6(తెలంగాణ పత్రిక)సిరిసిల్ల ప్రెస్ క్లబ్ కు ఆదివారం జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షునిగా ఆకుల జయంత్, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు మహేందర్ విజయం సాధించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో మొత్తం 83 మంది సభ్యులుండగా ఈరోజు జరిగిన పోలింగ్ లో 82 మంది తమ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఎన్నికల అధికారులు తడుక విశ్వనాథం, కరుణాల భద్రాచలం, తౌటు వెంకట నారాయణ ల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ జరిగింది. పోలింగ్ ముగిసిన అనంతరం ఓట్ల లెక్కింపు జరగగా ఫలితాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు. అధ్యక్ష స్థానానికి ముగ్గురు పోటీ పడగా ఆకుల జయంత్ కుమార్ తన సమీప ప్రత్యర్థి చింతకింది శ్యామ్ పై విజయం పొందారు. ఉపాధ్యక్ష స్థానానికి నలుగురు పోటీ పడగా బొడ్డు పరశురాములు గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి స్థానానికి ముగ్గురు పోటీ పడగా ఆడెపు మహేందర్ విజయం సాధించారు. సహాయ కార్యదర్శి స్థానానికి ఇద్దరు పోటీ పడగా కంకణాల శ్రీనివాస్ గెలుపొందారు. కోశాధికారి స్థానానికి ఇద్దరు పోటీ పడగా వంకాయల శ్రీకాంత్ ఘన విజయం పొందారు. ఇక ఆరు కార్యవర్గ స్థానాలకు గాను ఎనిమిది మంది పోటీ పడగా, ఇందులో బుస రామనాథం, చౌటపల్లి వెంకటేశం, దుమాల రాము, జంగిలి రాజు, ముంద్రాయి శ్రీనివాస్, పి వేణు కుమారులు గెలుపొందారు.



# సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే





ఇల్లంతకుంట, ఏప్రిల్06,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామంలోని సీతారాముల ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాలువాతో ఆశీర్వచనం అందించి ప్రసాదం అందజేశారు. ఆలయంలో నీటికి ఇబ్బంది అవుతుందని, బోరు మంజూరు చేయాలని స్థానికులు కోరగా వెంటనే జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించారు. బోరు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. భక్తుల సౌకర్యార్థం వసతి గృహాల ఏర్పాటు, నిరంతరం నీటికి ఇబ్బంది లేకుండా ఉండేందుకు వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు.

# భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ సంబురాలు



భీమారం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వార్షికోత్సవం కన్నుల పండుగ గా నిర్వహించారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు భీమారం కమ్మరిపేట మరియు దేశాయిపేట మూడు గ్రామాల ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జగిత్యాల జిల్లా విద్యాధికారి కే రాము హాజరై ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి వార్షికోత్సవాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలను వెలికితీయడంతో పాటు ప్రభుత్వ పాఠశాల లలో ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సౌకర్యాలను ప్రజలకు తెలియజేయవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను మరియు పాఠశాల ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే రాము తో పాటు, సెక్టోరియల్ ఆఫీసర్లు సత్యనారాయణ రాజేష్ మరియు మహేష్ కల్వకోట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు నరేందర్ రావు రాజశేఖర్ దేవయ్య ప్రసాద్ రావు భీమారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య భీమారం కమ్మరిపెట్ దశాయిపేట్ తాజా మాజీ సర్పంచులు చెక్కపల్లి అరుణ పిట్టల లక్ష్మిరెడ్డి నాంచారి రాజేందర్ భీమరం ఉప సర్పంచ్ బసవరాజుల రాజు పాఠశాల శ్రేయోభిలాషులు చెక్కపల్లి రఘు, ధ్యావనపల్లి సుధీర్,రాకేష్ గంప ప్రకాష్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంజనాద్రి గుట్టపై ఘనంగా సీతారాముల కళ్యాణం



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6:కరీంనగర్లోని అంజనాద్రి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. సీతారాముల కళ్యాణం వేదమంత్రాల తో అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా కీర్తనలు సన్నాయి వాయిద్యాలతో భక్తిపార్వశం తో నిండిపోయింది. సుమారు 5000 మంది భక్తులు స్వామివారి దర్శించుకుని కళ్యాణాన్ని తిలకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చిలకపాటి చలపతిరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు కరీంనగర్ మాజీ మేయర్ వై సునీల్ రావు సీతారాముల స్వామిని దర్శించుకున్నరు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# సీతారాముల స్వామి వారి కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్





మల్లాపూర్ ఏప్రిల్ 06 2025 (తెలంగాణ పత్రిక)శ్రీరామనవమిని పురస్కరించుకొని ,రేగుంట,వెంపేట గ్రామాల్లో.. సీతారామాలయం మరియు వెంకటేశ్వర స్వామి వారి దేవాలయాలలో జరుగుతున్న సీతారాముల స్వామి కళ్యాణ మహోత్సవాలలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు.సీతరాముల దివేనలతో కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరికి సకల శుభాలు కలగాలని అందరూ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.. వీరి వెంట మండల బీ అర్ స్ నాయకులు ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఘనంగా బిజెపి 45వ స్థాపన దివస్



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 6 ( తెలంగాణ పత్రిక)భారతీయ జనతా పార్టీ 45వ స్థాపన దివస్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం తో పాటు పలు ప్రాంతాలలో పతాకాలను ఆవిష్కరించారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేళ సిరిసిల్లలో బిజెపి నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా పార్టీ పనిచేస్తుందన్నారు. ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా, సర్వస్పర్శి, సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి నట్లు పేర్కొన్నారు. వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా దేశ హితం కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్త, నాయకులు, మద్దతుదారులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ శాఖ ఆధ్వర్యంలో గాంధీ నగర్ లో ఆడ రవీందర్, పట్టణ బిజెపి అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, టి ఆర్ నగర్ లో తవటం రాజలింగం, కార్గిల్ లేక్ వద్ద మొగిలి రాజు ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఎర్ర మహేష్, అల్లాడి రమేష్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జ్ఞాన రాంప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చంటి మహేష్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కోనేటి సాయిలు, సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు శీలం రాజు, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కర్నే హరీష, మాజీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బర్కం వెంకటలక్ష్మి, పట్టణ మహిళా అధ్యక్షురాలు వేముల వైశాలి, పట్టణ, జిల్లా నాయకులు , బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర...





**- మామిడాలపల్లిలో ర్యాలీలో సంతోషంగా మహిళల నృత్యాలు...**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 6. వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో ఏఐసిసి ఆదేశాల మేరకు , గ్రామ గ్రామాన జై బాపు , జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించే కార్యక్రమంలో భాగంగా, కాంగ్రెస్ నాయకులు శనివారం మామిడాలపల్లి గ్రామంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం మామిడాలపల్లి, గొల్లపల్లి,బేతిగల్, కోర్కాల్ గ్రామాలలో కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి హాజరై మాట్లాడుతూ..రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నారని,అమిత్ షా రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ, మాట్లాడన్ని ఖండిస్తూ, దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణకై, కులమతాల అతీతంగా మన హక్కులను, భారతదేశానికి స్వాతంత్రం సాధించిన గాంధీజీని, రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలను దేశ ప్రజలందరం కాపాడుకోవాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రధాన కూడలిల వద్ద రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి,సునీల్, సతీష్, రషీద్, మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, నల్ల కొండల్ రెడ్డి,మాజీ సర్పంచులు తిరుపతి రెడ్డి, ఐలయ్య, యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, మాసాడి చోక్కారావు , జైపాల్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, సతీష్ గౌడ్, సతీష్ కుమార్ యాదవ్, ప్రశాంత్ పటేల్, జగన్ రెడ్డి, అనిల్ రెడ్డి, హరీష్ రెడ్డి, వెంకన్న,మధుకర్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి,గ్రామ శాఖల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, అనిల్,సంపత్ రెడ్డి, ఎలుకపల్లి లక్ష్మణ్,యువ నాయకులు తిరుమలేష్, మహేష్,కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణం వైభోగం...





**- వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు.**

**- ఆర్యవైశ్య అన్నపూర్ణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో అన్నదానం.**

హుజురాబాద్ ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక)అపర భద్రాద్రిగా పేరుపొందిన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట లో శ్రీరామ నవమి వేడుకలను ఆదివారం ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకోనీ వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండుగ గా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయం వద్ద విద్యుత్‌కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కళ్యాణమండపంకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం చూడడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని వసతులు కల్పించారు. అనంతరం రాములోరి కళ్యాణానికి వచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున ఆర్యవైశ్య అన్నపూర్ణ సేవా సంస్థ వారు మహా అన్నప్రసాదాలు వితరణ ఏర్పాటు చేయడం జరిగింది.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





మల్యాల (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 6 ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ రామనవమిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. పల్లకిలో ఊరేగించి ఉత్సవమూర్తులను ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై తీసుకువచ్చి సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ వేడుకలకు అధిక భక్తులు తిలకరించారు. రాజారం గ్రామంలో ఎర్నాకుల రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి మాజీ జడ్పీటీసీ రామ్మోహన్ రావు,బోట్ల ప్రసాద్, మ్యాక లక్ష్మణ్, నవ్వ గోపి, పోచమల్ల ప్రవీణ్, గుర్రం చంద్రయ్య, బక్కశెట్టి శ్రీనివాస్, ముద్దం చందు, పిట్టల శ్రీనివాస్, ఎడిపల్లి శేఖర్,ప్రతాప్,ఆలయ ఈవో శ్రీకాంత్ రావు, సూపరిండెంట్లు సునీల్, హరినాథ్, చంద్రశేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు

# శ్రీకళ్యాణ రామచంద్ర స్వామి ఆలయంలో కన్నుల పండుగగా సీతారాముల కల్యాణం

**- భారీగా తరలివచ్చిన భక్తులు**

గొల్లపల్లి ఎప్రిల్ 06 (తెలంగాణ దినపత్రిక) గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీకళ్యాణ రామచంద్ర ఆలయ ప్రాంగణంలో రాములోరి శ్రీరామ నవమి వేడుకలు ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య -సువర్ణ అర్చకులు తిరుణారి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంత్రోచ్ఛరణలు మధ్య శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు కళ్యాణ రామచంద్రస్వామికి. అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు కీర్తిశేషులు ముస్కే కృష్ణారెడ్డి, సతీమణిలక్ష్మి,- తిరుపతి రెడ్డి -అనిత, కుటుంబ సభ్యులు సమర్పించారు మరియు అన్నదానం నిర్వహించారు స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. శ్రీ సీతారాముల కల్యాణం ఆకాశమంత పందిరి.. భూదేవంత అరుగుపై.. మంగళవాయిద్యాలు, వేద పండితుల చేత మంత్రోచ్ఛరణలు, రామ భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో సరిగ్గా మధ్యాహ్నం 12.35 గంటలకు సీతారాముల కల్యాణం కన్నుల పండువగా సాగింది రామయ్య పెళ్లిని తిలకించడానికి గ్రామ నలుమూలల నుంచి భక్తుల తరలివచ్చారు ఉదయం కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మధ్యాహ్నం 12.35 గంటలకు కల్యాణ వేద పండితుల మంత్రోచ్ఛరణలు మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే 12.35నిమిషాలకు జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాములవారి శిరస్సుపై ఉంచారు. ఇది శుభ ముహూర్తం కాగా జగత్ కల్యాణ శుభ సన్నివేశం ఆవిష్కృతమైంది రామయ్య సీతమ్మ మెడలో మాంగళ్య దారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక ఆ తర్వాత బ్రహ్మ బంధనం వేశారు. దీన్ని బ్రహ్మముడి అని కూడా అంటారు. చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలికారు. సాధారణంగా కల్యాణంలో రెండు సూత్రాలు ఉంటాయి.

# నేషన్ ఫస్ట్ నినాదంతో దేశసేవకు అంకితమైన అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి...





కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6: నేషన్ ఫస్ట్ నినాదంతో దేశ సేవకు అంకితమైన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. 45వ వ్యవస్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల తన స్వగృహంపై బొంతల కళ్యాణ్ చంద్ర పార్టీ పతాకాన్ని ఎగరవేసి, పార్టీ ఫౌండర్స్ కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ 44 ఏళ్ల కఠోర శ్రమ, పోరాటం , త్యాగాలతో పార్టీ ఈ స్థాయికి ఎదిగిందని, బిజెపిని ఈ స్థాయికి తీసుకురావడానికి పార్టీలోని ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, పార్టీకి వారు చేసిన సేవలు మరువలేనివన్నారు . నేషన్ ఫస్ట్ అనే నినాదమే ఊపిరిగా జీవిస్తూ , దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పగలు రాత్రి శ్రమిస్తున్న కార్యకర్తలే బిజెపికి అతి పెద్ద బలమన్నారు. అలాంటి కార్యకర్తల బలంతోనే నేడు ప్రపంచంలోనే బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించిందన్నారు. దేశసేవ, ప్రజా సేవ కోసం పరితపించే కార్యకర్తలు నాయకులు కేవలం బిజెపిలోనే ఉంటారని పేర్కొన్నారు. దశాబ్దాలుగా దేశాన్ని పరిపాలించిన పార్టీలు కేవలం రాజకీయాలే చేసి వారి ఎదుగుదల కోసమే ప్రయత్నం చేశాయని విమర్శించారు. బిజెపి అధికారంలో ఉన్నప్పుడు స్వార్థక ప్రయోజనాల కోసం పనిచేయలేదని, నిరంతరం దేశం సంక్షేమ అభివృద్ధి కోసం ఆలోచించి పని చేసిందన్నారు. స్వచ్ఛమైన, పారదర్శక పాలన కొనసాగిస్తూ, అభివృద్ధి ప్రయోజనాలు నేడు ఎటువంటి వివక్ష లేకుండా చివరి దశలో ఉన్న పేదలకు చేరే విధంగా జవాబు దారితనంతో బిజెపి ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు.

# పెంబట్లలో సిసి రోడ్డు నిర్మాణం...





సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్ 6 సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామం దుబ్బ రాజన్న ఆలయం ముందర నుండి డీలర్ శ్రీను ఇంటి వరకు సిసి రోడ్డు వేయడం జరిగింది. సి సి రోడ్ నిర్మాణంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గురునాథం మల్లారెడ్డి,తోదేటి భాస్కర్, చిలుకం రవి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అడిగిన సమాచారం ఇవ్వని ఆర్ డి ఓ.కార్యాలయం పి ఐ ఓ.రాష్ట్ర కమిషనర్ కు ఫిర్యాదు.

**- ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు అక్క పెల్లి రవీందర్.**



కొడిమ్యాల ఏప్రిల్ 06 తెలంగాణ పత్రిక.సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు సరైన సమాదానం ఇవ్వాలని దాపరికం లేని ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు అందించాలని ఉద్దేశ్యం తో -2025 సమాచార హక్కు చట్టం కేంద్రం అమలులోనికి తీసుకువచ్చి, 30 రోజులలో సమాచారం ఇవ్వాలని సరైన సమయంలో సమాచారం ఇవ్వని అధికారులకు ఫైన్ ద్వారా శిక్షించి సరైన జవాబు అందించేందుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ కమిషన్లు ఏర్పాటు. చేయడం జరిగింది. కానీ ఇట్టి చట్టాన్ని కొందరు ప్రభుత్వ ఉద్యోగులు ఇష్టారాజ్యంగా స. హ. దరఖాస్తులకు సమాచారం ఇవ్వకుండా దటవేసేందుకు తప్పని పరిస్థితిలో ఏదో ఒక సమాచారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అటువంటిదే సిరిసిల్ల ఆర్ డి ఓ కార్యాలయ %ూ.×.ూ% అధికారి నిర్వాకం. తేదీ 12/7/24 నాడు స. హ. చట్టం ద్వారా ఆర్ డి ఓ కార్యాలయం పి ఐ ఓ అధికారికి 20/2/24 నుడి ఫిబ్రవరి 24 వరకు జిల్లాలో ఎంత మంది రైతులు భూముల కొలతలకు సర్వే ఫీస్ చెల్లించారు ఎంత మందివి కొలవడం జరిగింది.పెండింగులో దరఖాస్తుల వివరాలు మరియు ఆర్ డి ఓ. కార్యాలయ పరిదిలో ఎన్ని మండలాలకు అద్దె వాహనాల గూర్చి సిబ్బంది వివరాల గూర్చి దరఖాస్తు చేసుకున్నాడు దరఖాస్తు దరుడు అక్కపెల్లి రవీందర్ .నెలలోపు ఇవ్వాల్సిన సమాచారం 5 నెలలైనా ఇవ్వక పోవడంతో తేదీ18/01/2025.నాడు జిల్లా కలెక్టర్ సిరిసిల్ల కి ఫిర్యాదు అప్పీల్ చేయడం జరిగింది. ఇట్టి ఫిర్యాదు పైన డి ఆర్ ఓ తేదీ 4/3/2025. నాడు లేఖ 17/311/2025. ద్వారా నీవు దరఖాస్తు 6/1 చేసినపుడు అట్టి దరఖాస్తుకు ఫీస్ చెల్లించినావా? అందుకే దరఖాస్తు రిజెక్ట్ చేసినాము అని లేఖ పంపినారు .దాటవేయడానికి సమాచారం మళ్ళీ తేదీ 12/3/25 లేఖ ఎస్ ఎల్ ఆర్/.ఏ 10/ఆర్ టీ ఐ /9/2025.నాడు భూమి కొలతల అధికారి నీవు ఆర్టీఐ దరఖాస్తు సమాచార హక్కు చట్టం పరిది లోనికి రాదని జవాబు పంపడం జరిగింది.ఒక్కొక్క స.హ. చట్టం దరఖాస్తు పైన ఒక్కొక్క అధికారి వాళ్ళ ఇష్టారాజ్యంగా లేఖలు రాస్తూ,దర్కస్తుదారులకు సమాచారం ఇవ్వకుండా భయభ్రాంతులకు గురిచేస్తూ తప్పు దాచుకుంటున్న అధికారుల పై విచారణ జరిపి స. హ. చట్టం ప్రకారం వీరిని శిక్షిస్తూ నాకు సమాచారం ఇప్పించాలని కోరుచూ రాష్ట్ర సమాచార హక్కు చట్ట కమిషనర్ హైదరాబాద్ కు ఫిర్యాదు చేసినట్లు అక్కపెల్లీ రవీందర్ ఆర్ టీ ఐ జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు.

# కొడిమ్యాలలో కన్నుల పండుగ లా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**- భారీగా తరలివచ్చిన భక్తులు**
**- మహా అన్నదానానికి పోటెత్తిన భక్త జనం**



కొడిమ్యాల ఏప్రిల్ 06:తెలంగాణ పత్రికకొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. రాములోరి కళ్యాణ మహోత్సవానికి గ్రామపంచాయతీ నుండి సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్ కుటుంబ సమేతంగా గ్రామస్తులు మహిళలు భాజా భజంత్రీలతో పట్టు వస్త్రాలతో తలంబ్రాలతో స్వామివారిని పల్లకిలో ఊరేగింపుగా కుటుంబ సమేతంగా కదలివచ్చి వేడుకల్లో భాగంగా రామాలయం చేరుకొని అనంతరం ఉదయము 11:55 గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన శ్రీ సీత రామచంద్ర స్వామి వార్ల దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ రామ ఆలయ ప్రధాన అర్చకులు మధు చక్రధర్ (శివన్న),చేతుల మీదుగా నిర్వహించరు. కొడిమ్యాల స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ దంపతులు గ్రామ పంచాయతీ కార్యదర్శి వంశి వర్ధన్ దంపతులు కన్యదాతలు గా వ్యవహరించారు. మరియు కొండగట్టు గిరి ప్రదక్షిణ పంతులు చిలుకూరు శివాలయం అర్చకులు సురేష్ ఆత్మారాం మహారాజ్ శ్రీరామనవమి శ్రీరాముని కళ్యాణము సందర్భంగాభద్రాచలం రామాలయంలో పట్టు వస్త్రాలు ప్రత్యేక పూజలు నిర్వహించి పంపించారు.శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను తిలికించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్య నిర్వహణ సభ్యులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.కళ్యాణం అనంతరం సింగిరెడ్డి లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం%శ్రీశీ% స్వామివారి నైవేద్యాన్ని భక్తులు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా లైన్ గా వెళ్లేటట్టు ఏర్పాటు చేశారు.

# కళ్యాణం కమనీయం..
# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం





**- పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు**
**- జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి, కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్.**
**- భక్తులతో కిటకిటలాడిన ఇల్లందకుంట రామాలయం**

హుజురాబాద్ ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రికశ్రీరామనవమిని పురస్కరించుకుని హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట గ్రామంలోని శ్రీ సీతారాముల ఆలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ కల్యాణ మహోత్సవం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన సతీమణి శాలిని రెడ్డి కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం కల్యాణ దృశ్యాన్ని భక్తులతో కలిసి తిలకించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీరాముడు సత్యానికి, ధర్మానికి ప్రతీక. ఆయన్ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలి. తల్లిదండ్రులకు ఇవ్వడంలో రాముని జీవితం మార్గదర్శకం" అని అన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి అన్ని వసతులతో తీర్చిదిద్దతామని తెలిపారు. మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వేలాదిగా వచ్చిన భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి, కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్ ఆలయ ఇంచార్జి ఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకళ్యాణ రామచంద్ర స్వామి ఆలయంలో కన్నుల పండుగగా సీతారాముల కల్యాణం

**- భారీగా తరలివచ్చిన భక్తులు**



గొల్లపల్లి ఎప్రిల్ 06 (తెలంగాణ దినపత్రిక) గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీకళ్యాణ రామచంద్ర ఆలయ ప్రాంగణంలో రాములోరి శ్రీరామ నవమి వేడుకలు ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య -సువర్ణ అర్చకులు తిరుణారి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంత్రోచ్చరణలు మధ్య శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు కళ్యాణ రామచంద్రస్వామికి.అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు కీర్తిశేషులు ముస్కు కృష్ణారెడ్డి, సతీమణిలక్ష్మి,-తిరుపతి రెడ్డి -అనిత, కుటుంబ సభ్యులు సమర్పించారు మరియు అన్నదానం నిర్వహించారు స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. శ్రీ సీతారాముల కల్యాణం ఆకాశమంత పందిరి.. భూదేవంత అరుగుపై.. మంగళవాయిద్యాలు, వేద పండితుల చేత మంత్రోచ్చరణలు, రామ భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో సరిగ్గా మధ్యాహ్నం 12.35 గంటలకు సీతారాముల కల్యాణం కన్నుల పండువగా సాగింది రామయ్య పెళ్లిని తిలకించడానికి గ్రామ నలుమూలల నుంచి భక్తుల తరలివచ్చారు ఉదయం కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మధ్యాహ్నం 12.35 గంటలకు కల్యాణ వేద పండితుల మంత్రోచ్చరణలు మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే 12.35నిమిషాలకు జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాములవారి శిరస్సుపై ఉంచారు. ఇది శుభ ముహూర్తం కాగా జగత్ కల్యాణ శుభ సన్నివేశం ఆవిష్కృతమైంది రామయ్య సీతమ్మ మెడలో మాంగళ్య దారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక ఆ తర్వాత బ్రహ్మ బంధనం వేశారు. దీన్ని బ్రహ్మముడి అని కూడా అంటారు. చతుర్వేదాలతో నూతన దంపతులకు ఆశీర్వచనం పలికారు. సాధారణంగా కల్యాణంలో రెండు సూత్రాలు ఉంటాయి. సీతారామ కల్యాణంలో మాత్రం మూడు సూత్రాలు ఉంటాయి. భక్త రామదాసు ఎంతో వాత్సల్యంతో తయారు చేసిన పతకాన్ని కలిపి మూడు సూత్రాలను సీతమ్మవారికి ధరింపజేశారు. సీతా రాముల కళ్యాణం చూసేందుకు భారీగా భక్తులు తరలి వచ్చారు. శ్రీరామ నామస్మరణతో హనుమాన్ భక్తులు శ్రీరామ జయ రామ అంటూ ఆలయంలో మారుమోగాయి ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు గ్రామ ప్రముఖులు యువకులు రామ భక్తులు మహిళలు కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా కృషి చేసిన వారందరికీ పేరుపేరునా ఆలయ ధర్మకర్త అనంతుల భూమయ్య కళ్యాణ రామచంద్రస్వామి ఆశీస్సులు ఎప్పటికీ నీపైన ఉండాలని అన్నారు

# జై బాబు జై భీమ్ జై సంవిధన జోరుగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర






**- పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం**
**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్.**

తెలంగాణ పత్రిక బోథ్ ఆర్సీ ఏప్రిల్ 06:-రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోకసభ సభ్యులు శ్రీ.రాహూల్ గాంధీ , జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే అలాగే రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తలమడుగు మండలంలోని ఉండం గ్రామం నుండి సుంకిడి వరకు నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో ముఖ్య అతిథిగా హాజరై బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి ,గణేష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద,బలహీన వర్గాల ప్రజలఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు, అంబెడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు.ఈ కార్యక్రమంలో తలమడుగు మండల అధ్యక్షులు కళ్యాణం రాజేశ్వర్ తలమడుగు మాజీ జడ్పీటీసీ సభ్యులు బాబన్న మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకన్న యాదవ్ టీపీసీసీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బాత్తుల రమేష్,బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు సాయి కిరణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,షారూక్,లింగన్న,రమేష్ రెడ్డి,నారాయణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 06:-బోథ్ నియోజకవర్గం లోని తాంసి మండలంలోని పొన్నారి గ్రామంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. శ్రీరామ నవమి సందర్భంగా నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. రామ నవమి వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి ఆలయ సభ్యులు ఘనంగా సన్మానించారు. ముందుగా గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటును గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. అనంతరం హనుమాన్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి షెడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం బైక్ ర్యాలీను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు శాంతియుతంగా రామ నవమి జరుపుకోవాలని అందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# యూత్ అంతా ఏకమై రామనవమి వేడుకకై...

తెలంగాణ పత్రిక బోథ్-ఆర్సీ-ఏప్రిల్ 06:- బోథ్,తలమడుగు మండల కేంద్రంలోని యువకులు వారికి సంబంధించిన వారి వారి యూత్ లలో సభ్యులుగా ఉంటూ దాదాపు పదికి పైగా యూత్ లు ఉండి వినాయకుడి పండుగను అంగరంగ వైభవంగా ఎవరి యూత్ వారు ఒకరి కంటే ఒకరు వేడుకలు నిర్వహిస్తారు కానీ శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముడి శ్రీ ఆంజనేయుడు రథసారథులుగా అంత ఏకమై మండల కేంద్రంలోని ఉన్న యూత్ సభ్యులందరూ ప్రతి యూత్ ఒక్కొక్కరు వారికి తోచిన విధంగా చందాను వేస్తూ ఎవరి అడగకుండా యువకులే ఇలా చందాను చేసి యువకులంతా ఏకమై శ్రీరామనవమి వేడుకలను తలమడుగు మండల కేంద్రంలో గుర్తుండిపోయే విధంగా అంగరంగ వైభవంగా పురస్కరించుకుని ఉదయమే స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి రోజంతా ఉపవాసం అంటూ ఆ రాముడికి అంకితమై ప్రత్యేక పూజలు చేస్తూ సాయంత్రం శ్రీరాముడి రథయాత్రను తలమడుగు పురవీధులలో డీజే హిందు వాహిని శ్రీరాముడి హనుమాన్ పాటలతో నృత్యాలు వేస్తూ వైభవంగా ఎంతో ఆనందంగా ఈ వేడుకలను ముగించారు గ్రామమంతా



శ్రీరాముడి నామస్మరణతో మారి మోగిపోయింది. ఈ కార్యక్రమాన్ని చూసిన తలమడుగు ప్రజలు సైతం యువకుల కార్యక్రమానికి మంత్రముగ్ధులయ్యారు. ఇలాగే కలిసుండాలని ఒక్కటిగా సమస్య వచ్చిన నిలబడాలని వారి సంతోషాలను యువకులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తలమడుగు గ్రామ యువకులు అందరూ పాల్గొనడం జరిగింది.

# శ్రీ సీతారాముల స్వామి వారి సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు

చెన్నూర్/ఏప్రిల్ 06(తెలంగాణ పత్రిక): శ్రీరామనవమిని పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని నార్లపూర్ రైల్వే స్టేషన్ సమీపంలోని రామాలయంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవమిని సందర్భంగా ఆదివారం రామాలయం దర్శనానికి ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో పురోహితులు వేద మంచో మీద మంత్ర చరణల నడుమ రాములోరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాలయం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు వార్డులో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తారని భరోసా ఇచ్చారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ అంకం రాజు కుమార్, వార్డ్ కాంగ్రెస్ సీనియర్



నాయకులు చేగొండ శంకరయ్య, ఏనుగుల బీరయ్య, గోపతి శ్రీనివాస్, బొలిశెట్టి వేణు, కోరే చిన్న గట్టయ్య, యువ నాయకులు ప్రణయ్, సోషల్ మీడియా ఇంచార్జ్ రాజ్ కుమార్,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత సీఆర్ఆర్

**- తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 06:-ఆదిలాబాద్ జిల్లా ప్రజలు మరిచిపోలేని మహానేత దివంగత చిలుకూరి రామచంద్రా రెడ్డి జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు సీఆర్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. వారు చేసిన సేవలను కొనియాడుతూ జోహార్ సీఆర్ఆర్ అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తన జీవితం మొత్తం ప్రజా సేవకే అంకితం చేసి, తన చివరి క్షణం వరకు ఆదిలాబాద్ ప్రజల బాగోగులకోసమే పనిచేసిన వ్యక్తి సీఆర్ఆర్ అని అన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన తన రాజకీయ ప్రస్థానంలో ఎంతో మంది నాయకులని క్రమశిక్షణ కలిగిన పార్టీ నాయకులను తయారుచేసిన ఆయనకు సదా రుణపడి ఉంటామని అన్నారు. తన హయాంలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు , అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఆ మహానేత మనమధ్య లేకున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోతారని అన్నారు. వారు చూపిన



మార్గంలో నడుస్తూ ప్రతీ ఒక్కరు వారి ఆశయసాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజి ఎంపిపి గోవర్ధన,కో ఆప్షన్ మెంబర్ రహీం ఖాన్, మాజీ ఎన్ ఎస్ యు నాయకులు నరసింహా ,సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, మహ్మద్ వసీముద్దిన్,మద్దెల శ్రీనివాస్,కుదురుపాక సురేష్,జుబేదా,ఖమర్ బేగం, ప్రేమల, బాలకృష్ణ, ఎస్ కె రహీం,లస్మన్న,ఎండి ఆఫ్సర్,వెంకటేష్, ముర్తుజా,దినేష్,ఆఫ్సర్ ఖాన్,అలీం,సెముల్లాఖాన్ ,అడెల్లు,పెటన్న,మన్సుర్ భాయ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాముని జీవితం...నేటి మానవ సమాజానికి ఆదర్శం

**- ఆర్,ఎస్,ఎస్ ఖండ కార్యవాహ ఓరగంటి ఇస్తారి**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 06:-బోథ్, ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల లో శ్రీరామ నవమి అలాగే శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తగా పాల్గొన్న ఆర్,ఎస్,ఎస్ ఖండ కార్యవాహ ఓరగంటి ఇస్తారి మాట్లాడుతూ శ్రీ రాముని జీవితం నేటి మానవ సమాజానికి ఆదర్శంగా తీసుకొని జీవించాలని,నేటి సమాజంలో జరుగుతున్న అమానవీయ సంఘటనలు,అరాచకాలను,పీడనలను రూపు మాపడానికి శ్రీరాముని బాటలో నడవాలని అన్నారు.ఒక కడుకుగా,అన్నగా,భర్తగా,నాయకునిగా,స్నేహితునిగ శ్రీరాముని జీవితం ఆదర్శం అన్నారు.అలాంటి పవిత్రమైన శ్రీరామ నవమి రోజున శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావం చెంది నేడు అనేక చోట్ల శిశుమందిరాలలో శ్రీరాముని జీవిత విలువలను సదాచారం సబ్జెక్టులో విద్యార్థులకు విలువలు పెంపొందించే ప్రయత్నం జరుగతున్నది అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి దేవర్ల సంతోష్ ,సామంపెల్లి సుదర్శన్ ,మిట్టపల్లి దత్తాత్రేయ ,ఉత్తర్వార్ రాజేందర్ , అన్నెల లక్ష్మణ్ , ప్రదానాచార్యులు మరాఠీ సంతోష్ కుమార్, ఆచార్యులు గాయత్రి,భారతి, సౌందర్య,కావ్య పాల్గొన్నారు.



# రామన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో

మందమర్రి టౌన్ ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక)శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమనికి హాజరై సీతారాముల దర్శనం చేసుకున్న , మాజీ మంత్రి బోడ జనార్ధన్, బిఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు జె.రవీందర్, కి ఆలయ కమిటీ సభ్యులు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, బండారు సూరిబాబు,పంజాల ఈశ్వర్, కొంగల తిరుపతిరెడ్డి, ఎండి అబ్బాస్, బర్ల సదానందం, భూపేల్లి కనకయ్య, సీపెల్లి రాజలింగు, బండారి రవి కుమార్ ,శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు



# ఘనంగా జరిగిన శ్రీ సీత రామచంద్రస్వామి బ్రహ్మోత్సవ వేడుకలు

నిర్మల్ ( ఆర్ సి) ఏప్రిల్ 6 ( తెలంగాణ పత్రిక ) నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండల కేంద్రంలోని చామన్ పల్లి గ్రామంలో ఆదివారము తేదీ 06-04-2025 సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా అన్నదాన కార్యక్రమాలు, పూజలు, యాగాలు సాంప్రదాయ పద్ధతిగా జరిగాయి ఉదయం 5 గంటల నుండి సుప్రభాత సేవ మరియు ఏడు గంటలకు పంచామృత అభిషేకము జరిగినాయి ఈ బ్రహ్మోత్సవాలకి పెద్ద ఎత్తున చుట్టుపక్కన గల గ్రామాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చారు ఎవరికి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు చామనపల్లి గ్రామ గ్రామాభివృద్ధి పెద్దలు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చాలా చాకచక్యంగా వేడుకలు జరిపారని వచ్చిన భక్తులు తెలిపారు చామంపల్లి ఆలయ అభివృద్ధి వారికి గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు



# షాద్ నగర్ 9వ వార్డులో కన్నులపండువగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





**- మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

తెలంగాణ పత్రిక/షాద్ నగర్ శ్రీరాముని జీవిత విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం. రామాయణం కేవలం ఒక ఇతిహాస కథ కాదని, అది జీవన సారాంశాన్ని, కుటుంబ వ్యవస్థ విలువలను ప్రతిబింబించే మహాకావ్యం అని అన్నారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.షాద్ నగర్ పట్టణంలోని 9వ వార్డులో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో కన్నులపండువగా జరిగింది. ఈ మహోత్సవం సందర్భంగా మల్లికార్జున కాలనీ పార్క్ ప్రాంగణం అందంగా అలంకరించబడింది. అభిజిత్ లగ్నంలో జరిగిన ఈ కళ్యాణ ఘట్టం లో జీలకర్ర బెల్లం తలపై పెడుతూ, సంప్రదాయాలను పాటిస్తూ వేడుక సాగింది.కల్యాణోత్సవం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను 9వ వార్డ్ సభ్యులు చేసిన తీరును ఎమ్మెల్యే శంకర్ కొనియాడారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన వార్డ్ ఇంచార్జ్ గోదా మాధవులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డు ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదా మాధవులు, మానపాటి ప్రదీప్ కుమార్, మంగులాల్ నాయక్, భవాని శంకర్, మాణిక్యం, పంతులు శశిధర్, సందీప్ గౌడ్, రంజిత్, అక్షయ్, షాబాద్ మల్లేష్, పాండు, చౌదూరు మాధవరెడ్డి, గుర్రంపల్లి మల్లేష్, ఆగిరి శ్రీనివాస్ యాదవ్, పురుషోత్తం, విట్యాల జగన్, లాలాపేట మధుసూదన్ రెడ్డి, ఎల్లంపల్లి రాజు, ఫోటో స్టూడియో వెంకటేష్, ప్రతాప్ రెడ్డి, రమేష్, టైలర్ రాము, బోయ ఆంజనేయులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.9వ వార్డులోని వివిధ కాలనీల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేశారు.

# వెల్గానూర్ గ్రామంలో నూతన శ్రీ రాముల వారి ఆలయం ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6 దండేపల్లి దండేపల్లి మండలం వెల్గనూర్ గ్రామంలో దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ నిధుల ద్వారా మరియు గ్రామస్తులు చందాల ద్వారా నూతనంగా నిర్మించిన సీతారామ సహిత రామాంజనేయ ఆలయాన్ని శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం రోజున మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. గ్రామస్తులు అందరూ ఏకమై సమిష్టి కృషి ద్వారా నూతన ఆలయాన్ని ఎంతో సుందరంగా నిర్మించారని ఆయన కొనియాడారు ఈ సందర్భంగా వెల్గనూర్ గ్రామం తో పాటు దండేపల్లి మండలం పాడిపంటలతోటి అభివృద్ధి చెందుతూ శ్రీరాముని యొక్క కృపాకటాక్షాలు ఎల్లవేళలా ప్రజలందరికీ ఉండి చల్లగా ఉండాలని కోరినారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మూడు రోజులపాటు నిత్య అన్నదానం చేసి మరియు 50 వేల



రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# విద్యార్థి కుటుంబానికి మహిళా కాంగ్రెస్ నేతల అండ

మంచాల ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక):- అనారోగ్యంతో మృతి చెందిన ఓ విద్యార్థి కుటుంబానికి మహిళా కాంగ్రెస్ నేతలు అండగా నిలిచారు.మంచాల మండలం ఆగపల్లి గ్రామానికి చెందిన బుర్ర మనీలా రాజు దంపతుల కుమారుడు లక్కీ సిద్ధార్థ ఇటీవల మృతి చెందాడు.దీంతో మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు లక్కుమల్ల కల్పన,ఏ బ్లాక్ అధ్యక్షురాలు దూసరి లావణ్య బాల శివుడు గౌడ్ లు సిద్ధార్థ కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారిని ఓదార్చి బియ్యం,నూనె,నిత్యావసర వస్తువులు అందజేశారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంచాల ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక):-మంచాల మండల పరిధిలోని జాపాల గ్రామానికి చెందిన కుకుడాల పాపిరెడ్డి కి టీపీసీసీ సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం జాపాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోప్పరి దశరథ ముదిరాజ్ ఆధ్వర్యంలో లబ్ధిదారునికి అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మంచాల మండల మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి లింగమయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి ఓరుగంటి మహేష్ గౌడ్,యువజన కాంగ్రెస్ కార్యదర్శి చేతాళ సతీష్,మండల ఉపాధ్యక్షులు సింగారం సుమన్,నాయకులు నోముల కుమార్,యాట



భీమయ్య,ఆవుల జగన్,మాదం శంకర్,సయ్యద్ అగ్ర్,కొమ్ము రమేష్,పరమేష్ యాదవ్,జంగా చారి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీరాముని కళ్యాణం..





శేర్లింగంపల్లి నియోజకవర్గ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 6,ఈరోజు శ్రీరామనవమి పండుగ సందర్భంగా. బెల్ కాలనీలోని శ్రీరాముడి టెంపుల్లో ఆ కోదండ రాముని కళ్యాణం రంగ రంగా వైభముగా కన్నుల పండుగ జరిగిందని , ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శ్రీరాముని కళ్యాణం వీక్షించి స్వామివారి ప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి యొక్క అన్న ప్రసాదము స్వీకరించి స్వామివారి యొక్క ఆశీస్సులు పొందారని ఆలయ కమిటీ కంటి వారు తెలిపారు,

# సీతారామచంద్రస్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 06, తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల్ పరిధిలోని నర్కూడ అమ్మపల్లి దేవాలయంలో ప్రముఖ, ప్రాచీన రామాలయంలో జరిగిన సీతారామచంద్రస్వామి కళ్యాణ మహెూత్సవములో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు...స్వామి వారికి పట్టు వస్త్రాలు... తలంబ్రాలు.. సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ ప్రత్యేకమైన శ్రీరామనవమి రోజున ఆ శ్రీరాముని అనుగ్రహంతో మీ జీవితంలో కొత్త వెలుగు నిండాలని, అన్నింటి పరంగా వస్తున్న సమస్యలు తొలగిపోవాలని అన్నారు.పుణ్య దంపతులైన సీతారాముల శుభాశీస్సులతో మనందరి మనసులు ఎప్పుడూ ప్రేమ, కరుణ లతో నిండి, మంచి నడవడికలతో సమాజ శ్రేయస్సు కోసం ప్రతీ ఒక్కరూ ఆదర్శ ప్రాయంగా నిలవాలని ప్రార్థించి.. ప్రజలందరికి శ్రీ రామ



నవమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల మాజీ జెడ్పీటిసి నీరటి తన్విరాజ ముదిరాజు గారు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి

ఆదిభట్ల మున్సిపాలిటీ ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్లలో జరిగిన సీతారాముల కల్యాణ మహెూత్సవంలో ముఖ్యఅతిథిగా టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ తాజా మాజీ చైర్మన్ మరి నిరంజన్ రెడ్డి పాల్గోన్నారు.ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడటంలో రామున్ని మించిన దేవుడు లేడని అన్నారు.సీతారాముల పవిత్రబంధం భావితరాలకు ఆదర్శమని,శ్రీ రామచంద్రుడి పాలన ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు,బంధుమిత్రులు,వివిధ పార్టీల నాయకులు,భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బాటసారులకు మజ్జిగతో దాహార్తిని తీరుస్తున్న సిద్దురెడ్డి

శంషాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 06, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి నేషనల్ హైవే 44 వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని సామాజికవేత్త సిద్దు రెడ్డి ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా శంషాబాద్ ప్రాంతంలో సమాజ సేవలో పేరుగాంచిన సిద్ది రెడ్డి మరో మారు శంషాబాద్ ప్రజల దాహార్తిని మజ్జిగతో తీరుస్తున్నారు. ఎండాకాలంలో అటువైపుగా వెళ్లిన ప్రతి ఒక్కరూ ఈ మజ్జిగ కేంద్రాన్ని దర్శించి మజ్జిగను త్రాగి సిద్దు రెడ్డిని గుర్తు చేసుకుని వెళ్తున్నారు. రండి కడుపునిండా మజ్జిగ త్రాగండి విలువైనటువంటి మీ ఆశీర్వాదాలు ఇవ్వండి అంటూ కందకట్ల సిద్ది రెడ్డి సమాజ సేవలో దూసుకుపోతున్నారు. శంషాబాద్ స్థానిక ప్రజలు సిద్దిరెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు.



# వక్ఫ్ బిల్ టు నాగపూర్- వివాదాల పరివార్

ప్రధాన మంత్రి పదవి చేపట్టిన తర్వాత పదకొండేళ్లకు అంటే మార్చి30న నాగపూర్ లోని ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయాన్ని నరేంద్ర మోడీ సందర్శించటం జాతీయ స్థాయిలో కచ్చితమైన రాజకీయ సంకేతాలు ఇచ్చింది. ఔరంగజేబు సమాధికి సంబంధించి నాగపూర్లో అల్లర్లు జరగటం, పార్లమెంట్లో వక్ఫ్ బిల్లు ఆమోదం, కాశీ మధుర మసీదు మందిర వివాదాలలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొనవచ్చునని దాని కీలక ద్వితీయ నాయకుడైన దత్తాత్రేయ హెూసబ్లే కాషాయ జెండా ఊపడం ఒక వరుస లోవే. త్వరలో జరిగే బీహార్, యుపి, గుజరాత్, బెంగాల్, కేరళ ఎన్నికలకు ముందు బిజెపి సంఘ పరివార్ హిందుత్వ ఎజెండాను ఉధృతం చేయబోతున్న సూచనలే.పార్లమెంట్లో వక్ఫ్ బిల్లు మీద జరిగిన హెూరాహెూరీ పోరాటం ఒక విషయాన్ని స్పష్టం చేసింది. రాజ్యాంగం 25 నుంచి 28 అధికరణాల వరకు మత స్వేచ్ఛకు ఇస్తున్న ప్రాథమిక హక్కులపై దాడిగా ప్రతిపక్షాలు ఈ బిల్లును అభివర్ణించాయి. అయితే హెూం మంత్రి అమిత్ షా, బిల్లును ప్రతిపాదించిన న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజు మాత్రం ఇదేదో పేద ముస్లింలకు మేలు చేయడానికి తెచ్చినట్టు గొప్పలు పోయారు కానీ వారి భాష, ఇచ్చిన ఉదాహరణలు చూస్తే రాజకీయ కోణం స్పష్టమవుతుంది. ఈ పార్లమెంటు భవనం కూడా వక్ఫ్ కిందకే వస్తుందని వారు వాదిస్తారని రిజుజు ముస్లింలను ఉద్దేశించి అన్నారు. చర్చను కాంగ్రెస్ వైపు మళ్ళించి 2014 ఎన్నికలకు ముందు ఆ పార్టీ వేలాది ఆస్తులను కట్టబెట్టిందని ఆరోపించారు. దేశ ఆస్తులను ముస్లింలకు అప్పగించడం జరుగుతోందన్న దురభిప్రాయాన్ని కలిగించి మతాల స్పర్ధగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం ఉపయోగిస్తున్న అస్త్రమే ఈ చట్ట సవరణ. ముస్లింలు, క్రైస్తవులు, హిందువులు ఎవరైనా భారతీయులేనన్న రాజ్యాంగ స్ఫూహను దెబ్బ తీసేలా ముస్లిం సంస్థల ఆస్తులు వశపరచుకోవటం పెద్ద విజయం లాగా చూపించటం ఎన్నికల లబ్ధి కోసమే. వక్ఫ్ బోర్డులోని 22 మంది సభ్యులలో

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



**- ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పి.స్టాలిన్**

**-పోల్కంపల్లిలో ఎస్ఎఫ్ఐ నూతన గ్రామ కమిటి ఎన్నిక**

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 06 (తెలంగాణ పత్రిక):-విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పి.స్టాలిన్ అన్నారు.ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి స్టాలిన్ హాజరై మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్రం ప్రభుత్వాలువిద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయని అన్నారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లను విడుదల చేయాలి అని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యల పట్ల ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.నూతన గ్రామ అధ్యక్షులుగా వి.చరణ్,కార్యదర్శిగా పి.శ్రీహరి ఉపాధ్యక్షులుగా వికాస్,సంజయ్,కార్తీక్,శివ శంకర్,భగత్,ఈశ్వర్ సహాయ కార్యదర్శులుగా అర్జున్,వి కార్తీక్,ప్రకాష్ కారత్ కౌశిక్,నవీన్ వరప్రసాద్ లు ఎన్నికయ్యారు.ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఏ.నరసింహ,నాయకులు పి.యాదయ్య,రైతు సంఘం గ్రామ కార్యదర్శి కంబాలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు పాల్గొన్న యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 06:-బోథ్, బేల మండల కేంద్రంలోని శ్రీ రామాలయంలో సీతారాముల కల్యాణము ఆదివారం వైభవంగా జరిగిందన్నారు. వేడుకల్లో సామ రూపేష్ రెడ్డి హాజరై సీతారాముల కల్యాణాన్ని తిలకించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలు చేసిన సీతారాముల పవిత్ర బంధం అజారమరమైనదనీ ధర్మానికి కట్టుబడి ఉన్న శ్రీరాముడు తరతరాలకు ఆదర్శనీయుడని సీతారాముల కళ్యాణం ఒక మహత్తర ఘట్టమని కళ్యాణాన్ని తిలకించిన ప్రజలందరికీ సుఖశాంతులు కలుగుతాయని పేర్కొన్నారుఅదేవిధంగా సీతారాముల కల్యాణానికి ఆదరణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా శ్రీ సీతారాముల కృపాకటాక్షంతో పండాలని పాడి పశువులు సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు.ఆయన వెంట యువ నాయకుడు పురుషోత్తం,సందీప్ తో పాటు గ్రామస్తులు తది తరులు ఉన్నారు.







# డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేద్దాం....!!

**- మాల మహానాడు అఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 06:-బోథ్, ఇచ్చోడ, ఇంద్రవెల్లి మండల కేంద్రం లో 14 ఏప్రిల్ లుకు జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి.ఉత్సవాలను విజయవంతం చేయాలనీ మాల మహానాడు అఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్ పిలిపునిచ్చారు ఈ సందర్భంగా ఉట్నూర్ మండలం దంతనపల్లి లోని వారి స్వగృహం నందు ఇంద్రవెల్లి అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలిసి జయంతి పోస్టర్ ను ప్రదర్శించారు. మాల మహానాడు అఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రము లోనే అత్యంత వైబవోపేతంగా ఇంద్రవెల్లి లో జరిగే భారత రాజ్యాంగ నిర్మాత జయంతి కి జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలి రావాలనిలి కోరారు,అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అనేక ప్రజా సంక్షేమ పథకాలకు అమలు చేస్తుందని అన్నారు.దేశానికి అంబేద్కర్ మార్గదర్శకం అత్యవసరం అని,దేశంలో అంబేద్కర్ వాదం వేగంగా విస్తరిస్తుందని అన్నారు. ఈ నెల ఏప్రిల్ 14 నాడు జరిగే



జయంతి ని విజయవంతం చేయాలనీ ఈ సందర్భంగా కోరారు..ఈ కార్యక్రమం లో ఇంద్రవెల్లి అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు సొంకాంబ్లె మనోహర్ ,ప్రధాన కార్యదర్శి వాఘమరే కామరాజ్,ఉపాధ్యక్షులుశివ రాజ్ పవార్, రాజవర్ధన్ మాస్కె,దిలీప్ మోరే ఉట్నూర్ అంబేద్కర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాంబ్లె ప్రజ్ఞశీల్ మరియు అడ్వైసరి కమిటీ సభ్యులు దంతనపెల్లి గ్రామ కాంగ్రేస్ నాయకులు మహమ్మద్ ముబీన్, షరీఫ్, గంగాధర్ దంతనపెల్లి అంబేద్కర్ సంఘ నాయకులు డోల్కలా యేసు,మేకల రాజన్న, అజ్మీరా సురేష్ అయిత అనిల్ తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్పై కేంద్రం భాష...

2019లో బిజెపి రెండోసారి అధికారంలోకి రాగానే ఆర్టికల్ 370 అధికరణం రద్దుకు పాల్పడటం వెనుక ఏ వ్యూహం ఉందో మూడోసారి నెగ్గాక వక్ఫ్ మీద దాడి కేంద్రీకరించటం వెనకా అదే వుంది. ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీలు మాత్రమే కాక రెండు లౌకిక పక్షాలు కూడా దాన్ని బలపరచటం దురదృష్టకరం. తెలుగు రాష్ట్రాల్లో మొదటిసారిగా వైసిపి, అలాగే బిఆర్ఎస్ ఈ బిల్లుపై బిజెపి కి వ్యతిరేకంగా ఓటు చేయడం విశేషం. బిల్లు ఆమోదం పొందాక ఇది చారిత్రిక మూల మలుపు అని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన చేశారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కూడా అచ్చంగా అలాంటి ప్రకటన విడుదల చేయడం యాదృచ్ఛికం కాదు. తెలుగుదేశం పార్టీ తాము ఏవో సూచనలు చేశామంటూ కొన్ని సంకేతాలు ఇవ్వడానికి ప్రయత్నించినా వారు బేషరతుగా మద్దతు ఇవ్వడాన్ని దేశం గమనించింది. దక్షిణాది సీట్ల తగ్గింపు, ఈ బిల్లు రెండు విషయాల్లో వ్యవహరించిన దాన్నిబట్టి టిడిపి అధినేత చంద్రబాబు మోడీని ఏ మాత్రం వ్యతిరేకించరాదని నిర్ణయించుకున్నట్టు 'హిందూ' ప్రత్యేక వ్యాసమే ప్రచురించింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో వుంది గనక బిజెపి కన్నా దాన్ని ఎదుర్కోవటం కీలకమని భావిస్తున్న టిఆర్ఎస్ కూడా దీన్ని ఈ బిల్లు విషయంలో మాత్రం వ్యతిరేకించి ఓటేయడం మంచి విషయమే. ఇటీవల తిరుపతిలో జరిగిన పరిణామాలు, ఇప్పుడు పాస్టర్ ప్రవీణ్ మరణంపై సాగుతున్న వివాదం, విద్వేషపూరిత వ్యాఖ్యలు అన్నీ గమనిస్తే చాప కింద నీరులా తెలుగు రాష్ట్రాల్లోనూ మత రాజకీయాలు చొరబడుతున్న తీరు కళ్ళకు కడుతుంది. ఇక్కడ బిజెపి పెద్ద శక్తి కాకపోయినా వామపక్షాలు ఎక్కువ కేంద్రీకరిస్తున్నాయంటూ మాట్లాడే వాళ్లకు ఈ పరిణామాలే హెచ్చరికలవుతాయి. వక్ఫ్ బిల్లు గజెట్ అయ్యాక సుప్రీంకోర్టులో సవాలు చేస్తామంటున్న నేపథ్యం ఒకవైపుంటే అటు నుంచి మతపరమైన స్పందనలు ఎలా ఉంటాయో కూడా చూడాల్సిందే. మోడీ పర్యటన విషయానికి వస్తే ఆయన నాగపూర్లో మాధవ నేత్రాలయను ప్రారంభించటంతో పాటు ఆర్ఎస్ఎస్ మూల స్తంభాలైన హెగ్డేవార్, గోల్వాల్కర్ల స్మృతి చిహ్నాలను సందర్శించటం, వ్యూహాత్మకంగా నిర్ణయించుకున్న కార్యక్రమాలే. గతంలో అటల్ బిహారీ వాజ్పేయి మాత్రమే వాటిని సందర్శించిన ప్రధానమంత్రి. ఆర్ఎస్ఎస్ ప్రచారక్గా బయలుదేరిన నేత అయినప్పటికీ నరేంద్ర మోడీ కూడా ఈ పదకొండేళ్లలో అక్కడికి వెళ్లిన దాఖలాలు అసలు లేవు. ఆయన వ్యక్తిగత నాయకత్వ శైలి సంఘ పరివార్ పెద్దలకు నచ్చలేదని కొన్ని కథనాలు ప్రచారంలోకి వచ్చాయి కానీ అదంతా పరివార్ పాచిక మాత్రమే. ఆర్ఎస్ఎస్ సాంస్కృతిక సంస్థ మాత్రమేనని, బిజెపి ప్రభుత్వ నిర్ణయాలతో సంబంధం లేదనే భ్రమను కొనసాగించే ఎత్తుగడ అది. మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆయన మంత్రివర్గం మొత్తం శాఖల వారీగా ఆర్ఎస్ఎస్ ముందు సమీక్షకు హాజరైంది.గత ఏడాది అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవ సంప్రోక్షణ కార్యక్రమానికి మోడీ తోపాటు ప్రస్తుత ఆర్ఎస్ఎస్ నేత మోహన్ భగవత్ కూడా హాజరయ్యారని గుర్తుంచుకోవాలి. 2024 ఎన్నికలకు ముందు దేశానికి హిందూత్వ సంకేతం ఇవ్వడం కోసమే వారి వారి కాంబినేషన్ అక్కడ అవసరమైంది. అయితే ఎన్నికలకు ముందు ఒక ఇంటర్వ్యూలో బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా మాట్లాడుతూ గతంలో బిజెపికి తగినంత బలం లేదు కనుక ఆర్ఎస్ఎస్ సహకారం తీసుకునేవారమనీ, ఇప్పుడు సొంత శక్తితో ఎదిగాం కనుక ఆ అవసరం లేదని వ్యాఖ్యానించారు. తాను ఏదో దైవ కార్యం నిర్వహించడానికి పంపబడినట్టు అనిపిస్తుందని, సాధారణ జీవపదార్థంతో వున్నట్టు అనుకోనని మోడీ చెప్పారు.